పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 130 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మంగళవారం 11-8-2026 పేజీలు 12 వెల 5/-

# 73 లక్షల ఓట్లు హుష్‌కాకి!

**వీరిలో చనిపోయినవారు, రెండు చోట్ల ఓట్లున్న వారు**
**ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించనివారు కూడా..**
**3,38,26,448 మంది ఓటర్లలో 2,64,73,616 మంది వివరాలు డిజిటైజ్.. ఇది మొత్తం ఓటర్లలో 78.26 శాతం**
**94.31 శాతంతో భువనగిరి టాప్.. హైదరాబాద్ లాస్ట్**
**రాజధానిలో ఏకంగా 20 లక్షల ఓట్లు ఏఎ?సడీ జాబితాలో**
**17న ముసాయిదా.. లిస్టులో పేరు లేకపోతే మళ్లీ చాన్స్**
**అప్పటికీ ఫారాలు, ఆధారాలు ఇవ్వకపోతే ఓటు ఔట్**



**హైదరాబాద్, ఆగస్టు 10: మీడియా టుడే**
రాష్ట్రంలో దాదాపు 73 లక్షల ఓట్లు గల్లంతు కానున్నాయా!? వీరిలో చనిపోయినవారు, రెండుచోట్ల ఓట్లు ఉన్నవారితోపాటు ఓటు హక్కు కోసం ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని వారూ ఉన్నారా!? ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించకపోతే వారి ఓట్లు జాబితా నుంచి పోనున్నాయా!? ఈ ప్రశ్నలకు 'ఔను' అనే సమాధానమే వస్తోంది! ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ (ఎస్ఐఆర్) ముగిసింది. ఎన్నికల ప్రధాన అధికారి సోమవారం వెల్లడించిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేశారు. వాటి డిజిటైజేషన్ ప్రక్రియ 78.26 (2,64,73,616 మంది) శాతమే పూర్తయింది. మిగిలిన 73,52,832 మంది ఓటర్లకు సంబంధించిన వివరాలను నమోదు చేయలేదు. వీరిని ఏఎ?సడీ (ఆబ్సెంట్, షిఫ్ట్, డెత్) జాబితాలో చేర్చారు. అంటే, చనిపోయిన వారు, రెండుచోట్ల ఓట్లు ఉన్నవారు, ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకోనివారు ఉన్నారు. ఒక్క హైదరాబాద్ జిల్లా పరిధిలోనే దాదాపు 20 లక్షల మంది ఈ జాబితాలో ఉండడం గమనార్హం. జిల్లా పరిధిలో 27.89 లక్షల (58.89 శాతం) ఓటర్ల వివరాలు డిజిటలైజ్ చేశారు.

19.46 లక్షల (41.11 శాతం) ఏఎ?సడీ జాబితాలో చేర్చారు. అలాగే, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియలో యాదాద్రి భువనగిరి అగ్రస్థానంలో ఉంటే, హైదరాబాద్ చివర్లో ఉంది. భువనగిరిలో 4,59,943 మంది ఓటర్లకు గాను 4,33,773 ఫారాల (94.31 శాతం) డిజిటలైజేషన్ పూర్తయింది. ఆ తర్వాతి స్థానాల్లో జనగాం 91.68 శాతం, మెదక్ 90.53 శాతం, సూర్యాపేట 90.45 శాతం, మహబూబాబాద్ 90.11 శాతం ఉన్నాయి. అతి తక్కువ సంఖ్యలో డిజిటలైజేషన్ పూర్తయిన జిల్లాగా హైదరాబాద్‌లో చివరిస్థానంలో నిలిచింది. ఇక్కడ 47,36,669 మంది ఓటర్లు ఉండగా, 27,89,214 ఫారాల (58.89 శాతం) డిజిటలైజేషన్ మాత్రమే పూర్తయింది. అంతకంటే కొంచెం మెరుగ్గా... మేడ్చల్ మల్కాజిగిరిలో 63.97 శాతం, రంగారెడ్డి జిల్లాలో 65.16 శాతం డిజిటలైజేషన్ చేపట్టారు.

**మరొక్క చాన్స్..!**
ఈనెల 17వ తేదీన ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటిస్తారు. ఆ తర్వాత ఏఎ?సడీ జాబితాలో ఉన్నవారికి నోటీసులు ఇస్తారు. కేంద్ర ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకదానిని వీరు సమర్పించాల్సి ఉంటుంది. దానిని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) పరిశీలించి ఆమోదిస్తారు. ఆ తర్వాతే తుది ఓటర్ జాబితాలో పేరుంటుంది. అయితే, ఫారాలను ఇవ్వకుంటే.. తమ ఓటు కోల్పోయినట్లేనా? అనే ఆందోళన పలువురిలో వ్యక్తమవుతోంది. అయితే, ఎన్యూమరేషన్ ఫారం సమర్పించకుంటే.. ఓటు హక్కును శాశ్వతంగా కోల్పోయినట్లు కాదు. ముసాయిదా జాబితాలో పేరు లేకపోయినా భయపడాల్సిన పనిలేదు. ఈనెల 17న ముసాయిదా ఓటరు జాబితాను ప్రకటించిన తర్వాత, అభ్యంతరాలను స్వీకరించి ఫారం-6, అవసరమైన డిక్లరేషన్ ద్వారా వారి పేరును చేర్చుకునే అవకాశం కల్పించారు. ముఖ్యంగా, ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలోని ఓటర్ల సమాచారాన్ని ఎన్నికల అధికారులు క్రమబద్ధీకరిస్తారు. ఈ సందర్భంగా, ఎన్యూమరేషన్ ఫారం సమర్పించని ఓటర్ల వివరాలను ప్రత్యేకంగా పరిశీలిస్తారు. ఉదాహరణకు, ప్రస్తుత ఓటరు జాబితాలో పేరు ఉంది. కానీ, సర్ ప్రక్రియలో ఎటువంటి సమాచారం అందలేదు. అప్పుడు.. ఆ ఓటరు నిజంగా అదే చిరునామాలో నివసిస్తున్నారా? ఓటరు జీవించి ఉన్నారా? మరోచోటికి శాశ్వతంగా వెళ్లిపోయారా? అనే అంశాలను పరిశీలిస్తారు. ఫారం ఇవ్వలేదనే కారణంతో అర్హుడైన ఓటరును ఎలాంటి విచారణ లేకుండా, అభ్యంతరాలను స్వీకరించకుండా తొలగించడం అనేది ఉండదని ఎన్నికల అధికారులు చెబుతున్నారు.

**ఇప్పుడేం చేయాలి!?**
ముసాయిదా జాబితా విడుదలైన తర్వాత ప్రతి ఓటరు తన పేరు ఉందా? లేదా? అనేది తప్పనిసరిగా పరిశీలించుకోవాలి. ఇందుకు ఈ-పోర్టల్, ఎన్నికల కమిషన్ మొబైల్ యాప్‌లో చూసుకోవచ్చు. పేరు లేకపోయినా.. వివరాల్లో తప్పులు ఉన్నా.. ఎన్నికల అధికారులకు అభ్యంతరాలు దాఖలు చేసుకోవచ్చు. కొత్త ఓటర్లు కూడా నిబంధనల ప్రకారం ఫారం-6 ద్వారా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చు. జాబితాలో పేరు లేకపోతే నిర్ణీత గడువులో అభ్యంతరాలను సంబంధిత ఈఆర్వో, ఏఈఆర్వోకు అందజేయాలి. అలాగే, దరఖాస్తు, అవసరమైన ఆధారాలు సమర్పించాలి. ఆ తర్వాత, ఇలా వచ్చిన దరఖాస్తులన్నిటినీ పరిశీలించి, ఓటరు జాబితాను సవరిస్తారు. ఎన్నికల సంఘం నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం.. ఈనెల 17వ తేదీ నుంచే క్లెయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణను ప్రారంభిస్తారు. సెప్టెంబరు 30 వరకు దీనిని చేపడతారు. వాటి పరిష్కారాన్ని అక్టోబరు 15వ తేదీలోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఆ తర్వాత అక్టోబరు 19 వరకు తుది ఓటరు జాబితాను వెల్లడించనున్నారు.

## మనుషులకు 'ఆధార్' లాగే..
# భూములకూ 'భూధార్'

### మంత్రి పొంగులేటి

**హనుమకొండ, ఆగస్టు 10: మీడియా టుడే**



జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు. ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# తమిళ్ తాయ్ వాళ్తుతోనే ప్రారంభం..

### తమిళనాడు అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం..

**తమిళనాడుమీడియా టుడే**



తమిళనాడులో భాషా, సాంస్కృతిక గుర్తింపునకు సంబంధించిన కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు'ను తప్పనిసరిగా ఆలపించేలా ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని తమిళనాడు శాసనసభ సోమవారం ఏకగ్రీవంగా ఆమోదించిందితీర్మానం ప్రకారం తమిళనాడులోని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ సంస్థలు, విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయాలు, ఇతర అధికారిక కార్యక్రమాల ప్రారంభంలో 'తమిళ్ తాయ్ వాళ్తు'ను ఆలపించాల్సి ఉంటుంది. ముఖ్యమంత్రి విజయ్ ప్రవేశపెట్టిన తీర్మానానికి అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీల నుంచి కూడా మద్దతు లభించింది. డీఎంకే, అన్నాడీఎంకే, కాంగ్రెస్, పీఎంకే, వీసీకే, సీపీఐ, బీజేపీ, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తదితర పార్టీల సభ్యులు తీర్మానానికి మద్దతు తెలిపారు. అనంతరం తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదం పొందింది 'తమిళ్ తాయ్ వాళ్తు' విషయంలో తమిళనాడులో రాజకీయ వివాదం కొనసాగుతోంది (ఖఎఅశ్రీ చీఓఎబ జూశీశ్రీఱఅఎం). ముఖ్యమంత్రి విజయ్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముందుగా వందే మాతరం, జాతీయ గీతం తర్వాత 'తమిళ్ తాయ్ వాళ్తు'ను ఆలపించడంపై విమర్శలు వచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో గతంలోలాగానే ముందుగా 'తమిళ్ తాయ్ వాళ్తు' గీతాన్ని ఆలపించాలనే డిమాండ్ మరింత బలపడింది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో తాజాగా ఆమోదించిన తీర్మానం ప్రాధాన్యం సంతరించుకుంది.

# యూపీఐ లావాదేవీలపై చార్జీలు ఉండవు

### చిన్నవ్యాపారులపై భారం పడదు: నిర్మల

**న్యూఢిల్లీ, ఆగస్టు 10: మీడియా టుడే**




రూపే, గూగుల్‌పే, ఫోన్‌పే వంటి యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ల ద్వారా జరిపే లావాదేవీలకు ఛార్జీలు వసూలు చేస్తారన్న అనుమానాలపై ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం రాజ్యసభలో స్పష్టత ఇచ్చారు. వీటిని ఉపయోగించే వినియోగదారుల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరని పేర్కొన్నారు. కొన్ని రకాల లావాదేవీలకు మాత్రర భవిష్యత్తులో మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) వసూలు చేసే అవకాశం ఉందని తెలిపారు. దీనిని ఇంకా ఖరారు చేయలేదని, తరువాత నోటిఫికేషన్ ఇస్తామని చెప్పారు. పన్నులు, ఇతర చట్టాల సవరణ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇస్తూ ఈ విషయాన్ని తెలిపారు. ఛార్జీలు వసూలు చేసేందుకు వీలు కలిగేంచేలా చట్టాన్ని సవరించామే తప్ప, వినియోగదారుల నుంచి ఇప్పటికిప్పుడు వసూలు చేయడానికి కాదని చెప్పారు. ఏ వస్తువుపై ఎండీఆర్ వసూలు చేయాలి, ఎంత ధరకు పరిమితం చేయాలన్న దాన్ని తరువాత నిర్ణయిస్తామని తెలిపారు. యూపీఐ విధానాన్ని 2016లో ప్రారంభించగా, అప్పటి నుంచి ఉచితంగా సేవలు అందిస్తున్నట్టు చెప్పారు. అది కొనసాగుతుందని తెలిపారు. చిరు వ్యాపారులపై భారం పడబోదన్నారు. ఈ సందర్భంగా సీపీఎం సభ్యుడు జాన్ బ్రిట్టాస్ మాట్లాడుతూ అమెరికా ఒత్తిడి మేరకే యూపీఐ చెల్లింపులపై రుసుములు వసూలు చేయాలని నిర్ణయించారని ఆరోపించారు. దీనిపై మంత్రి చెప్పే సమాధానం వినకుండానే ఆయన వాకౌట్ చేశారు. ఆమె స్పందిస్తూ 'కమ్యూనిస్టులే అంత... వాస్తవాలు చెప్పరు. ఆపై వక్రీకరణలు' అని వ్యాఖ్యానించారు. సమాధానం వినే ధైర్యం లేని పిరికిపందలని విమర్శించారు. సవరణ బిల్లును రాజ్యసభ మూజువాణీ ఓటుతో ఆమోదించింది. పరిశీలన నిమిత్తం లోక్‌సభకు పంపించింది.

## కోర్టు చెప్పినా రంగనాథ్ తీరు
# మారడం లేదు: రాంచందర్ రావు

**హైదరాబాద్, ఆగస్టు 10:మీడియా టుడే**



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు మరోసార్ హాట్ కామెంట్స్ చేశారు. ఈరోజు(సోమవారం) మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. హైకోర్టు చెప్పినా రంగనాథ్ తీరు మారడం లేదని వ్యాఖ్యానించారు. కోర్టును తప్పుదోవ పట్టిస్తూ కాలయాపన చేయడం సరికాదన్నారు. నాదర్‌గుల్‌లో చాలా ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా ఎందుకు పరిరక్షించడం లేదని ప్రశ్నించారు. అక్కడ ఎన్నో ఎకరాల భూమిలో అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని తెలిపారు. రంగనాథ్‌కు మజ్లీస్ మీదున్న ప్రేమ.. ప్రజల మీద లేదని విమర్శించారు. వేల ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడామని చెబుతున్న హైడ్రా.. మరి ఆ భూములను ఎక్కడ దాచిపెట్టారని.. ఎందుకు ప్రజల ముందు ఉంచడం లేదని నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరుణయాగం చేస్తే.. తాము రాష్ట్రంలో కాంగ్రెస్ కొట్టుకుపోవాలని వాయు యాగం చేస్తామన్నారు. వానాకాలం అంతా అయిపోయాక రేవంత్ రెడ్డిది ఇదో కొత్త నాటకమంటూ విమర్శించారు. రాష్ట్రంలో ఎల్‌నినో ఉన్న విషయం సీఎంకు తెలియదా అని రాంచందర్ రావు ప్రశ్నించారు.

# ఝార్ఖండ్ చట్టసభ దిక్కులు పిక్కటిల్లేలా..

**పేపర్ లీకులకు నిరసనగా విధానసభను ముట్టడించిన యువత**
**భవనం సమీపంలోకి చొచ్చుకెళ్లిన నిరుద్యోగులు.. ఉద్రిక్తం**
**నిరసనకారులపై లాఠీలు, టియర్ గ్యాస్.. తీవ్ర గాయాలు**
**జేఎ?సఎ?సీ-సీజీఎల్ పరీక్ష రద్దుకు నిరుద్యోగుల డిమాండ్**
**మహతో మద్దతు.. సీబీఐ దర్యాప్తునకు మరాండీ డిమాండ్**
**జ్యుడిషియల్ విచారణకు సిద్ధమన్న ఝార్ఖండ్ సర్కారు**



**రాంచి, ఆగస్ట్ 10: మీడియా టుడే**
ఝార్ఖండ్ ప్రభుత్వ ఉద్యోగ నియామకాల పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా నిరుద్యోగ అభ్యర్థులు సోమవారం రాంచిలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు 1,500 మందికి పైగా పోలీసులు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను మోహరించి, ఎక్కడికక్కడే బారికేడ్లను ఏర్పాటు చేశారు. అయినా సరే వేలాది మంది నిరసనకారులు బారికేడ్లను తోసుకుంటూ విధానసభ సమీపానికి చొచ్చుకుపోయారు. దీంతో నిరసనకారులపై పోలీసులు నీరుచిమ్మి (వాటర్ క్యానన్లు), భాష్పవాయు గోళాలు ప్రయోగించారు. జగన్నాథ్‌పూర్ ఆలయం సమీపంలోని చివరి వరుస బ్యారికేడ్ల వద్దకు (అసెంబ్లీ భవనానికి 200 మీటర్ల దూరం) చేరుకోగానే నిరసనకారులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. ఈ సందర్భంగా పదుల సంఖ్యలో నిరసనకారులకు గాయాలయ్యాయి. శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న తమపై పోలీసులు ఇష్టారీతిన లాఠీ చార్జ్ చేసినట్టు, చాలా మంది గాయపడినట్టు నిరసన కారులు ఆరోపించారు. పోలీసులు నీరు చిమ్ముతుంటే నృత్యం చేస్తూ నిరసన తెలియజేయడం కనిపించింది. 'జేఎ?సఎ?సీ-సీజీఎల్ పరీక్షలను రద్దు చేయాలి. లేదా సీబీఐతో దర్యాప్తు జరిపించాలి'అన్న ప్లకార్డులను ప్రదర్శించారు. మరోవైపు ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలను వ్యతిరేకిస్తూ అభ్యర్థులు చేపట్టిన నిరసన 17వ రోజుకు చేరుకుంది. తొమ్మిది రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న ఝార్ఖండ్ లోక్‌తాంత్రిక్ క్రాంతికారి మోర్చా (జేఎల్‌కేఎమ్) నేత దేవేంద్ర నాథ్ మహతో, ఏకంగా అంబులెన్స్‌లో వచ్చి మరీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి మద్దతు పలికారు. విద్యార్థులపై పోలీసుల చర్యలను తప్పుబట్టారు. నిష్పాక్షిక విచారణతో నిజాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘ విద్రోహ శక్తులు చొరబడకుండా చూసేందుకు 500 మంది కార్యకర్తలను మోహరించినట్టు ఈ నిరసనకు నేతృత్వం వహిస్తున్న 'జేపీఎ?సీ-జేఎ?సఎ?సీ సంస్కరణల మంచ్' తెలిపింది. విద్యార్థుల ఆందోళనలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, జేపీఎ?సీ-ఎ?సఎ?సఎ?సీ పరీక్షలో అక్రమాలపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని ప్రతిపక్ష నేత బాబూలాల్ మరాండీ డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రి దీపికా పాండే సింగ్ స్పందిస్తూ.. విద్యార్థుల అన్ని డిమాండ్లకు ప్రభుత్వం తన పరిధిలో అంగీకారం తెలిపిందన్నారు. న్యాయవ్యవస్థ పరిధిలో ఉన్నందున జేఎ?సఎ?సీ-సీజీఎల్ పరీక్షలను ఏకపక్షంగా రద్దు చేయలేమని.. కావాలంట్ల రిటైర్డ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ నిర్వహించేందుకు సిద్ధమని ప్రకటించారు.

**సర్వీస్ కమిషన్ మాజీ చైర్మన్ అరెస్ట్**
జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎ?సీ) మాజీ ఛైర్మన్ ఎల్. ఖియంగ్తేను సీఐడీ పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు. జేపీఎ?సీ 14వ సివిల్ సర్వీసెస్ పరీక్షలో అవకతవకలపై సీఐడీ విభాగం దర్యాప్తు చేస్తోంది. నిషేధిత సంస్థ టీఎ?సఆర్ డేటా ప్రాసెసింగ్ ప్రైవేటు లిమిటెడ్ (టీడీపీఎల్)కు పరీక్ష నిర్వహణ కాంట్రాక్టును అప్పగించారని, ఇందుకు రూ.2కోట్ల లంచంతోపాటు 20 శాతం కమీషన్ కూడా తీసుకున్నట్టు ఆయనపై ఆరోపణలు వచ్చాయి. జార్ఖండ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన ఖియంగ్తే, జేపీఎ?సీ ఛైర్మన్ పదవికి జూలై 22నే రాజీనామా చేశారు. పారదర్శకమైన దర్యాప్తునకు వీలుగానే తాను రాజీనామా చేసినట్టు వివరణ కూడా ఇచ్చారు.

# ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుంది : మంత్రి వాకిటి శ్రీహరి



**హైదరాబాద్, ఆగస్టు 10మీడియా టుడే**
వైద్య విద్యార్థిని ప్రియాంక మరణానికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ) డిమాండ్ చేశారు. గాంధీ ఆస్పత్రి మార్చురీలో ఉన్న ప్రియాంక భౌతికకాయం దగ్గర మంత్రి వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్ నివాళులు అర్పించారు. ప్రియాంక తండ్రిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రియాంక ఘటన అత్యంత దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి తమకు, అధికారులకు ప్రియాంక కుటుంబాన్ని పరామర్శించాలని ఆదేశాలు ఇచ్చారని మంత్రి అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమని చెప్పుకొచ్చారు. ప్రియాంక కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చట్టాల్లో ఉన్న లొసుగులను ఆసరా చేసుకొని నిందితులు తప్పించుకోకుండా కఠినతరం చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి ఏపీ ప్రభుత్వాన్ని కోరారు.

# సిజెపి నిరసనా లేక రాజకీయ బ్లాక్‌మెయిలా

## నిరసన హక్కు రాజ్యాంగ సంస్థలపై ఒత్తిడి తెచ్చే హక్కుగా మారకూడదు - వి.రవికృష్ణ,న్యాయవాది




**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 10:** "కాక్‌రొచ్ జంతా పార్టీ (జజీూ)" పేరుతో కొనసాగుతున్న ఉద్యమ కార్యకలాపాలు ప్రజాస్వామ్యబద్ధమైన నిరసనకు, రాజ్యాంగ మరియు ప్రభుత్వ సంస్థలపై నిరంతర రాజకీయ ఒత్తిడికి మధ్య ఉన్న సరిహద్దుపై తీవ్ర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయని అడ్వకేట్ వి.రవికృష్ణ పేర్కొన్నారు. ఈ ఉద్యమం గౌరవనీయ భారత ప్రధాన న్యాయమూర్తి చేసిన ఒక న్యాయపరమైన వ్యాఖ్యను విస్తృత రాజకీయ అంశంగా మలచడం ద్వారా ప్రారంభమైనట్లు కనిపిస్తోంది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వంపై జవాబుదారీతనం కోరడం నుంచి, జూలై 20న జరిగిన పోలీసు చర్యకు కేంద్ర హోంమంత్రి ఆదేశాలు ఇచ్చారని ఆరోపిస్తూ, ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేసే స్థాయికి వెళ్లిందని ఆయన అన్నారు. పోలీసులు అధికంగా లేదా చట్టవిరుద్ధంగా బలప్రయోగం చేసి ఉంటే, దానిపై తప్పనిసరిగా సమగ్ర దర్యాప్తు జరగాలి. బాధ్యతను చట్టపరమైన ప్రక్రియ ద్వారా నిర్ధారించాలి. చట్టపరంగా ఎవరు బాధ్యులుగా తేలితే వారిపై తగిన చర్యలు తీసుకోవాలి. అయితే ప్రాథమిక ప్రశ్న మాత్రం మిగిలే ఉంది:(1): కేంద్ర హోంమంత్రి స్వయంగా లాఠీచార్జ్‌కు ఆదేశాలు ఇచ్చారనే దానికి ఆధారం ఎక్కడ ఉంది?(2): సోషల్ మీడియాలో ఒక ఆరోపణను ఎంత గట్టిగా, ఎంతసార్లు ప్రచారం చేసినా అది నిరూపితమైన నేరంగా మారదు.(3): ఇదే సూత్రం గౌరవనీయ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యల విషయంలో కూడా వర్తించాలి. జజీ× స్వయంగా స్పష్టం చేసిన ప్రకారం, ఆయన "కాక్‌రొచ్", "పారసైట్" వంటి పదాలను నకిలీ లేదా బోగస్ డిగ్రీల ద్వారా వృత్తుల్లోకి ప్రవేశించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తుల సందర్భంలో ఉపయోగించారు. అవి భారతదేశంలోని విద్యార్థులు లేదా నిరుద్యోగ యువతను అవమానించడానికి ఉద్దేశించినవి కావని ఆయన స్పష్టం చేశారు. అయినప్పటికీ, ఆ వ్యాఖ్యలను మొత్తం విద్యార్థి మరియు నిరుద్యోగ యువతను అవమానించిన వ్యాఖ్యలుగా నిరంతరం ప్రచారం చేయడం కొనసాగుతోంది. ఇక్కడ ఒక సహజమైన ప్రశ్న తలెత్తుతుంది: నకిలీ డిగ్రీలతో వృత్తుల్లోకి ప్రవేశించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై చేసిన న్యాయపరమైన వ్యాఖ్యను మొత్తం భారత యువతకు అవమానంగా ఎందుకు చిత్రీకరించాలి? లిసందర్భం ఎంతో ముఖ్యం. ఒక న్యాయపరమైన వ్యాఖ్య ? యువతపై అవమానంగా మారుతుంది. ఆ అవమానం ? ఒక ఉద్యమంగా మారుతుంది. ఆ ఉద్యమం ? రాజీనామా డిమాండ్‌గా మారుతుంది. ఒక రాజీనామా డిమాండ్ ? మరో రాజీనామా డిమాండ్‌కు దారితీస్తుంది. లిఇది ఎక్కడికి దారి తీస్తుంది? రోజు విద్యాశాఖ మంత్రి. రేపు హోంమంత్రి. ఆ తరువాత మరొక రాజ్యాంగ లేదా ప్రభుత్వ అధికారి? ఇది ప్రజాస్వామ్య జవాబుదారీతనమా? లేక వీధి నిరసనల ద్వారా ఎవరు ప్రభుత్వ పదవిలో ఉండాలి, ఎవరు రాజీనామా చేయాలి అనే నిర్ణయాన్ని ప్రభావితం చేసే సమాంతర అధికార వ్యవస్థను సృష్టించే ప్రమాదమా?. భారతదేశంలో జవాబుదారీతనానికి ఇప్పటికే రాజ్యాంగ బద్ధమైన, ప్రజాస్వామ్యపరమైన వ్యవస్థలు ఉన్నాయి:(1). పార్లమెంట్(2). న్యాయవ్యవస్థ(3). రాజ్యాంగ సంస్థలు(4). ఎన్నికలు(5). దర్యాప్తు సంస్థలు(6). న్యాయపరమైన మరియు చట్టబద్ధమైన పరిహార మార్గాలు. ఏ స్వయంఘోషిత ఉద్యమమూ ఈ సంస్థల కంటే పై స్థాయిలో ఉండదు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అత్యంత ముఖ్యమైనది. ప్రభుత్వం ప్రశ్నించడానికి, అవినీతిని బహిర్గతం చేయడానికి, జవాబుదారీతనం కోరడానికి, చట్టవిరుద్ధ చర్యలను సవాలు చేయడానికి ప్రతి పౌరుడికీ హక్కు ఉంది. కానీ నిరసన హక్కు అంటే నిరూపించని ఆరోపణలను వాస్తవాలుగా ప్రచారం చేసి, వాటి ఆధారంగా ప్రభుత్వ లేదా రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారి రాజీనామాలను డిమాండ్ చేసే హక్కు కాదు. ఆధారాలు ఉంటే సంబంధిత అధికారుల ముందు ఉంచండి. చట్టవిరుద్ధ చర్య జరిగితే దర్యాప్తు కోరండి. ప్రభుత్వ అధికారి చట్టాన్ని ఉల్లంఘించి ఉంటే న్యాయస్థానాలను ఆశ్రయించండి. ఇదే రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్య మార్గం. ఆధారాలు లేకుండా కథనాలను సృష్టించడం, రాజ్యాంగ అధికారులకు నిరూపిం చని ఆదేశాలను ఆపాదించడం, ఆ ఆరోపణల ఆధారంగా రాజీనామాలను డిమాండ్ చేయడం రాజ్యాంగాన్ని బలోపేతం చేయడం కాదు; రాజ్యాంగం సృష్టించిన సంస్థలను బలహీనపరిచే ప్రమాదం ఉంది. భారత యువతకు అంతకంటే మెరుగైనది అవసరం. నిరుద్యోగం, పరీక్షలలో అవకతవకలు, పేపర్ లీకులు, విద్యా మౌలిక సదుపాయాల లోపాలు వంటి వారి నిజమైన సమస్యలకు గంభీరమైన దృష్టి, సమర్థవంతమైన సంస్కరణలు, సంస్థాగత పరిష్కారాలు అవసరం. ఆ సమస్యలను రాజ్యాంగ సంస్థలతో నిరంతర ఘర్షణకు రాజకీయ ఆయుధాలుగా మార్చడం మాత్రం యువతకు న్యాయం చేయదు. లిప్రజాస్వామ్యం అంటే: లి"మేము డిమాండ్ చేశాం కాబట్టి ప్రభుత్వం తప్పనిసరిగా మేము కోరినట్లు చేయాలి" అని కాదు. లిప్రజాస్వామ్యం అంటే: "మాకు జవాబుదారీతనం కోరే హక్కు ఉంది; అయితే బాధ్యతను నిర్ణయించి, చట్ట ప్రకారం చర్యలు తీసుకునే అధికారం రాజ్యాంగ వ్యవస్థకు ఉంది." నిరసన: అవును. జవాబుదారీతనం: తప్పనిసరిగా. ఆధారాలపై చర్య: ఖచ్చితంగా. ఆధారాలు లేకుండా రాజకీయ బ్లాక్‌మెయిల్ మరియు సంస్థలపై ఒత్తిడి ఎట్టి పరిస్థితుల్లోనూ కాదు. వ్యక్తుల కంటే, ప్రభుత్వాల కంటే, రాజకీయ ఉద్యమాల కంటే, గుంపుల కంటే రాజ్యాంగ సంస్థలు బలంగా ఉండాలి. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన బాధ్యత మనందరిదీ.

# వలిగొండ పట్టణ కేంద్రంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 10**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి మాజీ శాసనసభ్యులు సుజల దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిరంతరం భువనగిరి నియోజకవర్గం ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం అభివృద్ధి కోసం పనిచేసిన పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు వలిగొండ మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ శ్రీరాముల నాగరాజు సింగిల్ విండో మాజీ చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ కుమార్ రెడ్డి కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి వలిగొండ మాజీ ఎంపిటిసి పల్సశీ రమేష్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అఫ్రోజ్ కొమురెల్లి సంజీవరెడ్డి మోటే నరసింహ, సర్పంచ్ బొడిగె లింగస్వామి మాజీ సర్పంచ్ గంగారం రమేష్ ఆకుల వెంకన్న బొడ్డుపల్లి కృష్ణ ఐటిపాముల సత్యనారాయణ, నాయకులు కొండూరు వెంకటేశం బొల్లు కృష్ణ సోమనబోయిన సతీష్ సోమనబోయిన రమేష్ పల్సం రాజు వీరమల్ల బాలేశ్వర్ బలుగూరి నరేష్ రెడ్డి పోలేపాక సత్యనారాయణ, పబ్బు స్వామి మండల సోషల్ మీడియా అధ్యక్షుడు కూచిమల్ల సుధాకర్, కాసుల పెద్దలు కాశమల్ల శేఖర్ నానమాల ఉప్పలయ్య చెవ్వ వెంకటేశం బూడిద పాపయ్య, కూచిమల్ల నాగేష్, నాగేందర్, పాపయ్య కుమార్ రమేష్ బత్తుల ఆంజనేయులు గుండు శేఖర్ బూడిద రాజు మండల నాయకులు సర్పంచులు మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ 6వ తరగతి దరఖాస్తుల సవరణకు అవకాశం

## వరంగల్ మామునూర్ జేఎన్‌వీ ప్రిన్సిపాల్ వరంగల్

**ములుగు జిల్లా ఆగస్టు10(మీడియా టుడే)**
జవహర్ నవోదయ విద్యాలయాల్లో (జీచీూ) 2027-28 విద్యా సంవత్సరానికి గానూ 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఒక ముఖ్యమైన గమనిక. ఆన్‌లైన్ దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను సరిదిద్దుకోవడానికి నవోదయ విద్యాలయ సమితి (చీూ) 'కరెక్షన్ విండో' (కరెక్షన్ విండో ) ద్వారా అవకాశం కల్పించినట్లు వరంగల్ జిల్లా మామునూర్ పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ ఎస్. ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సవరణకు కేవలం రెండు రోజులు మాత్రమే అవకాశందరఖాస్తుల్లో మార్పులు చేసుకోవడానికి ఆగస్టు 11, 2026 నుండి ఆగస్టు 12, 2026 వరకు మాత్రమే గడువు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ 5 అంశాల్లో మాత్రమే మార్పులు చేసుకోవచ్చు: దరఖాస్తుదారులు క్రింది ఐదు విషయాలలో మాత్రమే దిద్దుబాట్లు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది: పరీక్ష రాసే మాధ్యమం (మీడియం ఆఫ్ ఎగ్జామ్స్ ): తెలుగు, ఇంగ్లీష్ లేదా ఇతర భాషల ఎంపిక. కులం/కేటగిరీ (కేటగిరీ ): జనరల్, ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ వివరాలు. లింగం (జెండర్ ): బాలురు / బాలికలు .ప్రాంతం (ఏరియా ): గ్రామీణ (రూరల్ ) లేదా పట్టణ (అర్బన్ ) ప్రాంత వివరాలు. దివ్యాంగత్వం వికలాంగత్వానికి సంబంధించిన వివరాలు. నిర్ణీత తేదీల్లో (ఆగస్టు 11, 12) అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి తమ దరఖాస్తులను సరిచేసుకోవాలని, ఈ గడువు ముగిసిన తర్వాత ఎలాంటి మార్పులకు అవకాశం ఉండదని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు.

విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని గమనించి తప్పులను సరిచేసుకోవాల్సిందిగా కోరారు.

# న్యాయ శిఖరం పుంజాల శివశంకర్ జయంతి వేడుకలు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
పుంజాల శివశంకర్ 97వ జయంతి వేడుకలు మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు ముందుగా పుంజాల శివశంకర్ చిత్రపటానికి పూలమాల పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం బిసి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సభలో మున్నూరు కాపు పెద్దలు మరియు బిసి సంఘాల నాయకులు మాట్లాడుతూ శివశంకర్ వెనుకబడిన జాతుల హక్కుల కోసం రిజర్వేషన్ల కోసం జీవితాంతం పోరాడారని ఆయన చూపిన తెగువ ,నిబద్ధత ఈరోజు మనందరికీ స్ఫూర్తిదాయకమని, న్యాయశిఖరం పుంజాల శివశంకర్ బిఏ హిందూ కాలేజ్ అమృత్సర్లో పిజి ఉస్మానియా యూనివర్సిటీలో లా పూర్తి చేశారని మొట్టమొదటిసారిగా మున్సిపాలిటీలో క్లర్క్ గా పని చేస్తూ 1972లో ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారని అప్పట్లో దేశంలోని అతి చిన్న వయసు న్యాయమూర్తిగా రికార్డు సాధించారని 1973లో న్యాయమూర్తి పదవికి రాజీనామా చేసి తొలి భారతీయ న్యాయమూర్తిగా చరిత్ర సృష్టించారని 1979లో సికింద్రాబాద్ నుండి లోక్ సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలిచి పార్లమెంట్ లో అడుగు పెట్టారని 1980 న లో మళ్ళీ సికింద్రాబాద్ నుండి గెలిచి కేంద్ర మంత్రి పదవులు విదేశాంగ మంత్రి , న్యాయశాఖ మంత్రి , పెట్రోలియం శాఖ మంత్రి మంత్రులుగా కొనసాగారని మరియు సిక్కిం గవర్నర్ కేరళ గవర్నర్ పదవులను రెండు పర్యాయాలు చేశారని వారిని వారి జయంతి సందర్భంగా గుర్తు చేసుకోవడం చాలా అవసరమని చెప్పారు. మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ ముఖ్య నాయకులు కనకం జనార్దన్ రావు, పసుపులేటి దేవేందర్, మదూరీ పూర్ణ చందర్ రావు, పసుపులేటి నాసరయ్య, పారా నాగేశ్వరావు, పొన్నం వెంకటేశ్వరావు, తోట రామారావు, జాబిశెట్టి పాపారావు, మేకల సుగుణ రావు, జక్కుల లక్ష్మయ్య, పెండ్లూరి విజయ కుమార్,సోమరాజు, మెరుగు వెంకట




రమణ, నాగరాజు, సోమయ్య, చామకూరి వెంకట నారాయణ, కోనేటి నారాయణ, గంగిశెట్టి శ్రీనివాస్, బొమ్మిశెట్టి రమేష్, బొమ్మిశెట్టి హనుమంతరావు, బైరిశెట్టి శ్రీనివాస్, బొమ్మిశెట్టి శ్రీనివాస రావు, నాంపల్లి శంకరయ్య మరియు జి వి వి ఎల్ నరసింహరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం

## -సేవరత్న అవార్డు గ్రహీత,డా.వెన్న ఈశ్వరప్ప.

**మహబూబ్‌నగర్. ఆగస్టు10(మీడియా టుడే):-**
మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలంలోని వెన్నచేడ్ గ్రామానికి చెందిన జంగం శారదమ్మ అనారోగ్యం కారణంగా అకాల మరణం చెందిన విషయం గ్రామ బిజెపి నాయకుల ద్వారా తెలుసుకొని బిజెపి రాష్ట్ర నాయకులు, సేవరత్న అవార్డు గ్రహీత,డా.వెన్న ఈశ్వరప్ప మృతిని కుటుంబ సభ్యులకు రూ.5000/- ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబం సభ్యులు సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో.. మండల ప్రధాన కార్యదర్శి గడ్డమీది మల్కయ్య, మాజీ ఓబిసి



మోర్చా మండల అధ్యక్షులు చాకలి బాలయ్య, గ్రామ పెద్దలు శివ మల్లప్ప, రామలింగం, ఈశ్వరయ్య,శక్తి కేంద్రం ఇన్చార్జులు రాములు, నరేందర్ మరియు బూత్ అధ్యక్షులు వెన్న జ్ఞానేశ్వర్, నాగరాజ్,మరియు బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది..

# పుంజాల శివశంకర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

## నిర్మల్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

## బీసీ, కాపు నాయకుల డిమాండ్



**నిర్మల్ పట్టణం: (మీడియా టుడే) ఆగస్టు 10,2026**
తెలంగాణలో మున్నూరు కాపులు అధికంగా ఉన్న జిల్లాల్లో నిర్మల్ జిల్లా ఒకటని, అటువంటి జిల్లాలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడు, మాజీ కేంద్ర మంత్రి పుంజాల శివశంకర్ 97వ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించకపోవడం బాధాకరమని కాపు, బీసీ నాయకులు అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన పుంజాల శివశంకర్‌ను బీసీల అంబేద్కర్‌గా గుర్తించి, ఆయన జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నిర్మల్‌లో అత్యధిక జనాభా కలిగిన సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ నాయకుడిగా పుంజాల శివశంకర్ సేవలను గుర్తిస్తూ, ఆయన విగ్రహాన్ని నిర్మల్ పట్టణంలో ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం, పేదలు, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం శివశంకర్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఆయన ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కాపు రాష్ట్ర నాయకులు గంగ్రత్ రమేష్, బీసీ జిల్లా అధ్యక్షుడు ఇబ్బడి చంద్రశేఖర్, కూన గణేష్, కొత్తూరు రాజేందర్ పుంజాల శివశంకర్‌కు ఘనంగా జయంతి శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వ చట్టాలను రద్దు చేయాలి

## రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైలు భరో కార్యక్రమంలో రాస్తారోకో

## సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, కందాడి సత్తిరెడ్డి







**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 10**
కార్మిక,రైతు,వ్యవసాయ కార్మిక కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన జైల్ భరో కార్యక్రమం సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో సోమవారం చేపట్టిన రాస్తారోకో సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిర్పంగి స్వామి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపల్లి సురేందర్, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందాడి సత్తిరెడ్డిలు మాట్లాడుతూ కేంద్రంలోని అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను వేగంగా అమలు చేస్తుందని ఎందరో పోరాట యోధుల ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతూ నయా ఉదారవాద సంస్కరణలు అమలు చేస్తుందన్నారు. నాటి స్వాతంత్ర కాలంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను ఉల్లంఘించి నూతన లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందని దీని ద్వారా కార్మిక హక్కులను హరించి వేస్తుందన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచేందుకు యాజమాన్యాలు కార్మికులను దోపిడీ చేసేందుకు పూర్తి స్వేచ్ఛనిస్తుందని. మరోవైపు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ నూతన విబిజి గ్రామ్ జీ పథకం గా పేరును మార్చి రాష్ట్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున భారం వేస్తూ తన బాధ్యతను తప్పుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందన్నారు. అమెరికా, బ్రిటన్ న్యూజిలాండ్ తో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్యవ్యాపారాలు చేసుకొని భారత వ్యవసాయ రంగంలో 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తుందని వీటికి జీరో సుంకంతో దిగుమతులు రావడంతో దేశీయ వ్యవసాయ ఉత్పత్తుల ధరలు తగ్గిపోయి రైతులు దివాలా తీసి అవకాశాలున్నాయన్నారు భారతదేశంలో ఏటా పద్దెనిమిది లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు వస్తుండగా కనీసం మద్దతు ధరలు అమలు జరుపుకోవడం వల్ల రైతులు ఏటా నాలుగు లక్షల కోట్లు నష్టపోతున్నట్లు ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాటి ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల రైతులకు గిట్టుబాటు ధర రావడంలేదని వెంటనే పార్లమెంట్లో కనీస మద్దతు ధరల చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యవసాయ కార్మిక రైతు వ్యతిరేక బిల్లులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కూర శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కొండే కిష్టయ్య, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి, సిఐటియు గ్రామ పంచాయతీ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండే నరసింహ, హమాలి సంఘం జిల్లా అధ్యక్షులు జన్నీ జంగయ్య, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ లింగం, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కవిడే సురేష్, వివిధ సంఘాల నాయకులు గర్దాసు నరసింహ, భీమనబోయిన జంగయ్య, కొండూరు సత్తయ్య, చేగురి నగేష్, గూడూరు బుచ్చిరెడ్డి, వేముల లక్ష్మయ్య, ఎడవెల్లి ఎల్లయ్య, వేముల చంద్రయ్య, మద్దెల శంకరయ్య, మారయ్య, వేముల అమరేందర్, మైసోళ్ళ నరేందర్, మారబోయిన ముత్యాలు, వడ్డేమాన్ రవి, నకిరేకంటి మహేందర్, భువనగిరి సాయి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ కి వచ్చే పర్యాటకుల భద్రతకు చర్యలు

## పర్యాటకులు పోలీస్ వారి సూచనలు, హెచ్చరికలు తప్పనిసరిగా పాటించాలి

## మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 10**
తంగళ్లపల్లి మండలం గోపాలరావుపల్లి గ్రామ శివారులోని మిడ్ మ్యానేర్ బ్యాక్ వాటర్ ప్రాంతాన్ని సోమవారం రోజు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పోలీసు అధికారులతో కలిసి సందర్శించారు. ఈసందర్భంగా బ్యాక్ వాటర్ ప్రాంతంలో పర్యాటకుల భద్రత కోసం చేపడుతున్న చర్యలను పరిశీలించారు. పర్యాటకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని, నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బ్యాక్ వాటర్ పరిసరాల్లోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, పర్యాటకులు ఆయా ప్రాంతాలకు వెళ్లకుండా అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు, కుటుంబాలతో వచ్చే పర్యాటకుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశించారు. పర్యాటకులు పోలీసుల సూచనలు, హెచ్చరికలను తప్పనిసరిగా పాటించాలని, నీటి ప్రాంతాలకు దూరంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, సరదా విషాదంగా మారకుండా చూసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఎస్పీ వెంట డిఎస్పీ నాగేంద్రచారి, సిబ్బంది ఉన్నారు.

## గంగాపురం గ్రామంలో వరికి బదులు ఆరుతడి పంటల సాగే మేలు ఏఇఓ : రమేష్



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 10**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గంగాపురం గ్రామంలో రైతులకు ఎల్ నినో వాతావరణ పరిస్థితులపై మరియు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. కార్యక్రమంలో భాగంగా ఏఇఓ రమేష్ మాట్లాడుతూ రైతులు ఒక ఎకరా వరి పండించే నీటితో మూడు నాలుగు ఎకరాలు ఆరుతడి పంటలు పండించవచ్చునని తెలియజేశారు. వరి పంటకు బదులుగా ఆరుతడి పంటలైన కందులు, పెసర్లు, మినుములు, జొన్నలు, ఆముదం పంటలతో పాటు కూరగాయల సాగు కూడా చేపట్టాలని తెలియజేశారు. అదేవిధంగా నీటి వనరులు అందుబాటులో ఉన్న దగ్గర వరికి బదులుగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకోవచ్చని తెలిపారు. ఒక ఎకరా వరి పంటకు కావాల్సిన నీటితో రెండు ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ పంట సాగు చేసుకోవచ్చని తెలియజేశారు. ఆయిల్ ఫామ్ పంటకు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు కూడా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, రైతులు ఆలూరు వెంకట రెడ్డి, దేశపాక కృష్ణస్వామి, స్వామి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## వివేక్‌నగర్‌లో అధ్వానంగా రహదారి...ఇబ్బందుల్లో వాహనదారులు

**నిర్మల్ పట్టణం:( మీడియా టుడే) ఆగష్టు 10,2026**



జిల్లా కేంద్రంలోని వివేక్‌నగర్‌లో రహదారి దెబ్బతిని అధ్వానంగా మారింది. రోడ్డుపై పలుచోట్ల గుంతలు ఏర్పడి, కంకర తేలడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. వర్షాలు కురిసే సమయంలో రోడ్డుపై నీరు నిలిచే అవకాశం ఉండటంతో సమస్య మరింత తీవ్రం కావచ్చని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు రహదారి పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఆల్మాస్‌గూడ--గుర్రంగూడ ప్రధాన రహదారి మరమ్మతులకు డిమాండ్

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగష్టు 10 న్యూస్**



ఆల్మాస్‌గూడ నుంచి గుర్రంగూడకు వెళ్లే ప్రధాన రహదారి అభివృద్ధి కోసం ప్రభుత్వం జీహెచ్ఎంసీ నిధులను మంజూరు చేసింది. అయితే టెండర్ ప్రక్రియ పూర్తై రోడ్డు పనులు ప్రారంభం కావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉంది.ప్రస్తుతం ఈ రహదారిపై పలుచోట్ల భారీగా గుంతలు ఏర్పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి అభివృద్ధి పనులు ప్రారంభమయ్యే వరకు తాత్కాలికంగా వెట్‌మిక్స్‌తో గుంతలను పూడ్చి వాహనదారుల సమస్యను పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి కోరారు.అయితే గుంతలను పూడ్చేందుకు వెట్‌మిక్స్‌కు బదులుగా ఎర్ర మట్టి తీసుకొచ్చి రోడ్డుపై పోయడంతో వర్షానికి రహదారి బురదమయంగా మారిందని వివిధ కాలనీల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో నవారు మల్లారెడ్డి సోమవారం కొంతమంది కాలనీ వాసులతో కలిసి ఆల్మాస్‌గూడ నుంచి గుర్రంగూడ వరకు రహదారి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం స్థానిక ఏఈ హరీష్‌కు ఫోన్ చేసి రహదారి పరిస్థితి తీవ్రతను వివరించారు. వెంటనే వెట్‌మిక్స్‌తో గుంతలను పూడ్చి రహదారిని తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు.దీనిపై స్పందించిన ఏఈ హరీష్ మాట్లాడుతూ, గ్రావెల్‌తో గుంతలను ఫిల్ చేయడం కాంట్రాక్టర్ చేసిన పొరపాటు అని, ఈరోజు లేదా రేపటిలోగా తప్పకుండా వెట్‌మిక్స్ వేయించి రహదారికి మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నవారు మల్లారెడ్డి, శ్రీ శ్రీ హోమ్స్ కాలనీ అధ్యక్షుడు లక్ష్మి నర్సింహా రెడ్డి, ప్రసాద్, వెంకటేష్ గౌడ్, పి.ఎల్.ఎన్. రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఫోర్‌లైన్ రోడ్డుకు మంత్రి సానుకూలత




**ఇబ్రహీంపట్నం,ఆగస్టు10(మీడియా టుడే)**
:ఇబ్రహీంపట్నం చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మర్రి నిరంజన్‌రెడ్డి ఘన స్వాగతం పలికారు. నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న వరుణయాగానికి వెళ్తున్న మంత్రి కోమటిరెడ్డిని సోమవారం ఇబ్రహీంపట్నం చౌరస్తాలో కలిసి నియోజకవర్గ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.ఇబ్రహీంపట్నం ఖానాపూర్ గేట్ నుంచి గురునానక్ కాలేజీ మీదుగా మాల్ వరకు సెంట్రల్ లైటింగ్, డివైడర్‌తో కూడిన ఫోర్‌లైన్ రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని మర్రి నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఏసీపీ కె.పి.వి. రాజు కోరారు. ఈ మార్గంలో రోజురోజుకూ ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇటీవల తక్కలపల్లి వార్డు మెంబర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం బాధాకరమని, ప్రజల భద్రత దృష్ట్యా రోడ్డు పనులను సెంట్రల్ లైటింగ్‌తో కలిపి త్వరగా చేపట్టాలని కోరారు.అలాగే మధ్యాహ్న భోజన పథకం కార్మికులు, వంట సిబ్బందికి గ్యాస్ సిలిండర్లు అందించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి గ్యాస్ సిలిండర్లు అందించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ రోడ్ల అభివృద్ధికి హెచ్ఏఎం పథకం ద్వారా నిధులు కేటాయించిన మంత్రి కోమటిరెడ్డికి మర్రి నిరంజన్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి అభినందనలు తెలిపిన జిల్లా పార్టీ నాయకులు



**మహబూబ్‌నగర్. ఆగస్టు10(మీడియా టుడే):-**
ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న నేపథ్యంలో, వారి సేవలను గుర్తించిన ఆట అమెరికా తెలుగు అసోసియేషన్ సంస్థ ప్రతిష్టాత్మకమైన 'కమ్యూనిటీ సర్వీస్ అవార్డు' ను అమెరికా వేదికగా ఆయనకు ప్రదానం చేసింది. ప్రజాసేవకు కట్టుబడి అహర్నిశలు పనిచేస్తూ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఎమ్మెల్యే ఈ అవార్డు లభించడం ప్రత్యేకంగా నిలిచింది. అవార్డు అందుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన అనంతరం, మహబూబ్ నగర్ నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు, నియోజకవర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సత్కరించారు. సమాజ సేవలో ఎమ్మెల్యే చూపుతున్న నిబద్ధత, ప్రజల పట్ల ఉన్న అంకితభావం, ముఖ్యంగా విద్యాభివృద్ధి కోసం ఆయన తీసుకుంటున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని నాయకులు కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, ఎన్.పి. వెంకటేష్, కార్పొరేటర్లు తాహెర్, ప్రశాంత్, ఫక్రు, షబ్బీర్ అహ్మద్, ఎంపి ప్రవీణ్ కుమార్, రమేష్ రెడ్డి, యాదగిరి గౌడ్, మజ్జీద్, పాతూరి రమేష్, రాధ గోవర్ధన్, భాను చందర్, మోసిన్, నాయకులు మైత్రి యాదయ్య, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాములు యాదవ్, టంకర కృష్ణయ్య యాదవ్, బొట్టు శ్రీను, చెన్నయ్య, జాజి మొగ్గ నర్సింహులు, రాషెద్ ఖాన్, ఏర్పుల నాగరాజు, వర్థ రవి, తులసి రాం బండి మల్లేష్, అబ్దుల్ హక్, ఖాజా పాషా, తెలుగు గూడెం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ వరుణ యాగ మహోత్సవం నాగార్జునసాగర్ కృష్ణానది తీరంలోని విజయ్ విహార్‌లో,

## ఈ యాగంలో పాల్గొన్న సతీ సమేతంగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**నాగార్జునసాగర్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**
నాగార్జునసాగర్ కృష్ణా నది తీరంలోని విజయ విహార్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వరుణ యాగ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది.ఈ పవిత్ర కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీయుత ఏనుముల రేవంత్ రెడ్డి గారు సతీసమేతంగా విచ్చేసి, వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొని,యాగాన్ని విజయవంతంగా ముగించారు.రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు పండాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని, తెలంగాణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ నిర్వహించిన, ఈ వరుణ యాగం ఆధ్యాత్మికతకు, ప్రజా సంక్షేమ ఆకాంక్షకు ప్రతీకగా నిలిచింది.ఈ మహత్తర కార్యక్రమానికి త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, అభిమానులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలీరైతన్న ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలి,ప్రతి పంట పొలంలో పచ్చదనం పరవళ్లుతొక్కాలి,ప్రజలందరి జీవితాల్లో ఆనందం,అభివృద్ధి, శాంతి వెల్లివిరియాలివరుణ దేవుని కృపతో తెలంగాణ అంతటా సమృద్ధిగా వర్షాలు కురవాలని,రాష్ట్రం సస్యశ్యామలంగా విరాజిల్లాలని మనసారా అందరం ప్రార్థిద్దాం



## మేడారం ఆలయ తుది దశ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### అధికారుల సమన్వయంతో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలి

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ**



**ములుగు జిల్లా తాడ్వాయి మేడారం**
**ఆగస్టు10(మీడియా టుడే)**
మేడారం ఆలయంలో చేపట్టిన తుది దశ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు.సోమవారం తాడ్వాయి మండలం మేడారంలోని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను మంత్రి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు .అనంతరం ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న ఏర్పాట్లను, ఆలయ అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్న పీటీ బీమ్స్, క్యూ లైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనులను పరిశీలించిన మంత్రి, వాటి పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్‌కు సంబంధించిన స్థలాన్ని పరిశీలించి, భక్తులకు సౌకర్యవంతంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈవో కార్యాలయ పరిసరాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి 16వ తేదీన పర్యటించనున్న సందర్భంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను అధికారులు సమర్థవంతంగా నిర్వర్తించాలని, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్‌రావ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, డీపీఓ వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, ఆలయ ఈవో, సంబంధిత జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ఆగస్టు10(మీడియా టుడే)**
నూతన సమీకృత కలెక్టరేట్ భవనాన్ని, పైలాన్ నిర్మాణ పనులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క పరిశీలించారు .సోమవారం మంత్రి అనసూయ సీతక్క నూతన కలెక్టరేట్ కార్యాలయం, ఘట్టమ్మ వద్ద నిర్మిస్తున్న పైలాన్ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పైలాన్ నిర్మాణ పురోగతిని పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క, పనులను నాణ్యతా ప్రమాణాలతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.నూతన కలెక్టరేట్ ప్రాంగణంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పార్కింగ్, విద్యుత్ సౌకర్యాలు, తాగునీటి ఏర్పాట్లు, పరిశుభ్రత తదితర అంశాలపై ఆరా తీశారు సందర్శకులకు అవసం ౕమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి,సంపత్ రావు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, ఆర్డీవో కృష్ణవేణి, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## అనంతగిరి పోచమ్మ ఆలయం వరకు రోడ్డు బాగు చేయాలని బిజెపి నిరసన




**ఇల్లంతకుంట మండల రిపోర్టర్**
**మీడియా టుడే , ఆగస్టు 10**
సోమవారం రోజున పెద్దలింగాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దలింగాపూర్ నుండి అనంతగిరి పోచమ్మ ఆలయం వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రోడ్డు నిర్మాణం కోసం హామీలు ఇచ్చి ప్రభుత్వం లోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతుందన్నారు. అలాగే పోచమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అన్నారు. ఎమ్మెల్యే హామీలను గాలికి వదిలేసి, ముఖం చాటేశారు అని అన్నారు. ప్రస్తుత వర్షాలకు రోడ్డు ఆధ్వానంగా తయారయిందని పోచమ్మ ఆలయానికి వచ్చే భక్తులకు, వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలకు రోడ్డు ఇబ్బంది కరంగా మరిందన్నారు. ఆర్టీసీ బస్సు ప్రయాణికులు విద్యార్థులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆలయాభివృద్ధికి మరియు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని అన్నారు. రోడ్డు మరమత్తు పనులకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు అందగా లచ్చయ్య మండల కార్యవర్గ సభ్యులు పయ్యావుల బాలయ్య, కునవేని అనిల్, పలుమారి రవి, సీనియర్ నాయకులు అమ్ముల అశోక్, ముత్యం రెడ్డి నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు

# వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విజయవంతమైన "జైల్ భరో" కార్యక్రమం



మీడియా టుడే:(ఆగస్టు 9): నిజామాబాద్ జిల్లా బోధన్: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీలు, కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బోధన్ పట్టణంలో రాస్తారోఖో--జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. టియుసి-ఐ, సిఐటియు, ఐఎఫ్ టి యు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిలభారత ఐక్య రైతు సంఘం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తదితర సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రైల్వే గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే గేట్ వద్ద రాస్తారోఖో చేపట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న బోధన్ పట్టణ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలోని పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టియుసి-ఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్, . ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు పి. వరదయ్య, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచాలని, రైతుల పంటలకు ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం లాభం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని కోరారు. డిమాండ్లను పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్, సిహెచ్. రమేష్, బి. నాగమణి, డి. పోశెట్టి, జంగం గంగాధర్, సాగర్, దాల్ మల్కా పోశెట్టి, బి. పర్వయ్య, యు. శివ, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం

## -కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్
మీడియా టుడే : ఆగస్టు 10

వరికి ప్రత్యామ్నాయ పంటలు వేయాలనిరైతులు పంట మార్పిడి చేసేలా వ్యవసాయ అధికారులు ప్రోత్సహించాలని కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఆగస్టు, సెప్టెంబర్ మాసాలలో ఎల్ నినో ప్రభావం ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా నేపథ్యంలో, రానున్న రోజుల్లో వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నీరు ఎక్కువగా అవసరమయ్యే వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని తెలిపారు. ఈ దిశగా వ్యవసాయ అధికారులు రైతులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో సుమారు 3 లక్షల 44 ఎకరాల సాగు విస్తీర్ణం ఉందని, అన్ని పంటలూ కలిపి ఇప్పటివరకు 2 లక్షల 86 వేల ఎకరాల్లో సాగు ప్రారంభమైందని తెలిపారు. ఇందులో కేవలం వరి మాత్రమే 2 లక్షల 21 వేల ఎకరాల్లో నాట్లు వేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మిగతా సాగు భూముల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు చేయవద్దని కోరారు. ఎల్ నినో ప్రభావంతో రానున్న రోజుల్లో వర్షపాతం మరింత తగ్గే అవకాశం ఉందని, ఇప్పటికీ భూగర్భ జలాలు ఆశాజనకంగా లేవని, చెరువులు కుంటల్లో నీరు అంతంత మాత్రమే ఉండడం వల్ల వరి సాగు చేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అందువల్ల వరికి బదులుగా పప్పు దినుసులు, నూనె గింజలు, తృణ ధాన్యాలు వంటివి సాగు చేయాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా వీటిని పండించవచ్చని, వీటికి మార్కెట్లో డిమాండ్ తో పాటు ధర కూడా ఉందని తెలిపారు. అదేవిధంగా ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్న సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గత ఏడాది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి మొత్తం మొక్కజొన్న పంటను రైతుల నుండి



ప్రభుత్వం విజయవంతంగా కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రత్యామ్నాయ పంటలకు అవసరమైన వాతావరణ పరిస్థితులు, విత్తనాల నిల్వ, నేల రకం తదితర సమాచారాన్ని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామసభ

# జైల్ భరో కార్యక్రమం విజయవంతం




హుజూర్‌నగర్ మీడియా టుడే, స్టాఫ్ రిపోర్టర్: ఆగస్ట్ 10.

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ హుజూర్నగర్ ఇందిరా సెంటర్‌లో నిర్వహించిన జైల్ భరో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను తెలిపారు.జైల్ భరో కార్యక్రమానికి సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం, స్వతంత్ర భవన నిర్మాణ ,కార్మిక సంఘం, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. జైల్ భరో కార్యక్రమంలో నిరసన తెలిపిన కార్మికులను పెద్ద సంఖ్యలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అరెస్ట్ అయిన వారిలోసిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు లకావత్ బాలాజీ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు జంజనం కోటేశ్వరరావు, కొమర రాజు, ధనావత్ నెహ్రూ, షేక్ సత్తార్, మహిళా కన్వీనర్ ములకలపల్లి పద్మ, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్ కాక తదితరులు ఉన్నారు.అరెస్టులతో భయపడేది లేదని, కార్మికుల న్యాయమైన హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు స్పష్టం చేశారు.నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలిఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, ఏఐటియుసి అనుబంధం సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి ప్రసాద్, స్వతంత్ర భవన్ నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు షేక్ సైదా, మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై తీవ్రంగా మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ లేబర్ కోడ్‌ల వల్ల కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, వేతన భద్రత, కార్మిక సంఘాల హక్కులకు నష్టం కలిగే పరిస్థితి ఏర్పడుతుందని వారు పేర్కొన్నారు.వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికుల కోసమే ఖర్చు చేయాలిభవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే వినియోగించాలనినాయకులు డిమాండ్ చేశారు.కార్మికులు తమ చెమటోడ్చి చెల్లించిన సంక్షేమ నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా, భవన నిర్మాణ కార్మికులు మరియు వారి కుటుంబాల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని కోరారు.పెండింగ్ క్లెయిమ్‌లకు వెంటనే నిధులు మంజూరు చేయాలివెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లు, సంక్షేమ పథకాల బకాయిలకు వెంటనే నిధులు మంజూరు చేసి కార్మికులకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులు తమ పిల్లల చదువులు, వివాహాలు, ప్రమాదాలు, వైద్యం తదితర అవసరాల కోసం ఎదురుచూస్తున్న సంక్షేమ పథకాల బకాయిలను ప్రభుత్వం ఇకపై ఆలస్యం చేయకుండా వెంటనే విడుదల చేయాలని కోరారు.ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలివెల్ఫేర్ బోర్డు నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మళ్లించే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.కార్మికుల సంక్షేమ నిధులను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా, నేరుగా వెల్ఫేర్ బోర్డు ద్వారానే కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని కోరారు.కార్మికుల డబ్బుతో ప్రైవేట్ సంస్థలకు ప్రయోజనం కల్పించే విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని, వెల్ఫేర్ బోర్డు నిధులపై పూర్తి పారదర్శకత పాటించాలని వారు డిమాండ్ చేశారు.కార్మికులకు ఉపయోగపడని సీఎస్సీ హెల్త్ టెస్టులు రద్దు చేయాలిభవన నిర్మాణ కార్మికులకు ఉపయోగకరంగా లేని సీఎస్సీ హెల్త్ టెస్టులను తక్షణమే రద్దు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.కార్మికుల ఆరోగ్యం, వైద్య భద్రత కోసం నిజమైన ప్రయోజనం కలిగించే విధానాలను అమలు చేయాలని, కార్మికులకు భారంగా మారే మరియు ప్రయోజనం లేని పరీక్షల విధానాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.కార్మికుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుందికేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో మరింత ఐక్యంగా, ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని యల్క సోమయ్య గౌడ్, షేక్ సైదా, జెట్టి ప్రసాద్ హెచ్చరించారు.కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన వెల్ఫేర్ బోర్డు నిధులు కార్మికులకే దక్కే వరకు, పెండింగ్ క్లెయిమ్‌లకు నిధులు విడుదల చేసే వరకు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు నిధులు మళ్లించే విధానాన్ని రద్దు చేసే వరకు, సీఎస్సీ హెల్త్ టెస్టులను ఉపసంహరించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.జైల్ భరో కార్యక్రమంలో నాయకులను, కార్యకర్తలను అరెస్ట్ చేయడం ద్వారా కార్మికుల పోరాట పటిమ మరింత స్పష్టమైందని సిఐటియు నాయకులు తెలిపారు. అరెస్టులు కార్మిక ఉద్యమాన్ని అణచివేయలేవని, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటం కొనసాగుతుందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుఈ కార్యక్రమంలో సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, పట్టణ కార్యదర్శి కొమర రాజు, నకిరేకంటి అంజయ్య, కంచుపాటి రాంబాబు, ఉపతల రామకృష్ణ, షేక్ నాగుల్ మీరా, చింతల వీరబాబు, చల్లా జయకృష్ణ, స్వతంత్ర భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు షేక్ సైదా, బంక శ్రీనివాసరెడ్డి, వినాయక రావు, కే. ఏలియా, నాగుల్ మేరా మన్యం సైదులు , ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జెట్టి ప్రసాద్, అధ్యక్షులు ముదుసు పాపారావు, మేడం రాము, కందుల బిక్షం బొప్పశీ రాజు, వీరస్వామి బండారు స్వామి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలుకుటుంబాలనుపరామర్శించినరాష్ట్రగిడ్డంగ ులసంస్థచైర్మన్ రాయల నాగేశ్వరరావు



నేలకొండపల్లి ఆగస్టు 10 మీడియా టుడే ప్రతినిధి

నేలకొండపల్లి మండల పరిధిలోనిమంగ్రాజుపల్లి గ్రామంలో ఇటీవల అస్వస్థతకు గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెల్లూరి భద్రయ్యని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు.అనంతరం నేలకొండపల్లి పట్టణంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు తండ్రి గుడిబోయిన సైదులు చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోర మల్లయ్య సతీమణి మోర పద్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబాన్నిపరామర్శించారు...ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు పార్టీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు కరుణిస్తాడు దానికి మానవ ప్రయత్నం మనీ యాగాలు చేస్తానంటున్నాడు

**ముఖ్యమంత్రి రేవంత్ - చంద్రబాబు తెలంగాణ రాష్ట్రంపై మళ్లీ కుట్రలు చేస్తున్నాడు..**

**మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడే చంద్రబాబు కుట్రలు చేయాలనుకున్నాడు..**

**కానీ ఓటుకు నోట్లో దొరికి అలా చేయలేదు..**

**అందులో కి లక పాత్రధారి రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉండి**

**రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు కాల దగ్గర తాకట్టు పెడుతున్నాడు..**

**రేవంత్ కు పాలనపై పట్టులేదు.. ఉత్తంకుమార్ రెడ్డి రేవంత్ రెడ్డి ఇద్దరు చేతులెత్తేశారు.**

**రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి..**

**సోనియా గాంధీ యూపీఏ చైర్ పర్సన్ గా ఉండి 2004లో**

**గోదావరి నదిపై మహారాష్ట్ర నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోలేకపోయారు..**

**ఇప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రాజెక్టులు నిర్మించకపోతే రాష్ట్ర ప్రజలు క్షమించరు..**

**ఫసల్ బీమా యోజనను రాష్ట్రం ఎందుకు ఆమోదించడం లేదు..**



జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 10

జగిత్యాల పట్టణంలోని స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్షాలు పడాలని వరుణ యాగం చేస్తున్నాడు..కానీ మానవ ప్రయత్నం కూడా ఉండాలి..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కాళేశ్వరం ప్రాజెక్టుపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ పున పరిశీలించాలని గోదావరి రివర్ బోర్డు కు సూచించడం వలన ఇప్పటికే కేంద్ర జల వనరుల శాఖ ఆమోదం పొంది కాళేశ్వరం ప్రాజెక్టు పై నిర్మించిన ప్రాజెక్టులను ఇబ్బందిలోకి నెట్టివేసే ప్రయత్నం..రాష్ట్ర విడిపోయాక చంద్రబాబు నాయుడు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడే తెలంగాణ పై విషం కక్కాలని అనుకున్నాడు..కానీ ఓటుకు నోటు వ్యవహారంలో అడ్డంగా దొరికిపోవడం వలన ఏమి చేయలేకపోయాడు..అప్పుడు ఆ కేసు లో రేవంత్ పాత్ర కీలకంగా ఉంది..రేవంత్ చంద్రబాబుకు ప్రియ శిష్యుడు..ఆయన గురుభక్తి కోసం రాష్ట్ర ప్రయోజనాలను చంద్రబాబు కాళ్ల వద్ద తాకట్టు పెడతానంటే ఎవరూ ఊరుకోరు..రేవంత్ రెడ్డికి పాలనపై పట్టులేదు..రేవంత్ రెడ్డి- ఉత్తంకుమార్ రెడ్డిలు చేతులెత్తేశారు.. ఇక రాష్ట్రాన్ని దేవుడే కాపాడాలి..దేవుడు కరుణిస్తాడు అందుకే ప్రకృతి వైపరీత్యంతో వర్షాలు పడి నీరు సమృద్ధిగా చేరింది..ప్రకృతి వైపరీత్యం వచ్చినప్పుడు రైతులను రక్షించడానికి కేంద్రం పసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువచ్చింది..

ఆగస్టు 15 వరకు దానిని పొడగించింది..ఇందులో రైతు 25% మిగతా 75% లో రాష్ట్ర ప్రభుత్వం 37.5 శాతం, కేంద్రం 37.5 భరిస్తుందిరైతులు చెల్లించాల్సింది కూడా అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికలకు ముందు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేశారు..అన్నారం - సుందిళ్ల ప్రాజెక్టుకు 100 కోట్లకు మించి కావు..కన్నెపల్లి వద్ద కాపర్ డ్యాం నిర్మాణానికి వంద కోట్ల కన్నా ఎక్కువ ఖర్చవ్వదు.. రెండు పూర్తి అయితే నీటిని పట్టుకొని రివర్స్ పంపింగ్ ద్వారా రాష్ట్రంలో 60 శాతం నీటి సమస్యను తీర్చవచ్చు..2004లో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం ఉంది.. మహారాష్ట్రలో పృథ్వీరాజ్ సింగ్ చౌహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న సోనియాగాంధీ గోదావరి నదిపై మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ప్రాజెక్టుల విషయంలో చేతులెత్తేశారు..ప్రధాని మోడీతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సన్నిహిత్యముంది ..దానిని వినియోగించుకొని తుమ్మడిశెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయించాలి లేకపోతే ప్రజలు క్షమించరు..ఈ సమావేశంలో జడ్పీ మాజీ చైర్ పర్సన్ దావా వసంత, శీలం ప్రవీణ్, కౌన్సిలర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు

# విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ఉద్యమం

**-50 గంటల పాటు ఆట.. పాట.. మాటల ప్రస్థానం**

**-సెప్టెంబర్ 26న ఉదయం పది గంటల నుంచి ప్రజా కళా జాతర ప్రారంభం - -విలేకరుల సమావేశంలో విమలక్క**

మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

అరుణోదయ విమలక్క 50 ఏళ్ల ప్రజా సంస్కృతిక ప్రస్థానాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 26న ఉదయం పదిగంటల నుంచి సెప్టెంబర్ 28 మధ్యాహ్నం 12: గంటల వరకు ఏకధాటిగా 50గంటల పాటు ఆట.. పాట.. మాటలతో ప్రజా కళా జాతర కార్యక్రమం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు విమలక్క వెల్లడించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విప్లవోద్యమాల నుండే విప్లవకారులు పుడతారు. ప్రజా ఉద్యమాల నుండి ప్రజా కళాకారులు ఉద్భవిస్తారు. తన జీవితకాలం విప్లవ ప్రజా సంస్కృతిక ఉద్యమాలలో 50 ఏళ్ల మైలురాయిని అధిగమించిన తన ప్రస్థానంలో 50 గంటల పాటు ఏకధాటిగా ఆట,పాట, మాటలతో ప్రజాకళ జాతరను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బహుళ ప్రజా కళలు, జానపద కళారూపాలు , ప్రజా కళా జాతర, మనువాదంగా సంస్కృతి మూడత్వమై, సామ్రాజ్యవాద సంస్కృతి సాగుతున్న దాడికి ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతి నిర్మాణంలో భాగమై సంస్థలను, శక్తులను, వ్యక్తులందరినీ సాదరంగా ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నట్లు ఆమె తెలిపారు. విమలక్క ఒక వ్యక్తి కాదు అని, సామూహిక శక్తి అని 1974 ఆగస్టులో అరుణోదయ సంస్కృతిక సమైక్య ఉస్మానియాలో పురుడు పోసుకునేటప్పటికీ బాల గాయనిగా వెలుగులోకి వచ్చిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసునని అన్నారు. అనేక కష్ట నష్టాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని అనుభవించి ప్రజా ఉద్యమాలే ఆయుధంగా ఎంచుకొని అరుణోదయ సంస్కృతిక విప్లవంలో పాటల ప్రస్థానం ఒక మరుపురాని ఘట్టం అన్నారు. తన జీవితం ప్రజలకు అంకితంగా భావిస్తూ తన స్వభావం కలిగిన కార్యకర్తలను కళాకారులను ప్రేమ పూర్వకంగా 50 గంటల పాటు సాగే ప్రజా కల జాతర నిర్వహణలో స్వచ్ఛందంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని విమలక్క పిలుపునిచ్చారు.ఈ విలేకరుల సమావేశంలో అరుణోదయ సంస్కృతిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్, ప్రధాన కార్యదర్శి పోతుల రమేష్, ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి సుధాకర్, వర్ష సామాజిక అధ్యయన వేదిక రాష్ట్ర అధ్యక్షులు భాస్కర్, టిపి జెఏసి జిల్లా కన్వీనర్ విజయ్, అరుణోదయ సంస్కృతిక సమైక్య సహకార దర్శి రాకేష్, ఉపాధ్యక్షులు అనిత తదితరులు పాల్గొన్నారు.



# వివేక్‌నగర్ రహదారి దుస్థితి. అడుగడుగునా గుంతలే!

- ప్రమాదం జరిగితేనే మేల్కొంటారా?
- ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్న వాహనదారులు.
- పట్టించుకోని అధికారులపై స్థానికుల ఆవేదన



**నిర్మల్ జిల్లా ఆగస్టు 10**
**మీడియా టుడే జిల్లా ప్రతినిధి**

జిల్లా కేంద్రంలోని వివేక్‌నగర్‌లో రహదారి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతోంది. ప్రజల నిత్య రాకపోకలకు కీలకంగా ఉన్న ఈ రహదారి ప్రస్తుతం గుంతలు, కంకర తేలిన ప్రాంతాలతో అధ్వానంగా తయారైంది. రహదారి దెబ్బతినడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.రోడ్డుపై పలుచోట్ల పెద్దఎత్తున గుంతలు ఏర్పడటంతో వాహనదారులు ఎక్కడ గుంత ఉందో, ఎక్కడ రోడ్డు సరిగా ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉండటంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని చెబుతున్నారు.వర్షం వస్తే మరింత దారుణం ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రహదారి దుస్థితిపై స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. వర్షం కురిసినప్పుడు గుంతల్లో నీరు నిలిచిపోతే అవి కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది. దీంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నీరు నిలిచిన ప్రాంతాల్లో రహదారి మరింత దెబ్బతినే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.

**అధికారులు స్పందించాలి**

జిల్లా కేంద్రంలోనే రహదారి ఇంత అధ్వానంగా మారినా సంబంధిత అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. చిన్నపాటి మరమ్మతులతో పరిష్కరించగల సమస్యను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో పెద్ద సమస్యగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు.ప్రజలు నిత్యం ఉపయోగించే రహదారుల పరిస్థితిని అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, గుంతలను పూడ్చడంతో పాటు అవసరమైన మరమ్మతులు వెంటనే చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఒక ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే.. ప్రమాదం జరగకముందే రహదారిని బాగుచేసి ప్రజల ప్రాణాలకు భరోసా కల్పించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారుప్రమాదం జరిగే వరకు వేచి చూడొద్దు వివేక్‌నగర్ రహదారి దుస్థితి ప్రజలకు నిత్య సమస్యగా మారింది. అధికారులు ఇకనైనా స్పందించి రహదారి మరమ్మతులకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్డు అనేది కేవలం ప్రయాణ మార్గం కాదు.. ప్రతిరోజూ వేలాది మంది ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ప్రజా సదుపాయం. అందువల్ల సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి రహదారిని పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# న్యూ హాఫీజ్‌పేట్‌లో ఎస్‌డిపిఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఏర్పాటు




శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 10

**సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఎస్ డి పి ఐ ) తెలంగాణలో తమ మూడో** జిల్లా కమిటీగా రంగారెడ్డి జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించింది. న్యూ హాఫీజ్‌పేట్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నూతన బాధ్యుల పేర్లను పార్టీ నాయకత్వం వెల్లడించింది.?రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ సద్దాం, ఉపాధ్యక్షుడిగా మహమ్మద్ అయూబ్ ఖాన్ ఎంపికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా మహమ్మద్ ఇనాయత్ అలీ, మహమ్మద్ మహమూద్, కార్యదర్శులుగా మహమ్మద్ అబ్దుల్ కరీం, మహమ్మద్ వసీమ్ అక్రమ్, ట్రెజరర్‌గా మహమ్మద్ ఉస్మాన్ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులుగా మహమ్మద్ ఫాజిల్, మహమ్మద్ ఇమ్రాన్, సయ్యద్ షాహిద్, మహమ్మద్ జాబర్ ఖాన్‌లను నియమించారు. ?ఈ సమావేశంలో ఎస్డీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ మన్సూర్ షా, జాతీయ నాయకులు హాఫీజ్ అతావుల్లా ఖాన్, షీబా మినాయ్ పాల్గొన్నారు. తెలంగాణలో పార్టీ సంస్థాగత బలాన్ని విస్తరించడానికి ఈ నూతన కమిటీ కీలకమని వారు పేర్కొన్నారు.

# దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగాలి

## -సిఐటి యు జాతీయ కౌన్సిల్ సభ్యులు కల్లూరి మల్లేశం డిమాండ్

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 10:**

కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కార్మిక,కర్షక,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ దేశ సంపదను బహుళజాతి కార్పొరేట్ యాజమాన్యాలకు దోచిపెడుతోందని, పరిపాలించే అధికారం ఏ మాత్రం లేదని వెంటనే గద్దె దిగాలనీ సీఐటీయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు కల్లూరి మల్లేశం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు .కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిఐటియు,రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల జాతీయ కమిటీలు ఇచ్చిన పిలుపులో భాగంగా యాదగిరిగుట్ట అంబేద్కర్ విగ్రహం ముందు జైల్ బరో సందర్భంగా రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్లూరి మల్లేశంమాట్లాడుతూ మోదీ పాలనలో సామాన్య ప్రజలపై,కార్మికులపై తీవ్రమైన భారాలు పడుతున్నాయని మండిపడ్డారు.బ్రిటిష్ కాలంలో సైతం భారత కార్మిక వర్గం పోరాడి అనేక హక్కులను సాధించుకున్నదని వాటిలో 29 చట్టాలను రద్దు చేసి, కార్మికులకు నష్టం చేకూర్చేలా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడ మేనని ఆరోపించారు.క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశ సంపదను దోచుకుంటున్న కార్పొరేట్లను, వారికి కొమ్ము కాస్తున్న కేంద్ర మతోన్మాద బిజెపి ప్రభుత్వ విధానాలను దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ?కార్మికులు యూనియన్ పెట్టుకునే హక్కును, సమ్మె చేసే హక్కును ప్రశ్నార్థం చేస్తూ ఎనిమిది గంటల పనిని పన్నెండు గంటలు పెంచుతూ తెచ్చిన ?కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.రైతులకు వర్తిస్తున్న ఉచిత విద్యుత్ నీ ఎత్తివేసే విద్యుత్ సవరణ చట్టాన్ని ఎత్తివేయాలనీ డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం వీబీ జి రామ్ జి పథకాన్ని కేంద్రం తీసుకువచ్చిందని దాన్ని రద్దు చేసి పాత మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.?దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధానాలను ఉపసంహరించుకోవాలనీ లేని యెడల దేశవ్యాపితంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించా రు.?ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే షరీఫ్, మాజీ సర్పంచ్ భీమగాని రాములు,సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారు సత్యనారాయణ,జిల్లా సహాయ కార్యదర్శి చెక్క రమేష్, సిఐటియు నాయకులు కాల్నే స్వామి, యూనియన్ నాయకులు సుగుణ మాలతి, బండ శ్రీశైలం, కంబాల స్వామి తదితరులు పాల్గొన్నారు.




# ముువ్వన్నెల జెండా భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్య పోరాట త్యాగాలకు ప్రతీక

## కరణం ప్రహ్లాద్ రావు



**కుల్కచర్ల,(మీడియా టుడే)10 ఆగస్టు:**

ముువ్వన్నెల జెండా భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్య పోరాట త్యాగాలకు ప్రతీక అని బీజేపీ నాయకులు కరణం ప్రహ్లాద్ రావు అన్నారు.సోమవారంనాడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ముువ్వన్నెల జెండా భారతీయుల ఆత్మగౌరవానికి, స్వాతంత్ర్య పోరాట త్యాగాలకు ప్రతీక ప్రతి భారతీయుడి గుండెల్లో జాతీయ జెండా పట్ల గౌరవం,దేశభక్తి ఉండాలి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సర్పంచ్ వార్వాల అంజిలయ్య,దిశా కమిటీ మెంబర్ మాజీ సర్పంచ్ డాక్టర్ జానకిరామ్, మాజీ సర్పంచ్ సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యదర్శి మ్యకల యాదయ్య, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, బంధ్యయ్య, మండల అధ్యక్షులు బ్యాగరి శ్రీనివాస్, విజయ్ కుమార్ రెడ్డి, తీరంగా యాత్ర కో కన్వీనర్ గడుసు మహిపాల్, ఉప సర్పంచ్ తలారి విజయ్ కుమార్, వెంకటయ్య,హన్మంత్,కేశవులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి కళా ప్రదర్శనలు

## - మూడు రోజుల పాటు ప్రత్యేక నాటకాలు.. అందరూ తరలిరావాలి: జీఎం దుర్గం రామచందర్




**మణుగూరు,ఆగస్టు10(మీడియా టుడే):**

సామాజిక ఐక్యత, అక్షరాస్యత, సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువలపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో మణుగూరు పీవీ కాలనీ కమ్యూనిటీ హాలులో మూడు రోజుల పాటు ప్రత్యేక కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలిపారు.అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ, హైదరాబాద్ ఆధ్వర్యంలో ఆగస్టు 17 నుంచి 19 వరకు ప్రతిరోజూ సాయంత్రం 6.30 నుంచి రాత్రి 8 గంటల వరకు కళా ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 17న "సంఘం శరణం గచ్ఛామి" పేరుతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జీవితం, సామాజిక న్యాయం, సమానత్వం, అణగారిన వర్గాల అభ్యున్నతిపై నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. ఆగస్టు 18న "సత్యశోధన" పేరుతో మహాత్మా జ్యోతిరావు పూలే సామాజిక సంస్కరణలు, విద్యా వ్యాప్తి, సమానత్వం, సామాజిక మార్పు కోసం చేసిన కృషిని ప్రతిబింబించే నాటకం, ఆగస్టు 19న "బుద్ధునితో నా ప్రయాణం" పేరుతో గౌతమ బుద్ధుని శాంతి, కరుణ, సమానత్వం, నైతిక విలువలను చాటిచెప్పే నాటకం ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు.ఈ కళా ప్రదర్శనలు సమాజంలో సామాజిక ఐక్యత, సమానత్వం, మానవతా విలువలు, చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. మణుగూరు ఏరియాలోని అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నిజామాబాద్ రైల్వేస్టేషన్ వద్ద బైక్ చోరీ

## పోలీసుల అదుపులో నిందితుడు



**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 10..**

భార్యను పికప్ చేసుకునేందుకు ఓ వ్యక్తి తన ద్విచక్ర వాహనాన్ని రైల్వేస్టేషన్ వద్ద నిలిపి లోపలికి వెళ్లాడు.ఇదే అదనుగా భావించిన నిందితుడు బైక్ను అపహరించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు,సమాచారం అందించినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు నిందితుడి ఆచూకీ కోసం గాలింపు చేపట్టారు.అదే సమయంలో అటుగా వెళ్తున్న ఒక రిపోర్టర్ పోలీస్ కమిషనర్ కార్యాలయం వద్ద అతడిని ద్విచక్ర వాహనాన్ని అడ్డుకున్నారు. అక్కడే స్థానిక ఒకటవ టౌన్ పోలీసులకు అప్పగించారు. విచారణలో నిందితుడు మంచిర్యాల జిల్లాకు చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

## -వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ

**మీడియా టుడే యాదాద్రి భువనగిరి ఆగస్టు 10**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విబిజి గ్రామ్ జి చట్టాన్ని రద్దుచేసి ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, విద్యుత్ సవరణ బిల్లు మరియు విత్తన సవరణ చట్టాన్ని రద్దు చేయాలని, ఆహార భద్రత చట్ట సవరణను విరమించుకోవాలని, కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం విధానాలపైన జైల్ బరో కార్యక్రమం సందర్భంగా పోచంపల్లి పట్టణంలో సిఐటియు తెలంగాణ రైతు సంఘం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల భువనగిరి చౌరస్తాలో రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లెబర్ కోడ్‌లను కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని, యూనియన్ పెట్టుకోవడానికి అవకాశం లేకుండా పోతుందని అన్నారు.ఉద్యోగులను తొలగించడం, సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం,8 గంటల పనిని 12 గంటల వరకు పెంచుకునేందుకు కంపెనీలకు ఈ కోడ్‌లు వెసులుబాటు కల్పిస్తున్నాయని తక్షణం రద్దు చేయాలని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కొత్తగా తీసుకువచ్చిన విబిజి గ్రామ్ జి చట్టం వల్ల గ్రామీణ వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని తెలిపారు.గత పథకంలో అన్-స్కిల్డ్ కూలీల వేతనాల ఖర్చును 100 శాతం కేంద్ర ప్రభుత్వమే భరించేది.కానీ కొత్త చట్టంలో నిధుల కేటాయింపును 60 శాతం,రాష్ట్రాలు 40 శాతం నిష్పత్తికి మార్చారని దీనివల్ల రాష్ట్రాల మీద అప్పుల భారం పడి ఉపాధిని బందు చేయాలని పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.ఈ కొత్త చట్టం ఉపాధి కల్పనలో భారీ తగ్గుదల ఉంటుందని అమలు చేసిన మొదటి నెలలోనే గ్రామీణ ఉపాధి కల్పన దేశవ్యాప్తంగా దాదాపు 50 శాతం తగ్గిందని విమర్శించారు. ఏడాదికి 60 రోజుల పాటు ఉపాధి పనులను నిలిపివేస సొంత భూమి లేని నిరుపేద కూలీలు, మహిళా కార్మికులకు వ్యవసాయ పనులు దొరకని రోజుల్లో తీవ్ర జీవనోపాధి సంక్షోభం ఎదురవుతోందని ఇప్పటికైనా వివిజి గ్రామ్ జి చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతులందరికీ పూర్తి వ్యవసాయ రుణాల మాఫీ ప్రకటించాలని, విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే ప్రయత్నాలను ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఆపాలని,కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే ప్రతిపాదిత నూతన విత్తన చట్టాన్ని వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేసినారు. వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే అమెరికా తదితర దేశాలతో జరుగుతున్న స్వేచ్ఛా వాణిజ్యఒప్పందాలను రద్దు చేయాలని కోరారు. జాతీయ ఆహార భద్రత చట్ట సవరణను క్షణం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మోడీ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు తిరగబడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి రైతు సంఘం మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు పట్టణ కన్వీనర్ వడ్డేపల్లి యాదగిరి తెలంగాణ రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పగిళ్ల లింగారెడ్డి గూడూరు బుచ్చిరెడ్డి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు కిషన్, ప్రసాదం విష్ణు పాల్గొని మాట్లాడగా మూడు సంఘాల బాధ్యులు అందెల జ్యోతి, గూడూరు రాంరెడ్డి, పత్తి బిక్షపతి, వారాల మల్లారెడ్డి, బాబు, ఉపేందర్, శంకర్, స్వామి, సలీం, లింగస్వామి, అరుణ, జయమ్మ, శారద, మనీలా, పద్మ, వసంత, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# దహగాం గ్రామంలో ఆయిల్‌పామ్ మొక్కల నాటే కార్యక్రమం



**తానూర్:** ?దహగాం గ్రామంలో ఆయిల్‌పామ్ మొక్కల నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయినాథ్, "రాజూ సిరాజ్, క్లస్టర్ ఆఫీసర్ యోగేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు. ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం లభిస్తుందని అధికారులు తెలిపారు. ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతూ, ఆర్థికంగా స్థిరపడేందుకు రైతులంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు ముందుజాగ్రత్త

**తానూర్:** వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు తానూర్ మండలం బోంద్రేట్ గ్రామంలో ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. గ్రామంలోని పెంటకుప్పలను సర్పంచ్ రవీందర్ పటేల్ షిండే స్వయంగా చొరవ తీసుకుని జేసీబీ సాయంతో తొలగించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ఆయన చేసిన ఈ కృషిని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతిరెడ్డి, బీజేపీ నాయకుడు నాగేందర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



# దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఆషాఢమాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ వేడుకలు

**ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ఆధ్వర్యంలో ఆషాఢమాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ వేడుకలు నిర్వహించనైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆచారాలలో భాగంగా ఆషాఢమాసమును పురస్కరించుకొని గోరింటాకు పండుగ నిర్వహించిన మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య ను కొనియాడారు అదే విధంగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న ప్రతి మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య మాట్లాడుతూ తెలుగు సంస్కృతిలో గోరింటాకు పండుగ ప్రత్యేకమైన మరియు అందమైన ఆచారం అని,ముఖ్యంగా ఆషాఢమాసంలో మహిళలు చేతులకు,కాళ్ళకు గోరింటాకు పెట్టుకోవడం ఆనవాయితీగా వస్తున్నదని, ఇది కేవలం అలంకారమే కాకుండా ఆరోగ్యం మరియు సాంప్రదాయానికి ప్రతీక అని,గోరింటాకు పండుగ మనబాంధవ్యాలను కలుపుతుందని, ఈ పండుగ మన పూర్వీకులు అందించిన అందమైన, ఆనందకరమైన సాంస్కృతిక సంపద అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సతీమణి లలిత, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ కార్పొరేటర్లు మిక్కిలినేని మంజుల, పాకాలపాటి విజయ, కన్నం వైష్ణవి,రుద్రగాని శ్రీదేవి,కరుణ, గజ్జల లక్ష్మీ,దామా స్వరూప ,మందపల్లి నాగమణి,ఊరుకొండ చంద్రిక,కొత్తపల్లి పుష్ప,బలుసు లక్ష్మీ, రేఖా భార్గవి,మంగ, సుగుణ, సుగుణ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లిలోవామపక్షాల,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జైలు బరోకార్యక్రమం

**ఖమ్మంకోదాడప్రధానరహదారిపై రాస్తారోకో**

**మోడీ.డౌన్ డౌన్. అంటూ నినాదాలు-నినదించిన కార్మిక, కర్షక, ప్రజా సంఘాలు**



**నేలకొండపల్లి ఆగస్టు10 మీడియా టుడే ప్రతినిధి**
కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, వ్యవసాయ కూలీలు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం తెలంగాణ రైతు సంఘం, సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐటీయూసీ, సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఇతర ప్రజా సంఘం ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై చేపట్టిన జైలుబరో కార్యక్రమం సంపూర్ణంగా విజయవంతమైంది. తొలుత ఆయా ప్రజా సంఘాలు పార్టీల కార్యాలయాలనుండి కార్యకర్తలు వివిధ ప్రజా సంఘాల శ్రేణులు భారీ ప్రదర్శనగా బయలుదేరి పొట్టి శ్రీరాములు సెంటర్ కు చేరుకున్నారు. వందలాదిగా కదిలి వచ్చిన ప్రజలు ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. మోడీ విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినదించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను, చట్టాలను తక్షణమే వెనక్కి తీసుకోవాలి ప్రధాని మోడీ. డౌన్ డౌన్ అంటూ గర్జించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం కార్మిక, కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. ఎందరో పోరాట యోధులు తమ ప్రాణ త్యాగాలతో సాధించుకున్న దేశ స్వేచ్ఛ స్వాతంత్ర్యాలను విదేశీ సంస్థలకుతాకట్టుపెడుతున్నారని మండిపడ్డారు. కార్పొరేట్ పెట్టుబడుదారులకు దేశ సంపదను అప్పనంగా దోచిపెడుతూ ప్రజలపై హారాలు మోపుతున్నారన్నారు. ప్రభుత్వ అసమర్ధ విధానాలను నిరసిస్తూ క్విట్ ఇండియా స్ఫూర్తితో వివిధ ప్రజా సంఘాలు,వామపక్షాలఆధ్వర్యంలో చేపట్టిన జైలుబరో కార్యక్రమంలో వందలాదిగా ప్రజలు పాల్గొనడం అభినందనీయ మన్నారు. అధికార బిజెపి ప్రభుత్వం కార్మిక లోకం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోళ్లుగా మార్చి కార్మికుల జీవితాలను విచ్ఛిన్నం చేసిందన్నారు. ఫలితంగా పనిగంటల పెంపు భారంతో పాటు ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్కరణ పేరుతో వ్యవసాయ రంగాన్ని దివాలా తీసే విధంగా చట్టాలను తీసుకురావడం వ్యవసాయం నుండి రైతును వేరు చేయడమేనన్నారు. గ్రామీణ ప్రాంతంలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలకు ఉపాధి భద్రత కోసం తీసుకొచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని విబిజి రాంజీగా పేరు మార్చి పేదల పొట్టలు కొట్టే కుట్ర చేసిందని మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను, చట్టాలను తక్షణమే వ్యవసాయ కూలీలకు పని భద్రత కల్పించాలని, రైతాంగానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసుల మేరకు సరైన మద్దతు ధరలు చెల్లించాలని, కార్మికులకు కనీస వేతనం 42 వేల రూపాయలు ఇవ్వాలని స్కీం వర్కర్లకు కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే ఆలోచన మానుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల రానున్న కాలంలో ప్రజా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, ఎంఎల్ పార్టీ మండల నాయకులు చిర్రా బిక్షం, పగిడికత్తుల రామదాసు పాల్గొని ప్రసంగించారు. రాస్తారోకో విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై శ్రీనివాసరెడ్డి సిబ్బందితో అక్కడకు చేరుకొని ప్రజా సంఘాలు, వామపక్షాల నాయకులను అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి రచ్చ నరసింహారావు, అధ్యక్షుడు ఇంటూరి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు దుగ్గి నరసింహారావు, కార్యదర్శి పెద్దపాక మల్లేశ్వరరావు, మహిళా సంఘం జిల్లా నాయకురాలు బెల్లం లక్ష్మి, మండల అధ్యక్షురాలు బలుసు ప్రమీల, నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు ఏటుకూరి రామారావు, రావెళ్ల సుదర్శన్ రావు, భూక్య కృష్ణ, ఎడ్ల తిరపారావు, మందడపు మురళీకృష్ణ,దండా సూర్యనారాయణ, దేగల వెంకటేశ్వ రరావు, మారుతి కొండలరావు, పెద్దిరాజు నరసయ్య, ఎలమద్ది లెనిన్, కాల్వ కోటేశ్వరరావు, గాదె వెంకటేశ్వర్లు, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకురాలు కోటేశ్వరి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు జ్యోతి, విజయకుమారి, సుజాత, శారద, అయోధ్య ఉపేందర్ దేగల హరిప్రసాద్, గురజాల ఉపేందర్, నున్న మధుసూదన్ రావు, సామలమల్లికార్జునరావుపుణ్యవతి,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రబీజేపీకార్పొరేట్--మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ జైల్‌భరో విజయవంతం

**ఖమ్మంలో భారీ ప్రదర్శన -- ఇల్లందు క్రాస్‌రోడ్‌లో రాస్తారోకో నాయకులు, కార్మికుల అరెస్టు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ, ప్రజా–కార్మిక--కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లాలో అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జైల్‌భరో కార్యక్రమం విజయవంతమైంది. జైల్‌భరో సందర్భంగా పరిషత్ సెంటర్ నుంచి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఇల్లందు క్రాస్‌రోడ్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు నాయకులను అరెస్టు చేయగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు స్వచ్ఛందంగా అరెస్టులకు సిద్ధమై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సీపీఎం రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సీపీఐ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నర్సయ్య, సి పి ఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు. వి కోటేశ్వరరావు బీ.ఆర్.ఎస్ నాయకులు, మాజీ శాసనసభ్యురాలు బానోత్ చంద్రావతి మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నయా ఉదారవాద సంస్కరణలను దూకుడుగా అమలు చేస్తూ కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులను హరిస్తోందని విమర్శించారు.

**నాలుగు లేబర్ కోడ్లను ఉపసంహరించాలి**
ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చారని వారు తెలిపారు. రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటలకు పెంచుకునే అవకాశం యాజమాన్యాలకు కల్పించడం, సమ్మె హక్కుపై ఆంక్షలు విధించడం, కార్మిక సంఘాల గుర్తింపు--రిజిస్ట్రేషన్‌ను కష్టతరం చేయడం, ఉద్యోగ భద్రతను దెబ్బతీయడం వంటి చర్యలు కార్మిక వ్యతిరేకమైనవని అన్నారు. 300 మంది లోపు కార్మికులు పనిచేసే సంస్థల్లో నోటీసు లేకుండా కార్మికులను తొలగించే 'హైర్ అండ్ ఫైర్' విధానాన్ని అమలు చేయడం తీవ్ర అన్యాయమన్నారు. నాలుగు లేబర్ కోడ్లను పూర్తిగా ఉపసంహరించుకునే వరకు కార్మికవర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

**రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి**
కేంద్ర ప్రభుత్వం అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ తదితర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడం వల్ల దేశీయ వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోందన్నారు. దిగుమతులను ప్రోత్సహించడం, తక్కువ లేదా సున్నా సుంకాలతో వ్యవసాయ ఉత్పత్తులు దేశంలోకి రావడం వల్ల దేశీయ రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని పేర్కొన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల వ్యయంపై 50 శాతం కలిపి కనీస మద్దతు ధర నిర్ణయిస్తామని ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, రైతుల రుణాలను మాఫీ చేయాలని, పంటలకు గిట్టుబాటు ధరలు, పంట రుణాలు, ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

**ఉపాధి హామీ పథకాన్ని కాపాడాలి**
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పేరును మార్చడంతో పాటు రాష్ట్రాల వాటాను భారీగా పెంచే చర్యలు చేపట్టడం ద్వారా ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరుస్తున్నారని విమర్శించారు. సమైక్య పోరాటాల ద్వారా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అంత్యోదయ పథకం కింద నిరుపేద కుటుంబాలకు ప్రస్తుతం అందుతున్న 35 కిలోల బియ్యం విధానాన్ని మార్చి వ్యక్తికి 7 కిలోల చొప్పున ఇవ్వాలని ప్రతిపాదించడం పేదలపై భారాన్ని మోపడమేనన్నారు. ఈ సవరణలను ఉపసంహరించుకుని ప్రతి నిరుపేద కుటుంబానికి 35 కిలోల బియ్యాన్ని యథాతథంగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.

**విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలి**
2025 విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్ రంగంలో రాష్ట్రాల హక్కులను హరించే ప్రయత్నం జరుగుతోందని నాయకులు విమర్శించారు. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ రంగాలను కేంద్రీకరించడం, స్మార్ట్ మీటర్ల పేరుతో ముందస్తు చార్జీలు వసూలు చేయడం, ఉచిత విద్యుత్‌కు ముప్పు కలిగించడం, క్రాస్ సబ్సిడీని రద్దు చేయడం వంటి చర్యలు సామాన్య వినియోగదారులపై తీవ్ర భారం మోపుతాయని అన్నారు. తెలంగాణలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతున్నప్పటికీ, భవిష్యత్తులో వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయడం లేదా విద్యుత్ చార్జీలు విధించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యుత్ రంగాన్ని క్రమంగా ప్రైవేటీకరించే చర్యలను అడ్డుకోవాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.
కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, సి.వై. పుల్లయ్య, జి. రామయ్య, సింగు నరసింహారావు, తోట రామాంజనేయులు, యర్రా శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ, బోంతు రాంబాబు, మాదినేని రమేష్, వై ప్రకాష్ . బజ్జూరి వెంకట్రాంరెడ్డి. ఐ వెంకన్న. శీలం సుదర్శన్ .వై. విక్రమ్, గోవిందరావు, ఎస్.కె కాశీం. వెంకన్న, నరాల నరేష్, ఆవుల అశోక్, పాముల మోహన్ రావు. గౌని మోహన్ రావు. జాన్ రెడ్డి. పాషా, లక్ష్మీనారాయణ, మహిళా సంఘాల నాయకులు శిరోమణి, బండి పద్మ, వై జానకి. సంగక్క. పి. రమ్య తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

**నేరాల కట్టడికి కఠిన చర్యలు - రౌడీషీటర్లపై నిఘా పెంచాలి - దొంగతనాల దర్యాప్తు వేగవంతం చేయాలి**

**- జజుబీూ వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలి - వృద్ధులు, మహిళలు, పిల్లల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం**

**- పోలీస్ వాహనాల నిర్వహణపై కూడా ఎస్పీ ప్రత్యేక తనిఖీలు - నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్**

**నిర్మల్ ఆగస్టు 10 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**
జిల్లాలో నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్మల్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన మంత్లీ క్రైమ్ రివ్యూ మీటింగ్లో జిల్లాలోని నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి, జజుబీూ నమోదులు, శాంతిభద్రతలు, రౌడీషీటర్ల కదలికలు, దొంగతనాల నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం కలిగే విధంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలను వేగంగా చేపట్టాలని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, పిల్లలకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సత్వర పరిష్కారం అందించాలనీ అన్నారు. జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను గుర్తించి, వాటి దర్యాప్తును వేగవంతం చేయాలని ఎస్పీ అధికారులకు స్పష్టం చేశారు. సంబంధిత ఎస్‌డీపీఓలు పెండింగ్ కేసులపై మెమోలు జారీ చేసి, ప్రతి కేసు పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు తమ పరిధిలోని కేసుల దర్యాప్తు పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, పాత కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. కేసుల దర్యాప్తులో నిర్లక్ష్యం లేకుండా, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు. కేసుకు సంబంధించిన ఆధారాలను సేకరించడం, సాక్షులను గుర్తించడం, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో వేగం పెంచాలని సూచించారు. పోలీస్ శాఖలో కీలకమైన జజుబీూ డేటాను ఎప్పటికప్పుడు నవీకరించాలని ఎస్పీ ఆదేశించారు. మాన్యువల్ రికార్డులు, జజుబీూ నమోదుల మధ్య ఏవైనా వ్యత్యాసాలు ఉంటే వాటిని వెంటనే సరిచేయాలని సూచించారు. కేసుల నమోదు నుంచి దర్యాప్తు పురోగతి వరకు ప్రతి వివరాన్ని సక్రమంగా నమోదు చేయడం ద్వారా పోలీసు వ్యవస్థ మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ సూచించారు. ముఖ్యంగా రౌడీషీటర్ల కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇటీవల చోటుచేసు కుంటున్న ఇళ్ల దొంగతనాలు, వాహన దొంగతనాలు, చైన్ స్నాచింగ్ ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ ఆదేశించారు. దొంగతనం జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలను సేకరించాలని, అవసరమైన సందర్భాల్లో క్లూస్ టీమ్ సహాయంతో సాంకేతిక ఆధారాలను సేకరించి దర్యాప్తును వేగవంతం చేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పోలీసుల గస్తీని మరింత బలోపేతం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల కదలికలపై నిఘా పెంచాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని విస్తృతం చేయడంతో పాటు, నేరాల నియంత్రణలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు .ప్రజలు ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, లింకులు, అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా +శీశ్రీనవల ఎశీబతీలోపు 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని లేదా చీజ౯ా పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. సకాలంలో సమాచారం అందిస్తే మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రతిరోజూ సాయంత్రం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని ఎస్పీ ఆదేశించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ఫేక్ నెంబర్ ప్లేట్లు, నెంబర్ ప్లేట్ మార్పులు, అనుమానాస్పద వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంత్లీ క్రైమ్ రివ్యూ సమావేశం అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పోలీసు ప్రధాన కార్యాలయంలోని పోలీసు వాహనాలను స్వయంగా తనిఖీ చేశారు. వాహనాల కండిషన్, మెయింటెనెన్స్, రికార్డులు, అత్యవసర విధుల్లో వినియోగానికి సిద్ధంగా ఉన్నాయా లేదా అనే అంశాలను పరిశీలించారు. పోలీస్ వాహనాలను ఎల్లప్పుడూ మంచి స్థితిలో ఉంచాలని, అత్యవసర పరిస్థితుల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వెంటనే విధుల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాహనాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు నేరాలను తగ్గించడం, బాధితులకు న్యాయం అందించడం, ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. పోలీస్ అధికారులు తమ పరిధిలోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, ముందస్తు చర్యల ద్వారా నేరాలను అరికట్టే విధంగా పనిచేయాలని సూచించారు. ఈ నెలవారీ నేర సమీక్షా సమావేశంలో భైంసా ఏఎస్పీ సాయి కిరణ్, ఐపీఎస్, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్లు గోవర్ధన్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, కృష్ణ, రవీందర్ నాయక్, సమ్మయ్య, సాయి కుమార్, దీపక్, ఆర్ఐ అడ్మిన్ రామ్ నిరంజన్, శేఖర్, అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# మాసాయిపేట గ్రామంలో పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మసాయిపేట గ్రామంలో ఎండీ చిన్న బాబు గుండెపోటుతో మృతి చెందడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ అనిత చిన్న బాబు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా అదే గ్రామానికి చెందిన కళ్లెం హరిబాబు అనారోగ్యంతో మృతి చెందడంతో, బీర్ల అనిత ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి, ఆ కుటుంబానికి అండగా నిలిచారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం, కష్టాల్లో ఉన్న ప్రజలకు భరోసా కల్పించడం బీర్ల ఫౌండేషన్ లక్ష్యమని ఈ సందర్భంగా అనిత తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములుగా ఉంటూ, అవసరమైన సహాయ సహకారాలను అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని ఆమె పేర్కొన్నారు.





## మేము సైతం జైళ్లకు సిద్ధమే రోడ్డెక్కిన కార్మిక కర్షక లోకం మోడీ విధానాలను ప్రతికటిద్దాం

### దేశ సౌరోభమ అధికారాన్ని కాపాడుకుందాం

### జైల్ బరో కార్యక్రమంలో ములకలపల్లి రాములు



కోదాడ, ఆగస్టు 10 (మీడియా టుడే)–: క్విట్ ఇండియా స్ఫూర్తితో విదేశీ స్వదేశీ కార్పొరేట్ సంస్థలు భారత వ్యవసాయ రంగం నుండి తప్పుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు అన్నారు సోమవారం అఖిల భారత పిలుపులో భాగంగా కోదాడ పట్టణంలో జైలవరో కార్యక్రమాన్ని నిర్వహించారు స్థానిక సుందరయ్య భవనం నుండి ప్రదర్శన బయలుదేరి అనంతరం రంగా థియేటర్ సెంటర్లో రాస్తారో చేయటం జరిగింది ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి భారతదేశ సంపదను స్వదేశీ విదేశీ గుత్త పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పగిస్తున్నారని ఆయన విమర్శించారు కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలు తీసుకొచ్చారని ఆయన విమర్శించారు క్విట్ ఇండియా స్ఫూర్తితో వేలాదిమంది కార్మికులు కర్షకులు రోడ్డెక్కి తన హక్కుల కోసం నినదించారని వారన్నారు పార్లమెంట్లో తన మంది బలాన్ని ఉపయోగించి నాడు ప్రజలు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి ప్రజా వ్యతిరేకమైన పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు వామ పక్షాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి విబిజీ రాంజీ పథకాన్ని తీసుకొచ్చి పేదల కంట్లో మట్టి కొట్టాడని ఆయన విమర్శించారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో తీసుకొచ్చిన విద్యుత్ సవరణ బిల్లును విత్తన చట్టని రద్దుచేసి భారత వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఆయన అన్నారు అనంతరం రాజీవ్ చౌరస్తాలో వస్తారోకో చేసిన సిపిఎం నాయకులను కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి టౌన్ పోలీస్ స్టేషన్ తరలించి కేసు నమోదు చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మేదరమట్ల వెంకటేశ్వరరావు సిఐటియు జిల్లా అధ్యక్షులు కోటగిరి వెంకటనారాయణ రైతు సంఘం నాయకులు బుర్రి శ్రీరాములు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు రైతు సంఘం నాయకులు షేక్ సైదా మహిళా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు జూలకంటి విజయలక్ష్మి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సోంపం రాధాకృష్ణ సిఐటియు నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు నందిగామ సైదులు రైతు సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నాగటి రాములు రామారావు రాముడు సత్తిరెడ్డి శరబందరెడ్డి సోంపంగు జానయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి షేక్ హుస్సేన్ రైతు సంఘం రైతు సంఘం నాయకులు రాపోలు సూర్యనారాయణ జుట్టు కొండ వీరయ్య తదితరులు పాల్గొన్నారు




## గ్రామ స్థాయిలో ఎస్సీ సెల్‌ను బలోపేతం చేయాలి

### సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### -ఎమ్మెల్యే కవ్వంపల్లి



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 10 :** గ్రామస్థాయిలో ఎస్సీ సెల్ ను బలోపేతం చేయాలని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ గార్డెన్స్ లోగల టీఎన్జీవో హాల్లో సోమవారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్‌ను గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పాటుపడాలన్నారు. ప్రతి ఒక్కరూ ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికిఅనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఎస్సీ సెల్ నాయకులు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఎస్సీ సెల్ కమిటీలను మరింత చురుకుగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కోఆర్డినేట్ డాక్టర్ సిద్ధార్థ్ హితాంబ్రే తోపాటు ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్,జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, ఎస్సీ సెల్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.సమావేశానికి ముందు డాక్టర్ కవ్వంపల్లి కి ఘన స్వాగతం లభించింది. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కొమరం భీం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులకు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సమావేశ స్థలి వరకు ర్యాలీ నిర్వహించారు.

## మోడీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

### రైతు, వ్యవసాయ కార్మిక,కార్మిక హక్కుల పరిరక్షణకు ఐక్య పోరాటాలు

### రామన్నపేటలో జైలు భరో సందర్భంగా రాస్తారోకో -- నాయకుల అరెస్ట్




**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు10:రామన్నపేట, ప్రతినిధి** రామన్నపేటకేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక, రైతు--వ్యవసాయ కార్మిక--కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రైతు సంఘం,వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం రామన్నపేట మండల కేంద్రంలో జైలు భరో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షుడు గొరిగే సోములు మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతులు,వ్యవసాయ , పేదలు,సామాన్య ప్రజల ప్రయోజనాలను విస్మరించి కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, వ్యవసాయ రంగంలో సంక్షోభం పెరుగుతున్నప్పటికీ రైతుల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. రైతులకు రుణభారం తగ్గించి,పంటలకు సమగ్ర మద్దతు కల్పించాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కార్మికులకు ఏడాది పొడవునా ఉపాధి కల్పించే విధంగా ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాలని, పని దినాలు పెంచడంతో పాటు కూలి రేట్లు పెంచాలని వారు డిమాండ్ చేశారు. పేదలకు ఉపాధి, ఆహారం,ఇళ్లు, విద్య,వైద్యం వంటి మౌలిక సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని గుర్తుచేశారు.కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను బలహీనపరిచి కార్మికుల హక్కులను హరించే విధానాలను అవలంబిస్తోందని వారు ఆరోపించారు.కార్మికులకు కనీస వేతనాలు,ఉద్యోగ భద్రత,సామాజిక భద్రత కల్పించాలని, కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు.దేశ సంపదను సృష్టిస్తున్న రైతులు, వ్యవసాయ కార్మికులు,కార్మికుల ప్రయోజనాలను పక్కనపెట్టి కొద్దిమంది కార్పొరేట్ సంస్థలకు ప్రభుత్వ విధానాలు అనుకూలంగా మారుతున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న వారిపై నిర్బంధాలు, అరెస్టులతో ఉద్యమాలను అణచివేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు.జైలు భరో కార్యక్రమంలో భాగంగా శాంతియుతంగా రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేసి రామన్నపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులను నాయకులు తీవ్రంగా ఖండించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమాలను అణచివేయడం ద్వారా ప్రజల గొంతును నొక్కలేరని స్పష్టం చేశారు.రైతులు,వ్యవసాయ కార్మికులు,కార్మికులు ఐక్యంగా పోరాడి కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ప్రజల హక్కుల సాధన కోసం భవిష్యత్తులో మరింత ఉధృతంగా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిని ఆనంద్,వ్యవసాయ కార్మిక సంఘం మడల కార్యదర్శి కందుల హనుమతు, సీఐటీయ నాయకులు నకిరకంటి రాము,నాయకులు కల్లూరి నగేష్,మేడబోయిన శ్రీనివాస్, అవనగంటి నగేష్,బావండ్లపల్లి బాలరాజు, మునికుంట్ల లెనిన్,మేడి గణేష్, అప్పం సురేందర్,తాళ్లపల్లి జితేందర్,నాగటి లక్ష్మణ్, శానగొండ వెంకటేశ్వర్లు,బండెల బిక్షం, బుడ్డ ప్రసాద్,పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఈత సరదా.. రెండు కుటుంబాల్లో తీరని విషాదం

### - నీట మునిగి ఇద్దరు చిన్నారుల మృతి.. కుభీర్‌లో విషాదఛాయలు

### - చెరువులో ఈతకు వెళ్లి అనంతలోకాలకు.. కన్నీరుమున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు





**కుభీర్ ఆగస్టు 10 మీడియా టుడే జిల్లా ప్రతినిధి:** కుభీర్ మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ఇద్దరు చిన్నారులు నీట మునిగి మృత్యువాత పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. కళ్లముందే ఆడుకుంటూ తిరిగిన చిన్నారులు ఇక లేరన్న వార్తతో వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఈ ఘటనతో కుభీర్ మండల కేంద్రంలో విషాదఛాయలు అలుముకున్నాయి .స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కుభీర్ మండల కేంద్రానికి చెందిన సోఫియాన్ (10), గణేష్ (13) సోమవారం సరదాగా ఈత కొట్టేందుకు డోడర్నా చెరువు వద్దకు వెళ్లారు. వీరితో పాటు మరో బాలుడు కూడా ఉన్నట్లు సమాచారం. అతను ఒడ్డున ఉండగా సోఫియాన్, గణేష్ ఈత కోసం నీటిలోకి దిగారు. ఈత కొడుతున్న సమయంలో అనూహ్యంగా ఇద్దరూ నీటిలో మునిగిపోయారు.చిన్నారులు నీటిలో కనిపించకపోవడంతో అక్కడ ఉన్న వారు వెంటనే అప్రమత్తమై గాలింపు చేపట్టారు. స్థానికులు తీవ్రంగా శ్రమించి ఇద్దరు బాలురను నీటి నుంచి బయటకు తీశారు. అయితే అప్పటికే సోఫియాన్ మృతి చెందినట్లు గుర్తించారు. గణేష్‌ను వెంటనే చికిత్స నిమిత్తం బైంసా ఏరియా ఆస్పత్రికి తరలించారు. వైద్యులు చికిత్స అందించినప్పటికీ పరిస్థితి విషమించడంతో గణేష్ కూడా మృతి కూడా మృతి చెందడు.ఇద్దరు చిన్నారుల మృతితో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. ఎంతో అల్లారుముద్దుగా పెంచుకున్న పిల్లలు ఇక తిరిగి రారని తెలిసి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. చిన్నారుల మృతదేహాలను చూసి కుటుంబ సభ్యుల ఆవేదన స్థానికులను సైతం కలచివేసింది.చిన్నారుల మృతితో విషాదంలో కుభీర్ఎప్పుడూ చిన్నారుల ఆటపాటలతో సందడిగా కనిపించే కుభీర్‌లో ఈ ఘటనతో ఒక్కసారిగా విషాద వాతావరణం నెలకొంది. చిన్న వయసులోనే ఇద్దరు బాలురు మృతి చెందడం స్థానికులను తీవ్రంగా కలచివేసింది. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నట్లు సమాచారం. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్, మతతత్వ విధానాలపై రణభేరి

### ఖమ్మం లో విజయవంతమైన 'జైల్ భరో - భారీ ప్రదర్శన, స్వచ్ఛంద అరెస్టులు

### లేబర్ కోడ్‌లు, విద్యుత్ సవరణ బిల్లును రద్దు చేయాలని డిమాండ్

### కార్మికులు, రైతుల హక్కులను హరిస్తున్న కేంద్రంపై అఖిలపక్షం ఫైర్

### ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు భారీ ర్యాలీ,ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద రాస్తారోకో



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి** ఖమ్మం : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల, మతతత్వ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లాలో 'జైల్ భరో' కార్యక్రమం విజయవంతమైంది. అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు, సంయుక్త కిసాన్ మోర్చా, వ్యవసాయ కార్మిక సంఘాల ఉమ్మడి ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మంలో భారీ ఆందోళన చేపట్టారు. పరిషత్ సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ ప్రదర్శన టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. అనంతరం ఇల్లందు క్రాస్ రోడ్ వద్ద ఆందోళనకారులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నిరసన తెలుపుతున్న నాయకులను పోలీసులు అరెస్టు చేయగా, కార్మికులు, రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా అరెస్టులు అయ్యారు. అనంతరం జరిగిన సభలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బీజేపీ ప్రభుత్వం దుందుడుకుగా అమలు చేస్తున్న నయా ఉదారవాద సంస్కరణలతో దేశంలోని కార్మిక, కర్షక రంగాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక హక్కులకు కేంద్రం పాతర...'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' పేరుతో పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చేందుకు ఏళ్లుగా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తీసుకురావడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు. పనివేళలను 8 గంటల నుంచి 12 గంటలకు పెంచడం, సమ్మె హక్కును కాలరాయడం దారుణమన్నారు. 300 మంది లోపు ఉద్యోగులున్న కంపెనీల్లో యాజమాన్యాలు ఎప్పుడైనా ఉద్యోగులను తొలగించేలా"హైర్ అండ్ ఫైర్" విధానాన్ని తీసుకురావడం ద్వారా కార్మికుల ఉద్యోగ భద్రతను గాలికి వదిలేశారని విమర్శించారు. లేబర్ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.అమెరికా, బ్రిటన్, న్యూజిలాండ్ వంటి దేశాలతో చేసుకుంటున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వల్ల స్థానిక రైతులు దివాళా తీస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల నుంచి జీరో సుంకంతో వ్యవసాయ ఉత్పత్తులు దిగుమతి అవుతుండటంతో దేశీయ ఉత్పత్తులకు ధర లేకుండా పోయిందన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర ఇస్తామని చెప్పిన బీజేపీ.. ఇప్పుడు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. వెంటనే ఎంఎస్పీ చట్టం చేయాలని, రుణ విమోచన చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ చట్టంలోని మహాత్మా గాంధీ పేరును తొలగించి, దానిని"వికసిత్ భారత్ గ్రామ్ జీ (విబీ గ్రామ)"గా మార్చడమే కాకుండా, అందులో రాష్ట్రాల వాటాను 10 శాతం నుంచి 40 శాతానికి పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అలాగే, అంత్యోదయ అన్న యోజన పథకం కింద ప్రతి పేద కుటుంబానికి ఇస్తున్న 35 కిలోల బియ్యాన్ని రద్దు చేసి, మనిషికి 7 కిలోల చొప్పున మాత్రమే ఇచ్చేలా ఆహార భద్రతా చట్టానికి చేస్తున్న సవరణలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదే విధంగా పార్లమెంటు ఆమోదించిన"2025 విద్యుత్ సవరణ బిల్లు" ద్వారా రాష్ట్రాల హక్కులను కేంద్రం హరిస్తోందని నాయకులు ఆరోపించారు. ఉత్పత్తి,సరఫరా, పంపిణీ అంతా కేంద్రమే చూసుకునేలా, స్మార్ట్ మీటర్లు పెట్టి ముందుగానే చార్జీలు వసూలు చేసేలా ఈ చట్టం ఉందన్నారు. క్రాస్ సబ్సిడీని రద్దు చేయడం వల్ల ఉచిత విద్యుత్‌కు మంగళం పాడే ప్రమాదం ఉందన్నారు.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 'రైతు డిస్కం' పై కూడా నాయకులు అనుమానాలు వ్యక్తం చేశారు. సరైన బడ్జెట్ కేటాయింపులు లేకుండా దీనిని ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్తులో వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించడం లేదా చార్జీలు వసూలు చేసే ప్రమాదం ఉందన్నారు. ఇది క్రమేపీ విద్యుత్ రంగ ప్రైవేటీకరణకుదారితీస్తుందని హెచ్చరించారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలి.ఈ కార్యక్రమంలో సీపీఎం రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, సీపీఐ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు, సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా నాయకులు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, బీఆర్ఎస్ నాయకులు పగడాల నాగరాజు, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి తదితరులు ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో కళ్యాణం వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, సి.వై.పుల్లయ్య, జి.రామయ్య, సింగు నరసింహారావు, తోట రామాంజనేయులు, యర్రా శ్రీనివాస్, మెరుగు సత్యనారాయణ, బోంతు రాంబాబు, మాదినేని రమేష్, వై.విక్రమ్, గోవిందరావు, వెంకన్న, నరాల నరేష్, ఆవుల అశోక్, బీఆర్టీయూ నాయకులు పాషా, దండ జ్యోతి రెడ్డి, తొట్టి కొమరయ్య, రాంబాబు, లక్ష్మీనారాయణలతో పాటు మహిళా సంఘాల నాయకులు శిరోమణి, బండి పద్మ, పి.రమ్య, షకీనా, మోటే కుమార్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.



మీడియా టుడే

మంగళవారం,ఆగస్టు 11, 2026

## కోలూరులో వేగంగా బియ్యం పంపిణీ

తానూర్ మండలంలోని కోలూరులో చౌకధరల దుకాణంలో ప్రభుత్వ బియ్యం పంపిణీ వేగంగా సాగుతోంది,లబ్ధిదారుల సౌలభ్యం కోసం ఒకేసారి మూడు నెలల కోటా బియ్యాన్ని అందజేస్తున్నట్లు డీలర్ శంకర్ కులకర్ణి తెలిపారు, అర్హులైన వారందరూ దుకాణానికి వచ్చి సరుకులు తీసుకోవాలని ఆయన కోరారు

## సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా ఆత్మకూరు(ఎం) మండలానికి విచ్చేస్తున్న ప్రచార జాత

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు 10/మీడియా టుడే:**

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను నిరసిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో ఆగస్టు 10,11 తేదీలలో ప్రచార జాతలో భాగంగా నేడు(11వ తేదీన)ఆత్మకూరు(ఎం) మండలానికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రచార జాత కార్యక్రమంలో పాల్గొని రాయిపల్లి వద్ద స్వాగతం పలికి ఆత్మకూరు(ఎం), కొరటికల్, పల్లెపాడు మండలంలో గల చివర గ్రామాలైన పోతిరెడ్డిపల్లి స్టేజి వరకు ప్రచార జాతతో కలిసి వారికి వీడ్కోలు పలుకుదాము. ఈ కార్యక్రమంలో మండల కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో బైకుల ర్యాలీలో పాల్గొనాలని కోరుతున్నామని ఆత్మకూరు(ఎం)మండల భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)మండల సమితి కోరుతున్నారు.




## స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను భారత్ తక్షణమే ఉపసంహరించుకోవాలి

**4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి**

**రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి రాజయ్య**

**ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ జనార్ధన్**

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**




అమెరికాతో ఒప్పందం చేసుకున్న భారత వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని నాశనం చేసే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను తక్షణమే ఉపసంహరించుకోవాలని రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర నాయకులు కొల్లూరి రాజయ్య, ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.జనార్ధన్ లు బీ జే పీ కేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సంయుక్త కిసాన్ మోర్చ(ఎస్ కే ఎం),భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐ ఎఫ్ టి యు)ల ఆధ్వర్యంలో అమెరికాతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంను వెంటనే రద్దు చేసుకోవాలని,4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్ర బీ జే పీ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ భువనగిరి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు పెద్ద ఎత్తున నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా,రాజయ్య, జనార్ధన్ లు మాట్లాడుతూ ప్రజల ప్రయోజనాల కోసం,ఈ దేశ అభివృద్ధి కోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బీ జే పీ ఏమాత్రం ఆలోచించకుండా పూర్తిగా బడా కార్పోరేట్ సంస్థలకు ముఖ్యంగా అమెరికా తో లాలూచిపడి దేశానికి,దేశ ప్రజలకు తీవ్ర ద్రోహానికి ఒడిగడుతుందని ఆరోపించారు.భారత్ లో ప్రజలు,రైతాంగం పండించిన వివిధ రకాల పంటలను,ఆహార పదార్థాలను అనేక రకాల వస్తువులను దేశంలో కొనే దిక్కు,ఎగుమతి చేసుకునే అవకాశం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందం వల్ల కోల్పోతామని,సర్వం విదేశీ ముఖ్యంగా,అమెరికా, ఇతర దేశాల నుండి దిగుమతి అయ్యే వస్తువులపైననే ఆధారపడాల్సిన దుర్మార్గమైన దుస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశ కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సుమారు 44 కార్మిక చట్టాలను,హక్కులను రద్దుచేసి 4 లేబర్ కోడ్ లుగా ముందుకు తెచ్చి,కార్మికులను యాజమాన్యాలు నిరంతర శ్రమ దోపిడీకి గురిచేస్తారని, ఈ కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని దేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులు పోరాడినప్పటికీ కేంద్ర బీ జే పీ ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని,కార్మికుల న్యాయమైన పోరాటాలను గుర్తించకుండా చులకనగా చూసిందని విమర్శించారు. రైతులకు కనీస మద్దతు ధరను చెల్లించాలని వ్యవసాయ శాస్త్ర వేత్త స్వామి నాథన్ కమిషన్ చాలా స్పష్టంగా చెప్పినప్పటికీ వినకుండా,నేడు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు చెల్లించకపోగ,రైతాంగాన్ని,వ్యవసాయ రంగాన్ని స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పేరుతో బలహీనపర్చాలని చూస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జక్క దయాకర్ రెడ్డి, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మామిడాల బాల మల్లేష్, రైతు సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పల్లె మల్లారెడ్డి, రైతు సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పుల కొమురయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా సహాసయ కార్యదర్శి తమ్మడి అంజయ్య,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చిర బోయిన రాజయ్య, జిల్లా నాయకులు చిర బోయిన కొమురయ్య, పీ డీ ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.ఉదయ్, ఐ ఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ఊరడి రామచంద్రు, తెలంగాణ రైతు కూలీ సంఘం నాయకులు ఇప్ప రామకృష్ణ, ఏనుగుల విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## జెండా ప్రతి ఇంటిపై ఎగరాలి

### దేశభక్తి ప్రతి గుండెలో వెలగాలి



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పాలడుగు గ్రామంలో ఘనంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం.భారతమాత పట్ల అచంచలమైన గౌరవంతో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ "హర్ ఘర్ తిరంగా" పిలుపును స్ఫూర్తిగా తీసుకొని, బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఇంటిపై జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం గ్రామంలో ఇంటింటికీ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. "దేశం ముందు -- పార్టీ తరువాత... జాతీయ జెండా ముందు మనమంతా సమానం"అనే స్ఫూర్తితో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయడం, ప్రతి గుండెలో దేశభక్తి జ్యోతిని వెలిగించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తిరంగా కో-కన్వీనర్ భయ్యాని చంద్రశేఖర్, మండల ప్రభారి గౌరు శ్రీనివాస్,మండల నాయకులు కడమంచి సైదులు, నాయిని ఉపేందర్, ఆల్ల శివప్రసాద్ మరియు వివిధ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మరకత లింగ సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి ప్రాంతంలోని చందిప్ప గ్రామంలో కొలువై ఉన్న ప్రముఖ ప్రాచీన శైవ క్షేత్రం శ్రీ మరకత లింగ సోమేశ్వర స్వామి ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న బీర్ల అయిలయ్యకి ఆలయ అర్చకులు, సిబ్బంది సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించి, ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని స్వామివారిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రాచీన శైవ సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన మరకత లింగ సోమేశ్వర స్వామి ఆలయ విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాధాన్యత గురించి ఆలయ అర్చకులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై కూడా వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను బీర్ల అయిలయ్యకి, కుటుంబ సభ్యులకు అందజేసి ఆశీర్వదించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి.బీర్ల అయిలయ్య వెంట కుటుంబ సభ్యులు, ఆలయ అర్చకులు, నిర్వాహకులు, స్థానిక ప్రజలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల కోసం నిరంతరం పోరాడాలి

### -దరిపల్లి ప్రవీణ్ కుమార్

**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**

క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ శ్రేణులు పునరంకితం కావాలి. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల స్ఫూర్తితో ప్రజల కోసం నిరంతరం పోరాడాలి. రేవంత్ రెడ్డి -- మహేష్ కుమార్ గౌడ్ -- మిద్దెల జితేందర్ సూచనలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టమైన క్విట్ ఇండియా ఉద్యమం స్ఫూర్తితో నేటి తరం ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కృషి చేయాలని దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. 1942 ఆగస్టు 9న మహాత్మా గాంధీజీ ఇచ్చిన "క్విట్ ఇండియా" పిలుపుతో దేశవ్యాప్తంగా ప్రజలు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారని, "చేయండి లేదా చావండి" అనే నినాదంతో వేలాది మంది స్వాతంత్ర్య సమరయోధులు దేశం కోసం త్యాగాలు చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనకు స్వాతంత్ర్యం లభించిందని, వారి ఆశయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ సూచనలు, పిలుపుల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ప్రజల్లో స్వాతంత్ర్య ఉద్యమ చరిత్ర, రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్య హక్కులపై విస్తృతంగా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమం కేవలం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం మాత్రమే కాదని, దేశ ప్రజల ఐక్యత, త్యాగం, ధైర్యం, పోరాట స్ఫూర్తికి ప్రతీక అని అన్నారు. నేటి యువత స్వాతంత్ర్య సమర చరిత్రను తెలుసుకుని దేశ ఐక్యత, సామాజిక సమానత్వం, రాజ్యాంగ పరిరక్షణ కోసం ముందుకు రావాలని కోరారు. అణగారిన వర్గాలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ



చారిత్రకంగా చేసిన పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ ప్రజల కోసం, ప్రజాస్వామ్యం కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం నిరంతరం పనిచేయడమే వారికి అందించే నిజమైన నివాళి అని దరిపల్లి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తి చిరస్థాయిగా నిలవాలి !ప్రజాస్వామ్యం-- రాజ్యాంగం-- సామాజిక న్యాయం వర్ధిల్లాలి!జై హింద్! వందే మాతరం! అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్ర మంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు దరిపల్లి ప్రవీణ్ కుమార్ తో పాటు వాజిద్,పిట్టల బాలరాజ్, సామల రవీందర్,గుమిడెల్లి రమేష్,అంకం రాజు పాల్గొన్నారు.

## కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు ప్రజావ్యతిరేక విధానాలను కార్మిక వర్గం రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు తిప్పికొట్టాలి

**కనీస వేతనం చట్టాన్ని అమలు చేయాలి -కార్మికులందరికీ 26,000 కనీస వేతనం ఇవ్వాలి**

**సిఐటియు జిల్లా నాయకులు కొల్లూరి ఆంజనేయులు డిమాండ్**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో సోమవారం రోజు జైల్ భరోకార్యక్రమం సందర్భంగా సుమారు గంటసేపు రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాస్తారోకోకు సిఐటియు మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కొల్లూరు ఆంజనేయులు సిఐటియు జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడి దారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు తిప్పి కొట్టాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. అతి ప్రమాదకరంగా రద్దు చేసిన 44 రకాల కార్మిక చట్టాలను పునరుద్ధరించాల నినాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూల కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను మరింత వేగంగా అమలు చేస్తున్నదని ఎందరో పోరాట యోధుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న దేశ స్వాతంత్రాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెడుతున్నారని నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్రం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ పెట్టుబడిదారులకు మతోన్మాదులకు వ్యతిరేకంగా నేడు కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు ప్రజలు ప్రజాతంత్ర వాదులు పోరాడాలని క్విట్ ఇండియా స్ఫూర్తితో భారతదేశాన్ని కాపాడుకోవాలని అన్నారు.వి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని విద్యుత్ సవరణ బిల్లు మరియు ఆహార భద్రత చట్ట సవరణను విరమించుకోవాలని కార్మికులందరికీ కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గోసంగి పరమేశ్వర్ బోగారం వీరస్వామి బైరపాక సర్వయ్య కేసగాళ్ల రవినల్ల కిష్టయ్య మారబోయిన అశోక్ గిరిబోయిన పెద్దులు బోట్ల అరుణ పానుగంటి లక్ష్మీ నరసయ్య బొట్ల మైసయ్య పల్లె మనమ్మ మంగళపల్లి చంద్రకళ గడ్డం అంజయ్య ఎల్లమ్మ చంద్రమ్మ సంజీవ ఆనందు ఉప్పలయ్య నరసింహ యాదమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

## క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి




**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో సోమవారం రోజు పంచాయితీ రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు పైల గణపతి రెడ్డి ఆధ్వర్యంలో జైలు బరో కార్యక్రమం నిర్వహించడం జరిగింది.నాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా స్వాతంత్ర్యం కోసం సాగిన క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో నేడు కార్పొరేట్ పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తుల విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాతంత్రవాదులు పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షుడు గణపతి రెడ్డి పిలుపు నిచ్చారు.ఆత్మకూరు (ఎం)మండల కేంద్రంలో దేశవ్యాప్తంగా జైల్ బరో కార్యక్రమం సందర్భంగా సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఒక గంట సేపు రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ అమలుకు ఫైనల్ రూల్స్‌ను నోటిఫై చేయడం, విద్యుత్ సవరణ బిల్లు--2025, విత్తన చట్టానికి సవరణలు వంటి చర్యలకు పూనుకోవడం ద్వారా పెట్టుబడిదారులకు అనుకూలంగా విధానాలను తీసుకొస్తోందని విమర్శించారు.కార్మికుల శ్రమను మరింతగా దోచుకునేందుకు పని దినాలను పెంచుతూ, రోజువారీ పని సమయాన్ని 8 గంటల నుంచి 12 గంటల వరకు పెంచుకునే విధంగా యజమాన్యాలకు స్వేచ్ఛ ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కార్మికులు దశాబ్దాల తరబడి పోరాడి సాధించుకున్న 8 గంటల పని, సమ్మె హక్కు, కార్మిక సంఘాల హక్కులు, ఉద్యోగ భద్రత వంటి హక్కులను లేబర్ కోడ్స్ ద్వారా కాలరాస్తున్నారని అన్నారు.కార్మిక సంఘాల గుర్తింపు, రిజిస్ట్రేషన్‌పై కఠిన ఆంక్షలు విధించడం ద్వారా కార్మికుల సంఘటిత పోరాటాలను అణచివేయాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. లేబర్ కోడ్స్ అమలైతే తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులను కార్మికవర్గం కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు .అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందని, పీఎఫ్, ఈఎస్ఐ, వెల్ఫేర్ బోర్డులపై కోతలు, ఆంక్షలు విధిస్తోందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ,ఆశా,మధ్యాహ్న భోజన పథకం,ఐకేపీ, వీఏఓలు,ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆరోగ్యశాఖలోని వివిధ స్కీమ్‌లలో పనిచేస్తున్న కోట్లాది మంది కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో ప్రజలు ఉపాధి హామీ పనులపై ఆధారపడుతున్నారని, అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న కఠిన నిర్ణయాల వల్ల ఉపాధి హామీ పథకం నీరుగారిపోతోందని అన్నారు. ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించి, గ్రామీణ పేదలకు సంవత్సరానికి కనీసం 200 రోజుల పని కల్పించాలని డిమాండ్ చేశారు.రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రైతాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర, వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్ పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధానాలను విడనాడి, రైతు, కార్మిక, వ్యవసాయ కూలీల హక్కులను కాపాడే విధానాలను పాలకులు అవలంబించాలని కోరారు. ప్రజా వ్యతిరేక, కార్మిక--రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు, ప్రజాతంత్రవాదులు ఐక్యంగా పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల మండల కన్వీన రూవేముల బిక్షం రైతు సంఘం నాయకులు వి గోపాల్ రెడ్డి నాయని రామ్ రెడ్డి నాయని కృష్ణారెడ్డి రచ్చ గోవర్ధ ను నాయిని యాదిరెడ్డి స్వామి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సంఘ పాక స్వామి వి ఎల్లయ్య గ్రామపంచాయతీ యూనియన నాయకులు సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరెళ్ల కిష్టయ్య జిల్లా కమిటీ సభ్యులు నోముల స్వామి మండల అధ్యక్షులు ఇంద్ర పెల్లి జ్ఞానేశ్వర్ కార్యదర్శి రాగటి శీను సూదగాని రమేష్ తాళ్లపల్లి నరసయ్య చింతల సోమయ్య పోలేపాక నరసింహ కవిత కే లక్ష్మయ్య మేడ యాదయ్య మారెమ్మ భారతమ్మ సాయి నర్సిరెడ్డి మల్లయ్య సంధ్య శ్రీను లలిత యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి**

**మేకపోతుల వెంకటరమణ, బెల్లంకొండ వెంకటేశ్వర్లు**



**ఆలేరు ఆర్సీ, ఆగస్టు10/మీడియా టుడే:**
గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో గీత కార్మికులకు అనేక హామీలను ఇచ్చి నది, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుంది, వెంటనే గీతా కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర సందర్భంగా ఆలేరు మండలం శర్భనాపురం గ్రామంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య బస్సు యాత్ర సభ కల్లు గీత కార్మిక సంఘం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ముందుగా కల్లు గీత కార్మిక సంఘంలో పని చేసి అమరులైన సూదగాని ఎట్టయ్య, బండి బాలరాజు, కోటగిరి మల్లయ్య, సీస బాలరాజు ల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం జరిగిన సభలో రాష్ట్ర అధ్యక్షుడు మేక పోతుల వెంకట రమణ, రాష్ట్ర కార్యదర్శి బెల్లం కొండ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు గీత కార్మికులకు ఇచ్చే పెన్షన్ 4000 లు ఇవ్వాలని, తాటి చెట్టుపై నుండి పడిపోయి చనిపోయిన కార్మికులకు 10 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, కాటమయ్య రక్షణ కవచాలు ప్రతి గీత కార్మికుడికి ఇవ్వాలని, గీత కార్మికుల సంక్షేమానికి బడ్జెట్ లో 5000 వేల కోట్ల రూపాయలు కేటాయించాలి అని, అలాగే నందనంలో ఏర్పాటు చేసిన నీరా ప్రాజెక్టు ను వెంటనే ప్రారంభించాలని , తాటి ఉప ఉత్పత్తులు అయిన తాటి తాండ్ర, పామ్ కోలా, చాక్లెట్ లను ఉత్పత్తి చేయాలని,అలాగే వృత్తిని ఆధునీకరించి పొట్టి వంగడాలు సృష్టించి ప్రమాదాల నివారణకు తోడ్పాటు అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సభలో జిల్లా కార్యదర్శి బోలగాని జయ రాములు, జిల్లా అధ్యక్షుడు రాగేరు కృష్ణయ్య, మండల కార్యదర్శి దూపటి వెంకటేష్,మండల అధ్యక్షుడు కొరకొప్పుల కిష్టయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ మొరిగాడి చంద్ర శేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు సూదగాని సత్య రాజయ్య, మోరీ గాడి రమేశ్, గణగానీ మల్లేష్, దూసరి మురళి, శర్భనాపురం సర్పంచ్ మోగులగాని నర్సయ్య, సంఘం అధ్యక్షుడు గడ్డ మీది సత్తయ్య, సూదగాని పరుష రాములు, గడ్డమీది నరేష్, రామచంద్రం , కోల కృష్ణ,బండి రాములు, మాటూరి కృష్ణ మూర్తి కోటగిరి బాలరాజు, బండి పండరి, చంద్ర గిరి బాలయ్య, బండి రాజు,కారే రాజు, బస్ యాత్ర బృంద సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయంగా కలిసిన చేబర్తి పూర్వ విద్యార్థులు విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు ఘన స్వాగతం

**పాత అనుభవాలు నెమరువేసుకున్న పూర్వ విద్యార్థులు**

**ఆటపాటలతో సందడిగా సాగిన సమ్మేళనం**

**మదన దుర్గమ్మ ఆలయం వద్ద వేడుకలు ఉపాధ్యాయులతో కలిసి ఫోటోలు**



**మర్కూక్ ఆగష్టు 10మీడియా టూ డే**
పాఠశాలను వీడిన నాటి నుండి నేటి వరకు వివిధ రంగాల్లో స్థిరపడిన విషయాలను నెమరేసుకున్న పూర్వ విద్యార్థులు. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం చేబర్తి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-2010విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు జగదేవపూర్ సమీపంలోని మదన దుర్గమ్మ దేవాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కలుసుకున్నారు.16 ఏళ్ల తర్వాత అప్పుడు విద్యా బోధన చేసిన ఉపాధ్యాయులువెంకటేశం,కనకరావు,భూపతిరెడ్డి,వెంకటేశం లు వారి వద్ద విద్యాబుద్ధులు నేర్చుకున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి తీపి గుర్తులను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు.మిత్రులందరూ తమ పాత అనుభవాలను నెమర్మేస్కున్నారు.వారి అనుభవాలూ ఒకరినొకరు పంచుకున్నారు. అందరూ ఇలా కావడం తో సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం అందరు కలిసి ఫోటోలు దిగారు. ఆట పాటలతో ఆనందంగా గడిపారు.

## 23 న నర్సింహా పురంలో. ముత్యాలమ్మ పండుగ. గ్రామ కుల పెద్దల. ఏకగ్రీవ తీర్మానం

**మునగాల ఆగస్టు 10 మీడియా టుడే-:**



మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో. ఈ నెల 23 న ముత్యాలమ్మ పండుగ నిర్వహించాలని. గ్రామ పెద్దలు కుల పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు యువత. గ్రామ పాలక వర్గ సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు. గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆ రోజు ఏకాదశి. మంచి రోజు కావడంతో. అదే రోజు పండుగ నిర్వహించాలని. నిర్ణయించినట్లు పేర్కొన్నారు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని. ప్రశాంత వాతావరణంలో. పండుగను జరుపుకోవాలని . పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ప్రజా ప్రతినిధులు కుల పెద్దలు. పాలక వర్గ సభ్యులు. బొమ్మ చిన్న వెంకన్న . కారంగుల సైదులు. ఉప సర్పంచ్ రెడ్డబోయిన ప్రశాంత్.కేశగాని వెంకన్న . షేక్ అజీజ్ మియా.అల్లి కనకారావు. వీరబోయిన వెంకన్న. రామయ్య. పుల్లూరి ఆదినారాయణ. తోకల లక్ష్మయ్య.రేవూరి బాబు. మీసాల రామ్మూర్తి . కిన్నెర హరీష్. బాలు . మనోజ్ శ్రీను వీరాస్వామి. నాగరాజు. వెంకటేశ్వర్లు .వెంకయ్య. వినోద్. రామయ్య . తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేటలో రామయ్య తలంబ్రాల పంపిణి

**భద్రాచల తలంబ్రాలు మహిమాన్వితమైనవి: ఎస్.ఐ దామోదర్**

**రామకోటి రామరాజు సేవకు ఆలయ ఘన సన్మానం-భద్రాచల తలంబ్రాలు అందుకోవడం అదృష్టమన్న భక్తులు**



**గజ్వేల్ ఆగష్టు 10మీడియా టూ డే**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భద్రాచల రామయ్య కల్యాణ ముత్యాల తలంబ్రాల పంపిణి చేస్తు సోమవారం నాడు సిద్దిపేట మార్కండేయ దేవాలయానికి చేరుకున్నాయి. సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భక్తులచే భజన చేయించి దేవాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అనంతరం తలంబ్రాల పవిత్రత, వాటి విశిష్టత తెలియజేసి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయ్య కళ్యాణానికి ఈ సంవత్సరం 300కిలోల గోటి తలంబ్రాలు అందించమన్నారు. సిద్దిపేట గ్రామం నుండి పెద్ద ఎత్తున గోటి తలంబ్రాలు ఒలిచి అందించారని తెలిపారు. భద్రాచలం నుండి 100కిలోల ముత్యాల తలంబ్రాలు భక్తుల కోసం తీసుకొచ్చానన్నారు. అనంతరం ఎస్.ఐ దామోదర్ పాల్గొని మాట్లాడుతూ రామయ్య తలంబ్రాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. భక్తులు భద్రాచలం వెళ్ళలేకున్న వీరి గోటి తలంబ్రాలు వెళ్లాయి, ఇప్పుడు ముత్యాల తలంబ్రాలు తిరిగి ఆదుకోవడం అదృష్టంగా ఉందన్నారు. రామకోటి రామరాజు కృషి, పట్టుదల గొప్పదని ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామకోటి బృందం సభ్యులు, పద్మశాలి సంఘం అధ్యక్షులు కాముని మురళి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు పెందోటి శ్రీనివాస్ చారి, బైరి మురళి, బాలరాజ్ భక్తులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జైల్ భరో

**త్రిపురారం: ఆగస్టు 10 మీడియా టుడే ( నల్లగొండ జిల్లా బ్యూరో )**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో త్రిపురారం మండల కేంద్రంలో జైల్ భరో, ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేపల్లి వరలక్ష్మి, కేవీపీ జిల్లా సహాయ కార్యదర్శి దైద శ్రీను మాట్లాడుతూ.. రైతులకు గిట్టుబాటు ధర, ఎరువులు, వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీలు, ప్రతి కుటుంబానికి రూ.10 లక్షలు ఇస్తామన్న హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయలేదని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి సామాన్య ప్రజలపై భారాన్ని మోపుతున్నారని అన్నారు.కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి కనీస వేతనాల అమలును విస్మరిస్తున్నారని, ఉపాధి హామీ పథకానికి నిధులు తగ్గించి కూలీలకు సకాలంలో వేతనాలు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని వారు విమర్శించారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొప్పు వెంకన్న, గోవుల యుద్ధయ్య, చందనబోయిన రామచంద్రు, సీఐటీయూ మండల కన్వీనర్ నల్గొండ నర్సిరెడ్డి, ఐద్వా నాయకురాలు దైద జానకమ్మ, పుష్పలత, మదుపు నాగయ్య, మావిడి నాగయ్య, రామకృష్ణ, మేకల సైదులు,



మేకల వెంకన్న, లింగయ్య, వీరారెడ్డి, ముత్తమ్మ, బైరం శ్రీను, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్

**నిజామాబాద్ ( మీడియా టుడే ) ఆగస్ట్ 10...**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను కలెక్టర్ భవేష్ మిశ్రా,అదనపు కలెక్టర్ వి.భుజంగరావు సోమవారం సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు.ఈవీఎం గోడౌన్ సీళ్లను,పోలీసు బందోబస్తును పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు బాలరాజు, సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శంకర్ తదితరులు ఉన్నారు.

## ఆరుతడి పంటల సాగుకు రైతులు ప్రాధాన్యత నివ్వాలి : జెడ్పి సిఈఓ శిరీష



**నడిగూడెం, ఆగస్టు 10(మీడియా టుడే)-:**
ఏల్ నినో ప్రభావంతో వర్షాబావ పరిస్థితులు అనుకూలంగా లేనందున ఆరుతడి పంటలు సాగు చేయాలని జడ్పీ సీఈవో శిరీష కోరారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో రైతులతో మాట- పంట మార్పిడికి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగర్ కాలువ ద్వారా సాగు నీరు వచ్చే పరిస్థితి లేనందున వరి పంటను సాగు చేసి రైతులు నష్టపోవద్దని ప్రభుత్వం రైతులకు పంట సాగుపై అవగాహన కల్పిస్తుంది అన్నారు.రైతులు వరికి బదులుగా ఇతర ప్రత్యామ్నాయ ఆరుతడి పంటలైన మినుములు, బొబ్బర్లు ఉలువలు, కూరగాయ పంటలను సాగు చేయాలని కోరారు.ఆయిల్ పాంపై పంటను సాగు చేయుటకు రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని,ఆయిల్ ఫామ్ పంట సాగుతో రైతులకు అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందన్నారు.ఆరుతడి పంటలు సాగు చేయాలనుకునే రైతులకు ప్రభుత్వం విత్తనాలను అందజేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ, మండల ప్రత్యేక అధికారి దామోదర్ రెడ్డి,ఎంపీడీవో మల్సూర్ నాయక్,సర్పంచ్ దున్నా శ్రీనివాస్,ఏఈఓ వెంకటరెడ్డి,జిపిఓ కోటయ్య, రైతులు పందిరి వెంకటరెడ్డి, వేపూరి సుదీర్ కుమార్, కాసాని వెంకన్న,ఎలకా రామిరెడ్డి,దేవరంగుల నాగభూషణం,ఎలకా సంజీవరెడ్డి,బోళ్ళ సీతారామరెడ్డి,శ్రీరాముల శ్రీనివాస్,మల్లికంటి శ్రీహరి,కాటేబోయిన సోమయ్య,గుండు రమేష్, మేకల శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో బీఆర్ఎస్ బీజేపీ నేతలకు ముందస్తు అదుపు

**త్రిపురారం: ఆగస్టు 10 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో)**



ముఖ్యమంత్రి నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ పర్యటన నేపథ్యంలో త్రిపురారం పోలీసులు బీఆర్ఎస్, బీజేపీ నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. నాగార్జునసాగర్‌లో నిర్వహించనున్న వర్ష యాగానికి సీఎం హాజరుకానున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.సీఎం పర్యటన సందర్భంగా నిరసనలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించే అవకాశం ఉందన్న నేపథ్యంలో పలువురు ప్రతిపక్ష పార్టీల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ చర్యలపై బీఆర్ఎస్, బీజేపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో నాగార్జునసాగర్ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి ఆటో యూనియన్లతో ట్రాఫిక్ సీఐ ప్రసాద్



**నిజామాబాదు ఆగష్టు 10 (మీడియా టుడే ప్రతినిధి)**
నిజామాబాద్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను దృష్టిలో పెట్టుకుని ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సీఐ ప్రసాద్ సూచించారు. సోమవారం నిజామాబాద్ ట్రాఫిక్ పోలీస్టేషన్ లో వివిధ ఆటో యూనియన్ల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆటోలను ఇష్టానుసారంగా నిలిపి ట్రాఫిక్ కు అంతరాయం కలిగించవద్దని సూచించారు.డ్రంక్ అండ్ డ్రైవ్కు పాల్పడి ఆటోలు నడపడం ద్వారా ప్రయాణికులు, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు.నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు పోలీసులతోపాటు ఆటో డ్రైవర్లు, వాహనదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.అనంతరం ఆటో డ్రైవర్లతో సీఐ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నిబంధనల అమలులో ఎదురవుతున్న ఇబ్బందులను యూనియన్ ప్రతినిధులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## ఫలహారం బండి ఊరేగింపు రథయాత్ర లో పాల్గొన్న రవికుమార్ యాదవ్

**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 10**



ఆషాఢమాస బోనాల సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ , రాయదుర్గం ,దర్గా గ్రామం మరియు సాయి నగర్ కాలనీ లలో నిర్వహించిన అమ్మవారి ఫలహారం బండి ఊరేగింపు రథయాత్ర లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్.ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ,అలాగే అమ్మవారి దీవెనలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.ఎంతో భక్తి ,శ్రద్ధలతో నిర్వహించే బోనాలు వేడుకలు మరియు ఫలహారం బండి ఊరేగింపు రథయాత్ర లలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో లింగంపల్లి కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్,నరేందర్ ముదిరాజ్

## సెక్యూరిటీ గార్డుల ఔదార్యం

**- మాజీ గార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం**

**మణుగూరు, ఆగష్టు10(మీడియా టుడే):**



మణుగూరు ఏరియాలో పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు మానవత్వాన్ని చాటుకున్నారు. తమతో కలిసి పనిచేసిన మాజీ సెక్యూరిటీ గార్డు అరుణ్ కుమార్ తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.విశ్వాస్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన గార్డులు కలిసి రూ.8,300 ఆర్థిక సహాయాన్ని అరుణ్ కుమార్ కుటుంబానికి అందజేశారు. కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సుధాకర్, రబ్బాని, రామ్ అవతార్,సుధీర్,శ్రీనివాస్,రాజనర్సు, ప్రవీణ్, ఖాసీం, రాజేష్, మోతిలాల్, సంపత్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# “హర్ ఘర్ తిరంగా”
# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరాలి

**త్రివర్ణ పతాకాల పంపిణీ కార్యక్రమంలో**

**అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ...**



**నిజామాబాదు ఆగష్టు 10 (మీడియా టుడే ప్రతినిధి):**
ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తిని చాటాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో సోమవారం నగరంలోని బస్ స్టాండ్ వద్ద త్రివర్ణ పతకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుల పోరాట స్ఫూర్తితో దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి సంవత్సరం “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కేవలం స్వాతంత్ర దినోత్సవం ఒక్కరోజు జెండా ఎగురవేయడమే కాకుండా ఇంటిపై నిత్యం రెపరెపలాడాలన్నారు. అలాగే ఈ నెల 14న జరిగే తిరంగా ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోల్ల లక్ష్మీనారాయణ, పోతన్కర్ లక్ష్మీ నారాయణ, ఫ్లోర్ లీడర్ ప్రమోద్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, ఆగస్టు 10 (మీడియా టుడే):**
నాగార్జునసాగర్ లో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వరుణ యాగం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుందూరు జానారెడ్డి, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, జలాశయాలు, చెరువులు పూర్తిస్థాయిలో నిండి సాగు, తాగునీటి అవసరాలు తీరాలని, రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రతి గ్రామం పచ్చదనంతో కళకళలాడాలని భగవంతుడిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు.

## నాగార్జున సాగర్‌లో ఘనంగా వరుణ యాగం

### తెలంగాణ రైతన్నల సుభిక్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు

**మీడియా టుడే । ఆగస్టు 10నల్లగొండ జిల్లా బ్యూరో:**
తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారాలని, రైతన్నల ముఖాల్లో చిరునవ్వులు వెల్లివిరియాలని, చెరువులు, కుంటలు, వాగులు జలకళతో నిండాలని ఆకాంక్షిస్తూ నాగార్జున సాగర్‌లో వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రైతన్నల సంక్షేమం, రాష్ట్ర సుభిక్షం, పాడిపంటల సమృద్ధి కోసం నిర్వహించిన ఈ పవిత్ర కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దంపతులు, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే శ్రీ కుందూరు జైవీర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీ కుందూరు జానారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తెలంగాణ వ్యవసాయ రంగానికి వర్షాలు అత్యంత కీలకం. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిస్తేనే పొలాల్లో పచ్చదనం పరుచుకుంటుంది. సాగునీటి వనరులు నిండితే పంటలు సమృద్ధిగా పండడంతో పాటు రైతు కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, సాగునీటి వనరులు నిండాలని, రైతులు సుఖసంతోషాలతో జీవించాలని వరుణ దేవుడిని ప్రార్థిస్తూ యాగాన్ని నిర్వహించారు.నాగార్జున సాగర్ జలాలు రైతు జీవితాలకు జీవనాడిగా నిలుస్తున్నాయి. రైతు పొలాల్లో కనిపించే పచ్చదనం తెలంగాణ ప్రగతికి ప్రతీకగా నిలుస్తుంది. సకాలంలో వర్షాలు కురవడం ప్రతి రైతు కుటుంబానికి ఆశాకిరణం.రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పానికి ఈ వరుణ యాగం ప్రతీకగా నిలిచింది.రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. పంట పండితేనే పల్లె పండుగ చేసుకుంటుంది.పల్లె సంతోషంగా ఉంటేనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుంది.వరుణ యాగం సందర్భంగా తెలంగాణ రాష్ట్రానికి సమృద్ధిగా వర్షాలు కురవాలని, నాగార్జున సాగర్ జలాశయం నిండుకుండలా కళకళలాడాలని, ప్రతి రైతు పొలంలో పచ్చని పంటలు విరబూయాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని పాల్గొన్న వారు ఆకాంక్షించారు.రైతు సంక్షేమమే లక్ష్యం..ెలంగాణ సుభిక్షమే సంకల్పం...ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి!

## గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**మౌలిక వసతుల కల్పనకు అవసరమైన నిధులు మంజూరు చేస్తాం**

**ఎమ్మెల్యే డా. సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్:** గ్రామాల అభివృద్ధికి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డా. పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. గ్రామాలు అభివృద్ధి చెందితేనే ప్రాంతం అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని అన్నారు.మనూరు మండలం కమలాపూర్ గ్రామంలో సోమవారం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం అవసరమైన నిధులను మంజూరు చేస్తోందన్నారు.ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు దిగంబర్‌రెడ్డి, పండరిరెడ్డి, వెంకట్‌రావు, బాలాజీరావు, దోండిరావు, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే అమలు చేయాలి

## - జేఏసీ కార్మిక సంఘాల ధర్నా



**మణుగూరు,ఆగష్టు10(మీడియా టుడే):**
దేశవ్యాప్తంగా బొగ్గు గని కార్మికులకు సంబంధించిన 12వ వేతన ఒప్పందాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ జేఏసీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా జీఎం కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్‌కు కార్మిక సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్ మాట్లాడుతూ 11వ వేతన ఒప్పందం గడువు ముగియడంతో కొత్త వేతన ఒప్పందం అమల్లోకి రావాల్సి ఉన్నప్పటికీ, 12వ వేతన ఒప్పందం ఏర్పాటుకు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.కొత్త వేతన ఒప్పందం కోసం కోల్ ఇండియా యాజమాన్యం ఐదు జాతీయ కార్మిక సంఘాలతో చర్చించి ఒప్పందాన్ని ఖరారు చేయాల్సి ఉందన్నారు. కొత్త లేబర్ కోడ్లను సాకుగా చూపుతూ వేతన ఒప్పందం ఏర్పాటు చేయకుండా జాప్యం చేయడాన్ని జాతీయ కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. దీనిలో భాగంగానే కోల్ ఇండియా, సింగరేణి పరిధిలోని అన్ని ఏరియా జీఎం కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించి యాజమాన్యాలకు వినతిపత్రాలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం, కోల్ ఇండియా యాజమాన్యం వెంటనే 12వ వేతన కమిటీ ఏర్పాటు చేసి వేతన ఒప్పంద ప్రక్రియను ప్రారంభించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించడంలో జాప్యం చేస్తే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకుడు వై. రాంగోపాల్, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణంరాజు, సీఐటీయూ బ్రాంచ్ నాయకుడు వెంకటరత్నం, హెచ్‌ఎంఎస్ నాయకురాలు కోడిపెల్లి శ్రీలత, టీయూసీఐ నాయకుడు మధుసూదన్‌రెడ్డితో పాటు బ్రాంచ్ నాయకులు, ఫిట్ సెక్రటరీలు, కార్యకర్తలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా ప్రజా సమస్యలపై సిఐటియు
# వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం జైల్ భరో

**నాగలి గిద్దలో కార్మికుల నిరసన అరెస్ట్ చేసిన పోలీసులు**

**అక్రమ అరెస్టులకు భయపడేది లేదు కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు**

**నాగల్ గిద్ద మండలం:** కార్మిక కర్షకులు హక్కులను కాలరాస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నడ్డి విరుస్తున్నాయని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, సిఐటియు మండల నాయకులు గణపతి అన్నారు. జైల్ భరో కార్యక్రమంలో భాగంగా నాగలి గిద్దలో నిరసన వ్యక్తం చేశారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. 29 లేబర్ కార్మిక చట్టాలను మార్చి 4 లేబర్ కోడ్లుగా మార్చడం ప్రజలకు పూర్తిగా విరుద్ధమని అన్నారు. గ్యాస్ ధరలు, నిత్యవసర సరుకులు ధరలు పెంచి పేదరికం ఇంకా పెంచుతున్నారని చెప్పారు. కార్పోరేట్ శక్తులకు ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని అన్నారు. ఎన్నికల ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ కొరతతో యువత అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి, వి బి జి రామ్ జి పేరుతో ఉపాధి కూలీలను ప్రభుత్వం మోసం చేస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు సేవలు అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు నిర్మలా, సంగిత, సవితా, సురేఖ, జ్యోతి, అల్ వేణీ, విద్యావతి, రుక్మిణీ, తూకరం, సాయి, దాస్, రాజు, రాములు, తదితరులు పాల్గొన్నారు



# హర్ ఘర్ తిరంగా - తిరంగా యాత్ర కార్యక్రమం

**ముఖ్య అతిథిగా అసెంబ్లీ కో కన్వీనర్ అన్వేష్ - చిన్నంబావి మండల అధ్యక్షులు బొగ్గు కురుమయ్య**





**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 10**
చిన్నంబావి మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ ఎల్లేని సుధాకర్ రావు సూచన మేరకు చిన్నంబావి మండల కార్యవర్గ కార్యక్రమం లోజెండాఎగురవేయడం జరిగింది. అనంతరం హర్ ఘర్ కార్యక్రమం లో భాగంగా అసెంబ్లీ కో కన్వినర్ అన్వేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మండల బిజెపి పార్టీ కార్యాలయంలో త్రివర్ణ పథకం ఎగురవేసి తను మాట్లాడుతూ ఈ రోజు మనందరం ఒక గొప్ప దేశ భక్తి కార్యక్రమం కోసం ఇక్కడ సమావేశం కావడం జరిగింది. హర్ ఘర్ తిరంగా -- తిరంగా యాత్ర” లో ముఖ్య అతిథిగా పాల్గొనే అవకాశం రావడం నాకు ఎంతో గర్వంగా ఉంది అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చిన్నంభావి బిజెపి నాయకులు ప్రతి ఒక్కరికీ నా అభినందనలు. జాతీయ జెండా కేవలం ఒక జెండా కాదు, మన త్రివర్ణ పతాకం 140 కోట్ల భారతీయుల గౌరవానికి ప్రతీక ఈ జెండాఎగురుతున్నప్పుడు మనకు స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులు గుర్తుకు రావాలి. ఎంతో మంది తమ జీవితాలను, తమ కుటుంబాలను, తమ భవిష్యత్తును దేశం కోసం త్యాగంచేశారు.వారిత్యాగాల ఫలితంగానే మనం ఈ రోజు స్వేచ్ఛగా జీవిస్తున్నాం. మన త్రివర్ణ పతాకంలోని కాషాయం ధైర్యం, త్యాగానికి, తెలుపు శాంతి, సత్యానికి, ఆకుపచ్చ అభివృద్ధి, సుసంపన్నతకు ప్రతీక మధ్యలో ఉన్న అశోక చక్రం మన దేశం ఎప్పటికీ ముందుకు సాగాలని సూచిస్తుంది. అందుకే హర్ ఘర్ తిరంగా అంటే ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయడం మాత్రమే కాదు ప్రతి ఇంట్లో దేశభక్తి ఉండాలి. ప్రతి మనసులో భారతదేశం పట్ల గౌరవం ఉండాలి. ప్రతి యువకుడి లో దేశం కోసం ఏదైనా చేయాలనే సంకల్పం ఉండాలి. మన దేశం అభివృద్ధి చెందాలంటే యువత ముందుకు రావాలి. విద్యలో, ఉద్యోగాల్లో, వ్యాపారంలో, వ్యవసాయంలో, సాంకేతిక రంగంలో మన యువత సాధించే ప్రతి విజయం భారతదేశ విజయమే. మన మధ్య ఎన్ని భిన్నాభిప్రాయాలు ఉన్నా ఎన్ని రాజకీయ పార్టీలు ఉన్నా ఎన్ని ప్రాంతాలు, భాషలు, కులాలు ఉన్నా మనందరినీ కలిపేది ఒక్కటే మన భారతదేశం కాబట్టి ఈ రోజు ఈ తిరంగా యాత్ర ద్వారా మనం ఒక సంకల్పం తీసుకుందాం. దేశాన్ని గౌరవిద్దాం, జాతీయ జెండాను గౌరవిద్దాం, దేశం కోసం పనిచేసిన మహనీయులను స్మరించుకుందాం, మన భారతదేశాన్ని మరింత శక్తివంతమైన దేశంగా నిర్మించడంలో మన వంతు పాత్ర పోషిద్దాం. జెండా మన చేతిలో ఉండటం మాత్రమే కాదు, దేశం మన గుండెల్లో ఉండాలి అని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి సంపత్, మండలఉపాధ్యక్షులు గణేష్ రెడ్డి, గోపినాయుడు, జిల్లా ఓబీసీ కార్యదర్శి చెన్నయ్య యాదవు, అదే విధంగా కేతేపల్లి బిజెపి వార్డ్ మెంబర్ రాజేష్, నాయకులు భగవాన్, వెంకటన్న, మండ్ల గోపి, రామకృష్ణ, బాలయ్య, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో
# “జైల్ భరో” కార్యక్రమం విజయవంతం




**మీడియా టుడే:(ఆగస్టు 9): నిజామాబాద్ జిల్లా బోధన్:**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ వామపక్ష పార్టీలు, కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం బోధన్ పట్టణంలో రాస్తారోఖో--జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. టియుసి-ఐ, సిఐటియు, ఐఎఫ్ టి యు, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం, అఖిలభారత ఐక్య రైతు సంఘం, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తదితర సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రైల్వే గేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. రైల్వే గేట్ వద్ద రాస్తారోఖో చేపట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న బోధన్ పట్టణ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలోని పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా టియుసి-ఐ రాష్ట్ర నాయకులు బి. మల్లేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు జే. శంకర్ గౌడ్, . ఐఎఫ్ టీయు జిల్లా అధ్యక్షులు పి. వరదయ్య, వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏషాల గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ పెన్షన్‌ను రూ.10 వేలకు పెంచాలని, రైతుల పంటలకు ఉత్పత్తి ఖర్చుపై 50 శాతం లాభం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని కోరారు. డిమాండ్లను పరిష్కరించకపోతే దేశవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పడాల శంకర్, సిహెచ్. రమేష్, బి. నాగమణి, డి. పోశెట్టి, జంగం గంగాధర్, సాగర్, దాల్ మల్కా పోశెట్టి, బి. పర్వయ్య, యు. శివ, అంగన్వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విద్యార్థుల బోనాల ఉత్సవాలు

సంప్రదాయ వేషధారణలతో చిన్నారుల సందడి.. ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు




**నారాయణఖేడ్:** ఆషాఢమాస బోనాల ఉత్సవాలను నారాయణఖేడ్ పట్టణంలోని నియోప్రగతి పాఠశాలలో సోమవారం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు సంప్రదాయ దుస్తులు, వివిధ వేషధారణలతో పాల్గొని ఆకట్టుకున్నారు. బోనాల పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కమ్మరి వెంకటరత్నం, ప్రిన్సిపాల్ కమ్మరి ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడంతో పాటు వాటి గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థుల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బోనాల ఉత్సవాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక నిఘా

### - ఎస్సై మోహన్ బాబు

**చిలుకూరు, ఆగస్టు 10 (మీడియా టుడే)-:** చిలుకూరు మండలంలో గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్సై మోహన్ బాబు తెలిపారు. దీనిలో భాగంగా సోమవారం గ్లోబస్ పాఠశాలలోని హాస్టల్ డాగ్ స్కాడ్ తో తనిఖీ చేశారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పాఠశాల హెడ్ మాస్టర్ రాజశేఖర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీంతోపాటు కొండాపురంలోని కిరాణా షాపులు, హోటల్స్ ని కూడా తనిఖీ చేసినట్టు తెలిపారు.



### కార్పొరేట్లకు దేశ సంపదను

## దోచిపెడుతున్న మోదీ సర్కార్

**కార్మికులు, రైతుల హక్కులపై కేంద్రం దాడి**

**కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్‌లో జైల్‌భరో వందలాది మంది అరెస్ట్**




**కొత్తగూడెం: ఆగస్టు 10 వినోద్ మీడియా టుడే**

కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేస్తోందని రైతు, కార్మిక సంఘాల నాయకులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణమే ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్‌లో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో భారీ జైల్‌భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్‌రావు, తెలంగాణ రైతు సంఘం కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు కెచ్చల రంగారెడ్డి తదితరులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితులను మరింత దిగజార్చుతున్నాయని విమర్శించారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి కార్మికుల హక్కులను హరించే లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేసి, గతంలో అమల్లో ఉన్న కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని కోరారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చట్టం చేయాలని, వ్యవసాయ రంగానికి నష్టం కలిగించే ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మరింత బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ సంస్థలపై కార్పొరేట్ల కన్ను దేశంలోని బొగ్గు గనులు, అటవీ సంపద, రైల్వేలు, రహదారులు సహా ప్రభుత్వ రంగ ఆస్తులను ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను నిలిపివేయాలని నాయకులు డిమాండ్ చేశారు. దేశ సంపదను కొద్దిమంది కార్పొరేట్లకు కట్టబెట్టడం దేశ ఆర్థిక వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగిస్తుందని అన్నారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరల పెంపుతో సామాన్య ప్రజలపై కేంద్ర ప్రభుత్వం అదనపు భారం మోపుతోందని విమర్శించారు. రోడ్డుపై బైఠాయింపు భారీగా ట్రాఫిక్ జామ్ జైల్‌భరోలో భాగంగా వందలాది మంది రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్‌లో రోడ్డుపై బైఠాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో ప్రధాన రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది. "కార్పొరేట్ అనుకూల విధానాలను విడనాడాలి.. లేకపోతే మోదీ ప్రభుత్వం గద్దె దిగాలి" అంటూ ఆందోళనకారులు నినాదాలు చేశారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పోలీసులు ఆందోళనకారులను అరెస్టు చేసి వన్‌టౌన్, త్రీటౌన్ పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని నాయకులు స్పష్టం చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, నారాటి ప్రసాద్, సీతారామయ్య, గోపాలరావు, నాగభూషణం తదితర నాయకులతో పాటు వివిధ రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరుణ యాగంలో పాల్గొన్న వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 10**



నాగార్జునసాగర్ లో నిర్వహించిన వరుణ యాగం లో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు వెళ్ళినావా ప్రభావంతో వర్షాలు పడకపోవడంతో రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దంపతులు నాగార్జునసాగర్ లో విజయ విహార్ వద్ద వరుణ యాగం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అదే విధంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వరుణ యాగంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కు మద్దతుగా వలిగొండ మండల కేంద్రం నుండి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసుల వెంకన్న గౌడ్ రాపోలు సుదర్శన్ తదితరులు వరుణ యాగంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్షాలు సకాలంలో కురిసి రైతులు సుభిక్షంగా ఉంటూ పాడిపంటలు పండాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నాడని అందులో భాగంగానే వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని పాశం సత్తిరెడ్డి బత్తిని సహదేవ్ గౌడ్ తెలిపారు.

# కలిసి ఉంటే కలదు సుఖం

### ఫ్యామిలీ ఫ్రెండ్స్ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్.




**తొర్రూర్,ఆగస్టు 10 (మీడియా టుడే)**

కలసి ఉంటే కలదు సుఖం అని సంతోషం అని ఫ్యామిలీ ఫ్రెండ్స్ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ అన్నారు. కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు తరగిపోతున్న నేటి సమాజంలో ఫ్రెండ్స్ అంతా ఒక కుటుంబం గా ఏర్పడి కష్టసుఖాలను సుఖ సంతోషాలను పంచుకుంటున్నారూ .ఫ్యామిలీ ఫ్రెండ్స్ అధ్యక్షులు రాగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు పిల్లలతో సహా కలిసి ఆషాడమాస వనభోజనాలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక భారత్ గ్యాస్ నిరంజన్ రెడ్డి తోటలో ప్రకృతిలో పేదతీరుతూ ప్రకృతిని ఆస్వాదిస్తూ ఉదయం నుండి సాయంత్రం వరకు కుటుంబ సభ్యులందరూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆనందంగా గడిపారు. ఉదయమే టిఫిన్ ని పర్యావ పరిరక్షణ కోసం స్టీల్ ప్లేట్లలో ఆరగించారు. అదేవిధంగా మధ్యాహ్నం చక్కటి విందు భోజనం పర్యావరణ హితం లో మేము సైతం అంటూ అరటి ఆకులలో భోజనం చేశారు. అనంతరం కేరింతల కొడుతూ క్యారెట్, బీట్ రూట్ వంటి ఆటలాడుతూ పాటలు పాడుతూ ఫ్యామిలీ నృత్యాలు చేస్తూ జాలీగా గడిపారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల క్రితం 15 కుటుంబాలు కలిసి ఒక గ్రూపుగా ఏర్పడి అందరి కుటుంబాలలో జరిగే కార్యక్రమాల కు హాజరు కావడంతో పాటు వనభోజనాలు మరియు కుటుంబ సభ్యులతో కలిపి ఫామిలీ టూర్ కూడా వెళు న్నామని ఇది మా అందరి కుటుంబాలలో ఎంతో ఆప్యాయతను, అనురాగాన్ని పంచుతుందని అందరి మధ్య అనుబంధాన్ని పెంచుతుందని,అందరం కూడా ఆనందంగా, సంతోషంగా గడుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యామిలీ ఫ్రెండ్స్ ప్రధాన కార్యదర్శి సమన్వయకర్త గుర్రం వెంకన్న,కోశాధికారి రాయిపెల్లి యాకయ్య,ఫ్యామిలీ ఫ్రెండ్స్ సభ్యులు దుబ్బాక శ్రీధర్ రెడ్డి,ఎర్ర పూర్ణచందర్, జలగం శ్రీనివాస్ ,ఓలాద్రి మధుకర్ రెడ్డి ,పులి ముత్తిలింగం, ఫైండ్ల రాజు, గోడిశాల రఘు, పల్లె యాక మల్లయ్య, బొడ్డు రమేష్,షేను శ్రీనివాస్,పైడ్ల రవి ,ఎర్రబోయిన కుమార్ లతో పాటు కుటుంబ సభ్యులు స్వాతి,సంగీత, విజయ మ్మ,వాణి,మాధవి,శ్రీదేవి,శారద, జయ,హైమ, లలిత ,రమ్యకృష్ణ,హరిత, పద్మ ,స్వప్న, అపర్ణ మరియు పిల్లలు పాల్గొన్నారు.

# నీళ్లు ఎక్కడ..? హామీలు ఎక్కడ..?

### రైతుల కష్టాలు పట్టించుకోని ప్రభుత్వం - చిన్నమారు లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద జలదీక్షకు బీజేపీ హెచ్చరిక

**బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య**

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 10**

చిన్నంబావి మండలం: పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ నీళు అందు బాటులో ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ఫేజ్--1 పంప్‌హౌస్‌కు నీళ్లు వచ్చాయని కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేస్తున్నారని, వాస్తవ పరిస్థితుల్లోరైతులకు ఎంతమేర నీరు అందుతోందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫేజ్--2 పంప్‌హౌస్‌లో కాపర్ వైర్ చోరీకి పాల్పడిన వారిని ఇప్పటివరకు పట్టుకోలేదని, తాను సందర్శించిన ప్రతిసారీఅధికారులను ప్రశ్నిస్తున్నా సమస్య పరిష్కారం కాలేదని మల్లయ్య ఆరోపించారు. కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్న మాటలు కార్యరూపం దాల్చడం లేదన్నారు. ఫేజ్--1 పరిధిలో పెద్దమారూర్, చిన్నమారూర్ ప్రాంతాలకు కాలువ ద్వారా నీరు విడుదల చేస్తే కనీసం రెండు మోటార్లతో సుమారు 15 క్యూసెక్కుల నీరు అందే అవకాశం ఉందన్నారు. నాలుగు పెద్ద మోటార్లు పనిచేస్తే మరింత అధికంగా నీటిని తరలించే అవకాశం ఉన్నప్పటికీ, రైతులకు మాత్రం ఆ స్థాయిలో నీరు అందడం లేదని విమర్శించారు. "200 క్యూసెక్కుల నీరు వెళ్లే కాలువకు 15 క్యూసెక్కుల నీరు కూడా సక్రమంగా అందడం లేదు. రైతులు పంటలను ఎలా కాపాడుకోవాలి?" అని మల్లయ్య ప్రశ్నించారు.

### బోర్లకు నీరు లేక రైతుల అవస్థలు

వర్షాలు లేక పంటలు ఎండిపోతున్నాయని, రైతులు బోర్లను కిరాయికి తీసుకుని ఎకరాకు సుమారు రూ.2 వేల వరకు ఖర్చు చేసి పంటలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాలువలకు నీరు వస్తే సాగునీటితో పాటుభూగర్భజలాలు మెరుగుపడి తాగునీటి సమస్య కూడా కొంతవరకు పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. చిన్నంబావి మండలంలోని అనేక గ్రామాల్లో ప్రజలు తాగునీటి కోసంఅల్లాడుతున్నారని, అయినా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకుండా ప్రచారానికే పరిమితమైందని ఆరోపించారు.

### జూరాల నీటిని విడుదల చేయాలి

కనీసం జూరాల నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని తీసుకొచ్చి రైతులకు విడుదల చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. జూరాల నీరు కాలువల్లోకి వస్తే సాగునీరు, తాగునీటి సమస్యలకు కొంతమేర పరిష్కారం లభిస్తుందని అన్నారు. అలాగే వెల్టూరు--గుందిమల్ల లిఫ్ట్ ఇరిగేషన్ కమ్ బ్యారేజీ నిర్మాణాన్ని పూర్తి చేసి, ఆ నీటిని చిన్నంబావి మండలంతో పాటు పరిసర మండలాల రైతులకు కూడా ఉపయోగపడేలా చూడాలని కోరారు. సింగోటం నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు లింక్ ఏర్పాటు చేస్తామని చెప్పిన హామీని కూడా ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### 420 హామీల్లో ఒక్కటి కూడా నెరవేర్చలేదు

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను బీజేపీ నాయకులు ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలకు పెన్షన్లు పెంచుతామని చెప్పి ఇప్పటివరకు పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. "420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం



కనీసం రైతులకు సకాలంలో సాగునీరు అందించే హామీని కూడా నెరవేర్చలేకపోయింది. సొంత మండలంలోనే రైతులు నీటి కోసం అల్లాడుతుంటే ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారో చెప్పాలి" అని మల్లయ్య ప్రశ్నించారు.

### త్వరలోనే జలదీక్షకు బీజేపీ హెచ్చరిక

రైతులకు తాగునీరు, సాగునీరు సకాలంలో అందించకపోతే చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్ వద్ద పెద్ద ఎత్తున జలదీక్ష కార్యక్రమం చేపడతామని కురువ చిన్న మల్లయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించి, పంప్‌హౌస్‌లను పూర్తి సామర్థ్యంతో నడిపించి, జూరాల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# నూతన పంచాయతీ భవనం ప్రారంభం

### - లబ్ధిదారులకు ఆర్థిక సాయం అందించిన ఎమ్మెల్యే పాయం



**మణుగూరు,ఆగస్టు10(మీడియా టుడే):**

పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మణుగూరు మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన 20 లక్షలతో నిర్మించిన కట్టుమల్లారం గ్రామపంచాయతీ నూతన కార్యాలయ భవనాన్ని ప్రారంభించడంతో పాటు, రూ.5.20 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీని లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన కార్యాలయం అందుబాటులోకి రావడంతో గ్రామ ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ అవుతాయని, గ్రామ పరిపాలన సులభతరం అవుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, కట్టుమల్లారం గ్రామానికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నూతన కార్యాలయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక, మణుగూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు 5.20 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాయం అందజేశారు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసాగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. రాజీవ్ గాంధీ నగర్‌కు చెందిన పొట్టురి బాలకృష్ణకు వైద్య చికిత్స కోసం 5 లక్షల విలువైన ఎల్ఓసీ ను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న వైద్య సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు, ఉపసర్పం చులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బిఆర్‌యస్ పార్టీ నేతలను విడుదల చేయించిన నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ.



నాగార్జునసాగర్, నల్గొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్ నందికొండ మున్సిపాలిటీలోపోలీస్ స్టేషన్ నందుసోమవారం రోజు సీఎం పర్యటన నేపథ్యంలో ఉదయం తెల్లవారుజామున నుండి బిఆర్ఎస్ పార్టీ నేతలను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఈ అరెస్టు కారణంగా జిల్లా పోలీస్ ఉన్నత అధికారులతో మాట్లాడి,పోలీస్ స్టేషన్ నుండి బిఆర్ఎస్ పార్టీ నేతలను విడుదల చేయించిననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి గారు.సీఎం రేవంత్ రెడ్డి నాగార్జునసాగర్ లో వరుణ యాగం పర్యటన నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ నేతలు ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ ముఖ్య సలహాదారుడు. నకిరేకంటి సైదులు,మాజీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రమేష్ జి,సపావత్ చంద్రమౌళి నాయక్ గార్లను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. వీరికి సంఘీభావంగాఎమ్మెల్సీ గారితో పాటునందికొండ బిఆర్ఎస్ పార్టీ నేతలు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆదాసు విక్రమ్, మక్సుద్,బత్తులశేఖర్ బాబు,మహమ్మద్ ఘనీ,కోడా విజయ్,శేఖరా చారి,షేక్ రఫీ, షోరూం జిలానీ,మహిళ నాయకురాలు మందా శాంతా కుమారి,షరీఫ్ బాబా,నజీర్,కోట్ల సైదులు,మహమ్మద్ నసీర్, షరీఫ్ గుండు,తదితరులు పాల్గొన్నారు.

# బెల్ స్టార్ మైక్రో ఫైనాల్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**చిగురుమామిడిలో బెల్ స్టార్ మైక్రోఫైనాన్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభోత్సవం..**




**చిగురుమామిడి మండల రిపోర్టర్ : మీడియా టుడే, ఆగస్టు 10**

చిగురుమామిడి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ స్టార్ మైక్రో ఫైనాల్స్ గోల్డ్ లోన్ (ముత్తుట్ ఫైనల్స్)ను మండల కేంద్రంలోని ప్రజలతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చిగురు మామిడి సర్పంచ్ ఆకవరం భవాని శివప్రసాద్ తెలిపారు. చిగురుమామిడిలో ముత్తూట్ ఫైనల్స్ నూతన బ్రాంచ్‌ను సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక సర్పంచ్ ఆకావరం భవాని శివప్రసాద్, బ్రాంచ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్,ఉపసర్పంచ్ కాశబోయిన విజయలక్ష్మి రాజు యాదవ్,క్లస్టర్ మేనేజర్ మహేష్,బ్రాంచ్ మేనేజర్ నక్క మహేందర్ లు పాల్గొని రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ భవాని శివప్రసాద్ మాట్లాడుతూ చిగురుమామిడి మండల కేంద్రంలో ముత్తూట్ మైక్రోఫైనాన్స్ గోల్డ్ లోన్ బ్రాంచ్‌ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.ఈ నూతన బ్రాంచ్ ద్వారా స్థానిక ప్రజలకు,ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు,చిన్న వ్యాపారులకు ఆర్థిక చేయూత లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రజలు ఈ ఆర్థిక సేవలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని కోరారు.బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కస్టమర్లకు నమ్మకమైన, వేగవంతమైన ఆర్థిక సేవలు అందించడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమన్నారు.గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని,సులభతరమైన పద్ధతుల్లో రుణాలు అందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు.బ్రాంచ్ ప్రతినిధులు అతిథులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పోతర్ల శివాంజనేయులు,చెరుకు చిన్నసమ్మయ్య,పోతరవేణి అనిల్ యాదవ్,నాగేల్లి హరీష్,హౌస్ ఓనర్ తిరుపతిరెడ్డి,బ్రాంచ్ ఉద్యోగులు కావ్య,సురేష్ వెంకటేష్, అభిలాష్,గ్రామస్తులు బండ తిరుపతి,అంజిరెడ్డి,బుర్ర సతీష్ గౌడ్,సురుగు సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోర్, నోట్ చోర్ నరేంద్ర మోడీ ని గద్దె దించండి

**నరేంద్ర మోడీ పోవాలి మార్పు రావాలి**

**హరిపిరాల నుంచి ప్రారంభమైన సీపీఐ ప్రజా చైతన్య ప్రచార పాదయాత్ర.**

**తొర్రూర్, ఆగస్టు 10 (మీడియా టుడే)**

మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలం, హరిపిరాలలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య ప్రచార యాత్రను ఘనంగా ప్రారంభించారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ వల్లపు కొమురెల్లి స్మారక స్థూపం వద్ద నుంచి ఈ ప్రచార పాదయాత్రకు శ్రీకారం చుట్టారు.క్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యదర్శి బి. విజయ్ సారధి హాజరయ్యి స్మారక స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం ప్రజా చైతన్య ప్రచార యాత్రను ప్రారంబించి మాట్లాడుతూ.భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు నేడు తొర్రూరు మండలంలో హరిపిరాల, కర్కాల, వెంకటాపురం గ్రామాల్లో విస్తృతంగా సిపిఐ ప్రజాచైతన్య ప్రచార యాత్ర కొనసాగింది. నరేంద్ర మోడీ ఓట్ల చోరీ చేసి వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తున్నాడని రాష్ట్రాల హక్కులను ప్రధాని నరేంద్ర మోడీ హరిస్తున్నాడన్నారు.వచ్చే ఎన్నికల్లో మోడీని గద్దె దించడానికి 140 కోట్ల ప్రజలు ఒక్కతాటికీ రాబోతున్నారన్నారు ఇక మోడీని గద్దె దింపడం ఖాయమన్నారు.అందుకే సిపిఐ దేశ వ్యాప్తంగా ప్రచార యాత్రను నిర్వహిస్తుందని బి.విజయ సారధి తెలిపారు.ఈ సందర్భంగా మోడీ పతనం ఖాయమైందని ఇటీవల జరిగిన ఉప ఎన్నికల్లో బీహార్ మధ్యప్రదేశ్లలో బిజెపి గోరంగా ఓడిపోయిందని స్వయంగా బిజెపి జాతి అధ్యక్షుడు పోటీ చేసిన స్థానంలో బిజెపి చిత్తుచిత్తుగా ఓడిపోయిందని రాబోతున్నటువంటి ఎన్నికల్లో బిజెపి పతనం ఖాయమన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించేందుకు దేశవ్యాప్తంగా ఆగస్టు 6 నుంచి 14వ తేదీ వరకు ప్రజా చైతన్య ప్రచార యాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల సామాన్య ప్రజలు, కార్మికులు, రైతులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ ప్రచార యాత్ర ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యపరిచి, కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని తెలిపారు.ఈ ప్రచార యాత్రలో సీపీఐ మండల కార్యదర్శి బందు మహేందర్,నాయకులు సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పేరబోయిన కిరణ్ కుమార్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, శాఖ కార్యదర్శి వల్లపు వెంకన్న, దాసరి కృష్ణమూర్తి, వెంకన్న,సిపిఐ సీనియర్ నాయకులు మంగళపల్లి మల్లయ్య, చంద్రయ్య, వడ్లకొండ మల్లేష్ లు కార్యకర్తలు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి గౌరవించాలి

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్**

**ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , ఆగస్టు 10**



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఇల్లంతకుంట మండల కేంద్రంలో బట్టి చంద్రమౌళి అధ్యక్షత ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ యొక్క సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఓరుగంటి ఆనంద్ ముఖ్య అధితిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఓరుగంటి ఆనంద్ మాట్లాడుతూ ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పని చేస్తుందని తెలపరూ, ప్రభుత్వం వెంటనే తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని మండల ఉద్యమకారులు ఐక్యంగా ఉండి మన లక్ష్యం సాధించాలని పిలుపునిచ్చారు, ప్రతి ఉద్యమకారునికి 25 వేల పింఛన్ ఉచిత బస్సు ప్రయాణం 250 చదరపు గజాల భూమి 10 లక్షల రూపాయలు ఇల్లు నిర్మాణమునకు, పిల్లలకు ఉచిత విద్య వైద్యం, ఐడెంటి కార్డు,ఇచ్చి గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మళ్లీ తిరిగి ఉద్యమకారులను మోసం చేసిన యెడల తిరిగి ఉద్యమకారులు వారి ఆత్మగౌరవం నిలబడేంతవరకు కూడా పోరాటం చేయడానికి సంసిద్ధత కావాలనీ పార్టీలకతీతంగా (ఖఖీ) టీ యు ఎఫ్ పని చేస్తుందని విజ్ఞప్తి చేశారు,ఇది ప్రతి తెలంగాణ ఉద్యమకారుని ఆత్మ గౌరవానికి సంబంధించిన పోరాటం కాబట్టి కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు, తెలంగాణ ఉద్యమకారులు అందరూ తెలంగాణ పోరాటంలో చేసిన పోరాటాలను జ్ఞాపకం చేసుకున్నారు, అన్ని గ్రామాల నుండి 150 మంది ఉద్యమకారులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలంలో ఉద్యమకారులను ఐక్యంగా ఉండడానికి పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడగల రవీందర్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కనకం కుమారస్వామి, జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు జరిగే కోటేశ్వర్, సర్పంచ్ వీ. రాజు, చల్ల నవీన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మచ్చ రాజేశం, ఉద్యమకారుల గౌరవ అధ్యక్షులు చల్ల నారాయణ, మండల అధ్యక్షుడు బట్టి చంద్రమౌళి, ఎన్నికల అధికారి గజ్జల రాజశేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు ప్రజాప్రతినిధులు తెలంగాణ ఉద్యమకారులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వం భరోసా!

**రూ.33.03 లక్షల కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ మంత్రి జూపల్లి**

**లంచాలకు తావులేదు.. నేరుగా దరఖాస్తు చేసుకోండి: - పేద కుటుంబాలకు ఆర్థిక అండగా ప్రజా ప్రభుత్వం**





**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 10:** పేదింటి ఆడబిడ్డల వివాహం తల్లిదండ్రులకు ఆర్థిక భారంగా మారకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పెంట్లవెల్లి మండలం గోపాలపూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చిన్నంబావి,పెంట్లవెల్లి మండలాలకు చెందినలబ్ధిదారులకు మొత్తం రూ.33,03,828 విలువైన చెక్కులను అందజేశారు. ఒక్కో లబ్ధిదారుకు ప్రభుత్వం రూ.1,00,116 ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది.

**ఆడబిడ్డ పెళ్లికి అండగా ప్రభుత్వం**

పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం సందర్భంగా తల్లిదండ్రులు అప్పులపాలు కాకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణారావు, స్థానికప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

**'లంచం ఒక్క రూపాయి కూడా ఇవ్వొద్దు'**

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎవరికి లంచం ఇవ్వాల్సిన అవసరం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. దళారులను నమ్మవద్దని, నేరుగా మండలఅధికారులను సంప్రదించి అవసరమైన పత్రాలతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.కార్యక్రమానికి భారీగా హాజరైన ప్రజాప్రతినిధులుఈ కార్యక్రమంలో చిన్నంబావిమండలం తహసీల్దార్ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ గోవింద్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, రామన్‌గౌడ్, పెద్దమారూర్ సర్పంచ్ కేతపాగ జయమ్మ, లక్ష్మయ్య, ఉపసర్పంచ్ నరేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతి నిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.ఇందులో "పేదింటి ఆడబిడ్డల పెళ్లికి ప్రభుత్వ భరోసా!"

# గణపతి సముద్రంలోకి రామప్ప సరస్సు నీటితో నింపండి

**8 మండలాలకు త్రాగునీరు అందేలా చూడాలి - భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు**

**మంత్రి సీతక్క, ఐబీ అధికారులతో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న**

**గణపురం మీడియా టుడే ఆగస్టు 10**

గణపురం రామప్ప నీటితో తాగునీటి సమస్యను పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలని పంచాయతీ రాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్ష సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామప్ప సరస్సు నుండి గ్రావిటీ కెనాల్ ద్వారా గణపురం మండలంలో ని బుద్ధారం వంగపల్లి వాణి చెరువు నింపిన అనంతరం గణప సముద్రానికి నీటిని తరలించి భూపాలపల్లి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు మిషన్ భగీరథ ద్వారా త్రాగునీరు అందేలా చూడాలని సమావేశంలో ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఎల్‌నినో ప్రభావం వల్ల తగినంత వర్షపాతం లేక రైతులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని రామప్ప చెరువు నుండి వంగపెల్లి వాని చెరువు మార్గంగా గణప సముద్రం చెరువులోకి నీటిని విడుదల చేసే అంశాన్ని అధికారులు పరిశీలించారు.ఈ విషయాన్ని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన అనుమతులు పొందాలని అధికారులకు మంత్రి సీతక్క సూచించారు. రామప్ప చెరువు నుంచి నీటి విడుదల జరిగితే భూపాలపల్లి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరా మెరుగుపడుతుందని



ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.ప్రజలకు తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ నీటి నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# బిజెపి ప్రభుత్వశీ కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోవాలి

**లేకపోతే మోడీని గద్దె దించుతాం -జైల్ బరో కార్యక్రమంలో వక్తలు**




**దమనూరు మండలము, నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు మానుకోకపోతే మోడీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ,కెవి పిఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను లు హెచ్చరించారు.సోమవారం సిఐటియు ,రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల,జాతీయ కమిటీ ల పిలుపుమేరకు జైల్ బరో కార్యక్రమంలో భాగంగా నిడమనూర్ మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో చేస్తున్న నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అనేక వాగ్దానాలు చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని నరేంద్ర మోడీ సర్కార్ కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తుందని విమర్శించారు.దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు కనీస మద్దతు ధరల చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని పోరాడుతుంటే అవి పట్టించుకోకుండా వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పి దేశ ప్రజల ఆహార భద్రతకు ముప్పు తెచ్చే విత్తన చట్టాన్ని తేవడం,విద్యుత్ సవరణ చట్టం పేరుతో ప్రజలపై భారాల మోపే చర్యలు మానుకోకపోతే భారత రైతాంగం మోడీకి తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. వందేళ్ళ క్రితం కార్మిక వర్గం తమ రక్తాన్ని చిందించి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక హక్కులను హరించే 4 లేబర్ కోడ్స్ తెచ్చిందని విమర్శించారు.ఉపాధి హామీ చట్టం ద్వారా ఈ దేశంలో 30 కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు అంతో ఇంతో ఆసరాగా ఉన్న చట్టాన్ని రద్దుచేసి వ్యవసాయ కార్మికుల ఆకలితో చంపే విబిజి రాంజీ చట్టం తేవడం ఏం న్యాయమని ప్రశ్నించారు. 79 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ వ్యక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దేశంలో భారత రాజ్యాంగం ప్రజాస్వామ్యం లౌకిక విలువలకు గోరి కట్టే విధంగా బిజెపి పాలన ఉందని విమర్శించారు.పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు నిరుద్యోగం కార్మికుల నిజ వేతనాలు పడిపోతూ ప్రజల అల్లాడుతుంటే మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చులు పెడుతూ ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తుందని వీటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోకపోతే రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సిఐటియు మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య,రైతు సంఘం మండల అధ్యక్షులు నడ్డి నాగరాజు,ప్రజాసంఘాల నాయకులు ఆకారపు నరేష్, మళ్లీ కంటి చంద్రశేఖర్, వింజమూరి శివ,కుంచెం శేఖర్,వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, గుత్తా శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు లింగయ్య, శ్యామల రాజేష్,చిత్రం శ్రీను, కందుల పరమేష్, వెంకటమ్మ, సైదమ్మ,మేరమ్మ,సాంబయ్య, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలి

**- రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్**

**మణుగూరు, ఆగష్టు 10(మీడియా టుడే):** భర్తను కోల్పోయిన ఓ మహిళ విషయంలో చోటుచేసుకున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని రేణుక అక్షర మహిళా మండలి డిమాండ్ చేసింది.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. భర్తను కోల్పోయి ఏడు నెలలు మాత్రమే అయిన తలారి హేమలతతో ఆటో డ్రైవర్ చిటికెన రామకృష్ణ సన్నిహితంగా మెలిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. హేమలతకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారని, ఆమెను వివాహం చేసుకుంటానని చెప్పి తమ కుమార్తెను నమ్మించాడని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఈ విషయం తల్లిదండ్రులకు తెలియడంతో వారు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పోలీసులు ఇరువర్గాలను పిలిపించి మాట్లాడిన అనంతరం, సమస్యను పరస్పరం పరిష్కరించుకుంటామని రామకృష్ణ కుటుంబ సభ్యులు తెలిపినట్లు సమాచారం. అనంతరం ముత్యాలమ్మనగర్‌కు చెందిన సర్పంచ్ జంపేశ్వరి ఇరువర్గాలను పిలిపించి సమస్యను పరిష్కరించేందుకు ప్రయత్నించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే ఆమె ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించారని



హేమలత కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఆరోపణలపై సర్పంచ్ వివరణ తెలియాల్సి ఉంది.ఇద్దరు చిన్నపిల్లలు ఉన్న మహిళ విషయంలో తల్లి--పిల్లలను విడదీసే పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మండలి కోరింది. ఈ వ్యవహారంలో ఎవరి పాత్ర ఉన్నా నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ప్రజాప్రతినిధిపై వచ్చిన ఆరోపణలపైనా అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని రేణుక అక్షర మహిళా మండలి కోరింది.

# అరుణ్ భౌతికకాయానికి చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నివాళులు

### ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన

### ఆలగడప గ్రామానికి చెందిన మట్టపల్లి అరుణ్



**మిర్యాలగూడ: ఆగస్టు 10 మీడియా టుడే( నల్లగొండ జిల్లా బ్యూరో)**

మిర్యాలగూడ మండలం ఆలగడప గ్రామానికి చెందిన మట్టపల్లి అరుణ్ ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అరుణ్ భౌతికకాయానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా అరుణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అరుణ్ మృతి పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్, అడ్వకేట్ పద్మయ్య తదితరులు పాల్గొని అరుణ్ భౌతికకాయానికి నివాళులర్పించారు.

# బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోవాలి

### లేకపోతే మోదీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారు

### జైల్ భరో కార్యక్రమంలో వక్తలు



**నిడమనూర్: ఆగస్టు 10 మీడియా టుడే (నల్లగొండ జిల్లా బ్యూరో )**

కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలను మానుకోకపోతే మోదీ ప్రభుత్వాన్ని ప్రజలే గద్దె దింపుతారని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శీను హెచ్చరించారు. సోమవారం సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలతో పాటు జాతీయ కమిటీల పిలుపు మేరకు నిర్వహించిన జైల్ భరో కార్యక్రమంలో భాగంగా నిడమనూరు మండల కేంద్రంలో రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, అనేక వాగ్దానాలు చేసి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తోందని విమర్శించారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేయాలని పోరాడుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం వాటిని పట్టించుకోవడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించే విధానాలను, దేశ ప్రజల ఆహార భద్రతకు ముప్పు కలిగించే విత్తన చట్టాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకించారు. విద్యుత్ సవరణ చట్టం పేరుతో ప్రజలపై అదనపు భారాలు మోపే చర్యలను మానుకోకపోతే భారత రైతాంగం మోదీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. వందేళ్ల క్రితం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, కార్మిక హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చారని వారు విమర్శించారు. ఉపాధి హామీ చట్టం ద్వారా దేశంలోని వ్యవసాయ కార్మికులకు కొంతమేర ఉపాధి భద్రత లభిస్తుండగా, ఆ చట్టాన్ని నిర్వీర్యం చేసే చర్యలు వ్యవసాయ కార్మికుల జీవనంపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నారు. 79 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో ప్రజల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా విక్రయిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, లౌకిక విలువలకు విఘాతం కలిగించే విధంగా బీజేపీ పాలన కొనసాగుతోందని విమర్శించారు. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, నిరుద్యోగం అధికమవుతోందని, కార్మికుల వాస్తవ వేతనాలు పడిపోతున్నాయని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో అల్లాడుతుంటే మతం పేరుతో ప్రజల మధ్య విభేదాలు సృష్టిస్తూ, ప్రజల భావోద్వేగాలతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విధానాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల, కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకపోతే రాబోయే రోజుల్లో మరిన్ని పోరాటాలకు కార్మిక వర్గం సిద్ధమవుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి కోటేష్, సీఐటీయూ మండల కన్వీనర్ కోమండ్ల గురువయ్య, రైతు సంఘం మండల అధ్యక్షులు నడ్డి నాగరాజు, ప్రజాసంఘాల నాయకులు ఆకారపు నరేష్, మల్లీకంటి చంద్రశేఖర్, వింజమూరి శివ, కుంచెం శేఖర్, వెంపటి మహేష్, ముత్యాల కేశవులు, గుత్తా శ్రీనివాస్ రెడ్డి, బొడ్డు లింగయ్య, శ్యామల రాజేష్, చిత్రం శ్రీను, కందుల పరమేష్, వెంకటమ్మ, సైదమ్మ, మేరమ్మ, సాంబయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడు అయినా వెలగని విద్యుత్ దీపాలు

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 10:**



రాయికల్ పట్టణంలో పలు వార్డుల్లో రాత్రి ఏడు దాటినా కూడా వీధి దీపాలు వెలగడం లేదు. మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యంతో సమయపాలన పాటించడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ దీపాలు ఉన్నప్పటికీ వెలగకపోవడంతో ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వీధి దీపాల నిర్వహణలో సమయపాలన పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

### నియో ప్రగతి ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ పాఠశాలలో

# ఘనంగా ఆషాడమాస బోనాల ఉత్సవాలు




















: నియో ప్రగతి ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ పాఠశాలలో ఘనంగా ఆషాడమాస బోనాల ఉత్సవాలు ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని సోమవారం నాడు నియో ప్రగతి ఉన్నత పాఠశాల లో విద్యార్థులు మరియు పోషకులు ఘనంగా అమ్మవారికి బోనాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సతీమణి సుశీల విశ్వనాథ్ గారు మరియు పాఠశాల కరస్పాండెంట్ కమ్మరి వెంకటరత్నం మరియు పాఠశాల ప్రిన్సిపల్ కమ్మరి ప్రకాష్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పోషకులు పాల్గొన్నారు










# జిల్లా కమిటీ సమావేశం

**రాయికల్-మీడియా టుడే-ఆగస్టు 10:**

మెట్పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర గోసంగి కుల సంక్షేమ సంఘ అధ్యక్షుడు మల్యాల సాయిచరణ్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఇందులో జిల్లాలో సంఘ అభివృద్ధికై చర్చించినారు. రాయికల్ వాసులు కలమడుగు రమేష్, మొలుగు వెంకటేష్ లు జిల్లా కమిటీలో చోటు కల్పించిందినందుకు సంతోషంగా ఉందని...ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర





కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మామిడిపల్లి అనిల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కాదాసు అరుణ్ కుమార్, కోశాధికారి అంకమల్ల రమేష్, అధికార ప్రతినిధి కలమడుగు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ క్లారిటీ

### రాజ్యసభ వేదికగా వివరాలు



**న్యూఢిల్లీ:** పోలవరం ప్రాజెక్టు తొలి దశ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన సవరించిన అంచనా వ్యయం రూ.30,436.95 కోట్లని కేంద్ర జలశక్తి శాఖ వెల్లడించింది. తొలి దశలో 41.15 మీటర్ల వరకు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నట్లు తెలిపింది. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,620.53 కోట్ల నిధులు విడుదల చేసిందని పేర్కొంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అత్యధికంగా రూ.5,512.40 కోట్లు కేటాయించినట్లు వెల్లడించింది. పోలవరం ప్రాజెక్టు పురోగతిపై రాజ్యసభలో బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ లిఖితపూర్వక సమాధానం ఇచ్చింది. ఈ సందర్భంగా స్పిల్‌వే నిర్మాణంలో ఇప్పటివరకు 96.87 శాతం మట్టి పనులు పూర్తయ్యాయని కేంద్ర జలశక్తి శాఖ తెలిపింది. కాంక్రీట్ పనులు 98.84 శాతం, స్టీల్ పనులు 92.9 శాతం మేర పూర్తయ్యాయని వెల్లడించింది. అలాగే ఎర్త్-కమ్-రాక్‌ఫిల్ డ్యామ్‌కు సంబంధించి కాంక్రీట్ పనులు 81.99 శాతం పూర్తయ్యాయని పేర్కొంది. ప్రధాన కాలువల తవ్వకం పనులు 98.96 శాతం పూర్తయ్యాయని వివరించింది. ప్రాజెక్టు తొలి దశలో మిగిలిన పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. పోలవరం తొలి దశలో నిర్వాసిత కుటుంబాల పునరావాసం, పునరావాస ప్యాకేజీల అమలుపైనా కేంద్రం వివరాలు వెల్లడించింది. ఇప్పటివరకు 17,892 నిర్వాసిత కుటుంబాలను తరలించినట్లు తెలిపింది.

ఆర్అండ్ఆర్ పరిహారం కింద రూ.1,373.01 కోట్లు పంపిణీ చేసినట్లు కేంద్రం పేర్కొంది. పునరావాసం, పునరావాస పనులకు అదనంగా రూ.1,581.08 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించింది. పోలవరం ప్రాజెక్టు తొలి దశను మార్చి 2026 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్రం తెలిపింది. అవసరమైతే మరో ఏడాది గడువు పొడిగించే వెసులుబాటు కూడా ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్టు నిర్మాణంతో పాటు నిర్వాసితుల పునరావాసం, పునరావాస పనులను సమాంతరంగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు కొనసాగుతున్నాయని రాజ్యసభకు ఇచ్చిన సమాధానంలో కేంద్ర జలశక్తి శాఖ పేర్కొంది.

Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103